(శ్రీ బి హెచ్. భూపతిరావు (పాలేరు):— పాలేరు తాలూకా బచ్చోడు గ్రామములోని ఫిషర్‌మన్ సొసైటీకి యివ్వకుండా వేరేవారికి యిచ్చారు. సహకార సంఘానికి యివ్వాలనే మెమో మంత్రిగారికి పంపించాము. అది వారికి అందివదా ?

(శ్రీ కె. జానారెడ్డి:— నాకు అందినట్లుగా స్మరణ లేదు. వారు వెంటనే ఒక మెమోను అందచేస్తే తగిన చర్య తీసుకొని వాస్తవమైన సొసైటీలకు రిజిష్టర్ చేయాలని ఆదేశాలిస్తాం.

(శ్రీ బి హెచ్. భూపతిరావు:— బచ్చోడు గ్రామానికి సంబంధించి మెమో యిచ్చాము. అక్కడి డిప్యూటీ డైరెక్టరుగారు మత్స్యకారులకు అవకాశం లేకుండా వేరేవారి ప్రోత్సాహముతో చేస్తున్నారు ఇలా రాష్ట్రము మొత్తము మీద అక్కడక్కడ జరుగుతున్నాయి. దానిని అదుపుచేసే చర్యలు తీసుకొంటారా?

(శ్రీ కె. జానారెడ్డి:— సభ్యులిచ్చిన ఆరోపణనుబట్టి తప్పక చర్య తీసుకొంటాను.

(శ్రీమతి ఎమ్. స్వరాజ్యం :—సొసైటీలకు సంబంధించి అవి కలసివుండా 9-30 a. m.
లన్నా, విడిపోవాలన్నా వాటిని సంప్రదించి చేసే విధానం వున్నదా? మూసి ప్రాజెక్టు లోని చేపలను సొసైటికి ఇచ్చారా? ఇవ్వకపోతే సొసైటికి ఇవ్వాలనే సూత్రాన్ని అంగీకరిస్తారా?

(శ్రీ కె. జానారెడ్డి :—రిజర్వాయర్స్‌లో వున్న వాటిని కొపరేటివ్ సొసైటీలకు ఇవ్వాలా, లైసెన్స్ హోల్డర్స్‌కు ఇవ్వాలా, ఇతరంగా లైసెన్స్ ఇవ్వాలా ఏమి చెయ్యాలన్న విషయం పరిశీలనలో వుంది. నెలా రెండు నెలల్లో నిర్ణయం

తీసుకోవడం జరుగుతుంది సొసైటీల విషయంలో వాటిని సంప్రదించడం జరుగుతుంది కాని పాలసీ నిర్ణయించడం జరగదని మనవిచేస్తున్నాను.

గౌరవ సభ్యుడు :—వరంగల్ జిల్లా ఫిషర్ మెన్ కోఆపరేటివ్ ఎసోసియేషన్ వారు చెరువులు, జలాశయాలను పాట పెట్టకుండా మత్స్య పారిశ్రామికులకే లీజ్ ఇవ్వాలని ముఖ్యమంత్రిగారికి, ఈ మంత్రి గారికి మెమొరాండములు ఇచ్చారు. వారు కూడా ఇచ్చారు. దానిపై ఏమి చర్య తీసుకున్నారు.

(శ్రీ) కె. జానారెడ్డి :—నాకు గుర్తు లేదు. మీ వద్ద వున్న కాపీ నాకు ఇవ్వండి. చూస్తాను.

Misappropriation of Funds In I. L. T. D Industrial Co-operative Housing Society LTD. Chirala.

54—

*516-Q:—Sri Nissankararao Venkata Ratnam:—Will the Minister for Agriculture and Co-operation be pleased to state:

(a) whether the Registrar of Co-operative Societies directed the district Co-oprative Officer, Ongole in 1977 to enquire in to the allegations or missappropriation of funds and misuse of powers in I.L.T.D Industrial Co-oprative Housing Society Ltd. Chirala, Prakasam disrtrict;

(b) whether the enquiry is completed;

(c) if so, the findings of the enquiry; and

(d) action taken in pursuance of the findings?

(శ్రీ) యనమల రామకృష్ణుడు:—

(ఎ,బి.) అవునండి.

(సి,డి.) విచారణలో, నిధుల దుర్వినియోగం ఏమి కనుగొనలేదు.

(శ్రీ) ఎన్. వెంకటరత్నం :—77 లో విచారణకు పంపారు. విచారణ పూర్తి అయినదా, అయితే దాని ఫైండింగ్స్ ఏమిటి ?

(శ్రీ) వై. రామకృష్ణుడు :—విచారణ పూర్తి అయినది. మిస్ ఎప్రొప్రియేషన్ జరగలేదని తేలింది విచారణ 78 లో పూర్తి అయింది.

(శ్రీ) ఎస్. వెంకటరత్నం :—ఎవరి మీద ఏ ఎలిగేషన్స్ వున్నాయి ? పూర్తిగా రుజువు కాలేదా ? పార్షియల్‌గా రుజువు అయిందా ?

(శ్రీ) వై. రామకృష్ణుడు :—అక్కడ జరిగిన దానిపై కొంతమంది మెంబర్సు రిప్రజెంటేషన్ ఇవ్వగా డివిజినల్ ఆఫీసర్, ఒంగోలు విచారణ జరిపి 78 లో తమ రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టు ప్రకారం మిస్ ఎప్రొప్రియేషన్ జరగలేదని తెలిసింది.

(శ్రీ) ఎన్. వెంకటరత్నం:—ఎవరెవరిపై ఎటువంటి ఎలిగేషన్స్ పెట్టారు ?

(శ్రీ) వై. రామకృష్ణుడు :— ఎలిగేషన్సుకు సంబంధించిన వివరాలు నా వద్ద ప్రస్తుతం లేవు. తరువాత అందచేస్తాను.

(శ్రీ) ఎం. వెంకయ్యనాయుడు :—మంత్రిగారి వద్ద ప్రస్తుతం ఆ వివరాలు లేనప్పుడు ఈ ప్రశ్నను పోస్టుపోన్ చేయండి

(శ్రీ) వై. రామకృష్ణుడు :—పోస్టుపోన్ చేయడానికి నాకు అభ్యంతరము లేదు.

మిన్టర్ స్పీకర్ :—పోస్టుపోన్డ్.

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

100-A

Non Sanction of subsidy to Ryots who raised Betel, Lime & Sugar Cane in Nellore District

S. N. Q. No. 2581-E : Sri M. Venkaiah Naidu :—Will the Minister for Revenue be pleased to state ;

(a) whether it is a fact that the ryots who raised betel lime and sugar cane plantations in Nellore district have not so far been sanctioned the subsidy declared in connection with the cyclone occured during last year November :

(b) if so, the reasons therefor; and

(c) the time by which it will be released and the amount of subsidy ?

(శ్రీ) పి. మహేంద్రనాథ్ :—(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(సి) ఇదివరకే విడుదల చేయడం జరిగింది.

(శ్రీ) ఎం. వెంకయ్యనాయుడు:—ఎంత మొత్తం విడుదల చేశారు?

(శ్రీ) పి. మహేంద్రనాథ్:—24-6-83 నాడు 28 లక్షలు.

(శ్రీ) ఎం. వెంకయ్యనాయుడు:—నెల్లూరు జిల్లాకు తుఫాను ఎప్పుడూ వస్తూవుంటుంది. 77లో, 79లో, 82లో వచ్చింది. చెరుకుతోటలు, నిమ్మతోటలు, ఆరటి తోటలు దెబ్బతింటూవుంటాయి. అక్కడి రైతులకు సబ్సిడి ఆనాడు ముఖ్యమంత్రిగా వున్న విజయభాస్కరరెడ్డిగారు ఎలా చేశారు. ఇప్పటి వరకూ డబ్బు రిలీజ్ చేయకపోవడానికి కారణం ఏమిటి? జిల్లా కలెక్టరు అవలు సబ్సిడి ఎమౌంట్ ఎంత కావాలని అడిగారు? మీరు ఎంత రిలీజ్ చేశారు? 82 నవంబరులో వచ్చిన తుఫానుకు సంబంధించి 83 జులైలో సబ్సిడి రిలీజ్ చేయడం ఏమిటి?

(శ్రీ) పి. మహేంద్రనాథ్:— మొత్తం 10341 మంది బాధితులను గుర్తించడం జరిగింది; నిమ్మ తోటలు, తమలపాకుతోటలు, బనానాతోటలు చెరకు

తోటలు దెబ్బతిన్న రైతులకు 161 లక్షల రూపాయలు సహాయం చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది 185 లక్షలు పంచిపెట్టారు. 21 లక్షల 24-6-83న విడుదల చేశారు. ఎన్, జి. వోల స్ట్రయిక్ వల్ల పంపకం కావడం సాధ్యం కాలేదు. ఈ నెలాఖరులోగా పంపకం చేయడం జరుగుతుంది.

9-40 a.m.

శ్రీ ఎ. రాంనారాయణ రెడ్డి (నెల్లూరు) :— అధ్యక్షా, 82 లో వచ్చిన సైక్లోను బాధితులకు జూన్ 83 లో 26 లక్షలు రిలీజ్ చేశామని మంత్రిగారు అంటున్నారు. ఆగస్టు అయిపోయి సెప్టెంబరులో పడుతుంటే యీ రోజు కూడా చాలా మంది రైతులకు సబ్సిడీ చేరలేదు. ఇటువంటి పరిస్థితులలో రైతాంగము ఎంత యిబ్బందులకు గురి అవుతుంది. నవంబరు రాబోతుంది, ప్రకృతి వైపరీత్యాల వల్ల మళ్ళీ తుఫాను వస్తే యీ సబ్సిడీ రెండు కలిపి యివ్వవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అందుకని, యిప్పటికైనా అధికారుల మీద వత్తిడి తీసుకువచ్చి రైతులకు సబ్సిడీ చెల్లించే ప్రయత్నం చేస్తారా ? కనీసం వారం రోజుల్లో, యీ నెలాఖరులోగానైనా అధికారులచేత పంపిణీ చేయిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇప్పుడే మనవి చేశాను. ఈ నెలాఖరులోగా 2 లక్షల సహాయం అందజేయడం జరుగుతుంది.

శ్రీమతి కె. ప్రభావతమ్మ (రాజంపేట):—1982 లో వచ్చిన తుఫానులో కేవలం నెల్లూరు జిల్లా బాధితులకే గాకుండా చుట్టు ప్రక్కల జిల్లాల బాధితులకు కూడ సబ్సిడీ యివ్వాలని నిర్ణయం జరిగింది. వీవర్సుకు వీకరు సెక్షన్సువారు హౌసెస్‌కు డబ్బు యివ్వడం జరిగింది. కేవలం అగ్రిల్చరల్ డిపార్టుమెంట్‌కు సంబంధించినదే పెండింగ్‌లో వుంది. కడప జిల్లావారు ఆప్లికేషన్సు యిచ్చుకున్నారు, అయినా యింతవరకు నిర్ణయం తీసుకోలేదు. కడప జిల్లాకు ఎప్పుడు యిస్తారు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— కడప జిల్లాకు కూడ యివ్వడం జరిగింది.

శ్రీ యం. వెంకయ్య నాయుడు:— 26 లక్షలు యివ్వాలని నిర్ణయము తీసుకున్నట్లు మంత్రిగారు చెబుతున్నారు. అసలు వారు ఎంత అడిగారు ?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఒక కోటి 61 లక్షలు ఆఫీసర్లు అడిగారు అందులో 185 లక్షలు పంపిణీ చేయడం జరిగింది. మిగతాది యివ్వడు యివ్వబడుతున్నది.

శ్రీ యం. వెంకయ్య నాయుడు:— 82 నవంబరులో సైక్లోను వస్తే 83 జూన్ దాకా ఎందుకు వెళ్ళింది అంటే ఎన్.జి.ఓల స్ట్రయిక్ అంటున్నారు. వారి స్ట్రయిక్ ఎప్పుడు స్టార్ట్ అయింది ? 82 లో సైక్లోను వచ్చింది, సబ్సిడీ అనేది తాత్కాలికసహాయం, మళ్ళీతుఫాను వచ్చేట్లు వుంది. ఎప్పుడు డిస్బ్రిబ్యూట్ చేస్తారు What are the reasons for the delay.

Sri P. Mahendranath :— No delay, Sir. In G.O. Ms. No. 155 Rev. dt. 29-10-1982 orders were issued to the Collectors of Nellor and Cuddapah for disbursing assistance to the plantations and othe gardens that were affected in 1982 cyclone.

Sri M. Venkaiah Naidu:— Orders were issued on 29-10-1982 to disburse the finaucial assistance to enable them for replantation.

10-8-82 నాడు ఆర్డర్సు జారీ చేస్తే జూన్ 83 వరకు ఎందుకు ఆగారు ? పై నాన్సియల్ కన్ట్రోల్స్ ?

(శ్రీ పి. మహేంద్రనాథ్:— అటువంటి సమాచారం నావద్ద లేదు. 29 లక్షలు కలెక్టరు ఆడిగాను.

Transport Contracts In Ware Housing Corporation

*100B-S.N.Q.-No-2585-X-; Sri T. Sectharam, (Amadalavalasa) Sri M. Krishna Rao (Secunderabad) Sri D. Rajasekhar (Kankipadu) Smt. N. Rajakumari (Sathenapalli) Kum. T. Venkataratnam (Cheepurupalli) Sri B. S. Jayaraju (Vijayawada-west)y:—Will the Minister for Agriculture and Co operation be pleased to state.

(a) the basis on which transport contracts will be given in warehousing Corporation;

(b) whether it will be advertised in the papers;

(c) if so, whether paper advertisements were given while giving the transport contract of the Amudalavalasa Warehousing Corporation either this year or during last year;

(d) if not, whether any action has been taken against the Officers responsible; if so, the nature of action; and

(e) in case no action has been taken so far, the action propose to be taken in future?

*శ్రీ కె. జానారెడ్డి:— అధ్యక్షా, [ఎ-బి] వేర్ హౌసింగు కార్పొరేషను నుండి రవాణా కాంట్రాక్టు యిచ్చే దానిలో వార్తా పత్రికలలో ప్రచురించడము జరుగుతుంది. ఆ తరువాత వచ్చినటువంటి టెండర్లలో అతి తక్కువ టెండరును స్వీకరించడం జరుగుతుంది. తక్కువ వచ్చిన టెండర్సులో ఎక్కువ రేట్సు ఉన్నాయని భావించి వుంటే అట్లా తక్కువ వచ్చిన ఒకటి రెండు టెండర్లను నెగోషియేషన్సు ద్వారా ఇంకా తగ్గించడానికి వీలుంటే తగ్గించిన తరువాత సాధారణంగా యిది ఒకటి రెండు సంవత్సరాలకు అగ్రిమెంటు అవుతుంది. ఈ టెండరు రెండు సంవత్సరాల కాలముదాకా పిలిచినటువంటిది.

సి. 1982, 83 రెండు సంవత్సరాల కాలానికి ఆమదాలవలసలో, హామాలీ, రవాణా పనికి టెండర్లను కోరుతూ ప్రకటన 22-11-1981 తేదీ గల ఆంధ్ర పత్రికలో ప్రచురించడమైనది.

[డి, ఇ] ఈ ప్రశ్నలకు తావు లేదు.

MATTERS UNDER RULE 329

1, re:— Non-purchase of tobacco from growers by State Trading Corporation and non-payment of amounts on the stocks allready purchased.

(శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, ఇందులో రెండు సమస్యలు ఇమిడి ఉన్నాయి. 1. కొనే సమస్య, 2. కొన్నదానికి డబ్బు చెల్లించవలసిన సమస్య. ఇది రాష్ట్రీ మొత్తంమీద ఇప్పటికే చాలా తీవ్రమైన సమస్యగా ఉంది. కందుకూరు తాలూకాలో—ప్రకాశం జిల్లాలో నాకున్నటువంటి సమాచారము ప్రకారంగా పచ్చవరం పొలివానిపాలెం. చాకవరం, బొడ్డవారిపాలెం, మహాదేవపురం లాంటి అనేక గ్రామాలలో సుమారు 5 వేల టన్నుల వర్జీనియా పొగాకు ఇంకా కొనవలసి ఉంది. కాగా ఈ పచ్చవరం లాంటి గ్రామాలలో ఒక్క చెక్కు కూడా ఈరోజు వరకు కొనడం జరుగలేదని, అదేవిధంగా రాష్ట్రంలో ఇంకా మిగిలిన ప్రాంతాల నుంచి కూడా ఇటువంటి వార్తలు వస్తున్నాయి. ఈ వర్జీనియా పుగాకు పరిస్థితి అలాగ ఉండగా బెర్లీ పుగాకును ఇంతవరకు ఎక్కడా ఒక్క క్వింటాలు కొనలేదు. మొత్తం రైతుల దగ్గర ఉంది. ఎవరూ కొనడం లేదు. ఖరీదు చేసిన 15 రోజులలో డబ్బు ఇవ్వాలనే ఒప్పందం ఉన్నప్పటికి నెలలు గడచినా ఇవ్వలేదు. గత సంవత్సరం ఖరీదు చేసిన దానికి ఈనాటివరకు ఇవ్వని పరిస్థితులు ఉన్నాయి. రైతులను ఏడిపించుకొని తింటున్నారు. సెంట్రల్ ఎస్.టి.సి. వారు ఒక గారడీ విద్యలాగ చేస్తున్నారు. ఒక నెల రావడం 2, 3 రోజులు డిపోలు ఓపెన్ చేయడం మరల జాడ లేకుండా పోవడం, మళ్ళీ ఇక్కడినుంచి రాజకీయ పైరవీలు మొదలు పెట్టడం జరుగుతున్నది అందులో తెలుగుదేశం పార్టీ పైరవీ సాగలేదు, కాంగ్రెసు వారి పైరవీకి విలువ వచ్చింది. కాంగ్రెసు ఎమ్. పి.లు పోయిన తరువాత మళ్ళీ వెంటనే వారి అధికారులను పంపించడం వారు వారం, 10 రోజులు కొనడం తిరిగి వెళ్ళి పోవడము—పోయిన తరువాత మళ్ళీ పైరవీ—ఇట్లాగ కొనుగోలు ఒక పద్ధతి ప్రకారంగా చేయలేదు. కొనే రోజులలో ఎలాగ జరిగింది? శ్రీ రాజీవ్ గాంధీగారు చెప్పారట—మొట్టమొదట నాసిరకం పొగాకు కొనాలని. దానికి ఒక నిష్పత్తి పెట్టారు. మంచిరకం తరువాత కొనాలని అన్నారట. అది ఒక ఇబ్బంది. తరువాత ఇంకేమి జరిగింది? ఒక రోజున ఇంతకన్నా ఎక్కువ కొనడానికి వీలులేదని రిస్ట్రిక్షను పెట్టారు. 10, 15 చెక్కులు. ఉన్నప్పటికి వాటిని అక్కడే వదలివేస్తారు. ఈ రకంగా నానారకాలుగా ఏడిపించారు. ఇప్పటికి నిల్వ ఉన్నటువంటి పుగాకును కొనుగోలు చేయడానికి తక్షణం తీసుకొంటున్న చర్యలు ఏమిటి? రైతుకు చెల్లించవలసినది లక్షల కొలది ఉన్నది, ఆ డబ్బు ఎప్పుడు ఇస్తారు? ఈ సంవత్సరం పుగాకు వండించిన రైతులు దివాళా తీసారు. కోలుకునే పరిస్థితులలో లేరు. దీనిని గురించి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

(శ్రీ కె. జానారెడ్డి :—అధ్యక్షా, పుగాకు కొనుగోలు విషయంలో చట్ట బద్ధమైన అధికారాలన్ని కేంద్ర ప్రభుత్వానికి ఉన్న సంగతి గౌరవసభ్యులందరికి తెలుసు. ఈ నాడు పుగాకు రైతులకు వచ్చిన విపత్కర పరిస్థితులలో వారిని

(1) re : Non-purchase of tobaoco from growers by State Trading Corporation and Non-payment of amounts on the stocks already purchased.

ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం చేయవలసిన కర్తవ్యం ఏమిటనేది మన ముందున్నది. నేను సభ్యులకు ఈ విషయం మనవిచేస్తాను. పుగాకు కొనుగోలు అనేది గతంలో ఎప్పుడు రాష్ట్ర ప్రభుత్వం చేసి ఉండలేదు—ఒకసారి నాటు పొగాకు కొద్ది మొత్తంలో తప్ప. కొనుగోలు చేసే హక్కుతోబాటు ఎక్స్‌పోర్టు చేసే గ్రేడర్సు కాని బైయర్సు కాని అధికారులు కాని సెంట్రల్ గవర్నమెంటు ఆధ్వర్యంలోనే ఉన్నారు. 1978-79 లో వారు ఒకసారి చేయడం జరిగింది మొన్న రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆర్జీమేరకు, ప్రజల యొక్క ఇబ్బంది మేరకు కేంద్ర ప్రభుత్వం వచ్చి కొనడం జరిగింది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఈ సాధనాలను సమకూర్చుకొని మార్కెట్టులోకి దిగడం అసాధ్యం. అతినష్టమైనటువంటిది. చేయడానికి వీలులేనటువంటి పరిస్థితి. పిటి దష్ట్యా మొన్నే ఆమోదించిన పరుకును కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని మళ్లీ ముఖ్యమంత్రిగారు మొన్న వ్రాయడం జరిగింది తిరిగి మళ్లీ కేంద్ర ప్రభుత్వానికి ఒక బృందాన్ని పంపించి 40, 500 కొనుగోలు చేయాలని అభ్యర్థిస్తున్నాము. ఇవ్వవలసిన డబ్బు గురించి కూడా గతంలో ముఖ్యమంత్రిగారు రెండు సార్లు ఉత్తరాలు వ్రాయడం జరిగింది. డబ్బును పంపిణీ చేయడానికి కూడా కామర్సు మినిస్టరుగారినుంచి జవాబు వచ్చింది. మేము అనేకసార్లు ఢిల్లీ వెళ్ళి కాని వారికి తెలిపి కాని రైతులకు డబ్బు ఇప్పించే ఏర్పాటు చేస్తాము. ఉన్నటువంటి పరుకును వెంటనే వారే కొనుగోలు చేయడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను.

(శ్రీ ఎమ్. ఓంకార్ :— ఏదో మామూలుగా మిగిలిన వ్యవహారాలు లాగ ఇక్కడ కూర్చొని ఢిల్లీకి ఉత్తరాలు వ్రాయడం, వారు మనకు జవాబు వ్రాయడంతో సమస్య పరిష్కారం కాదు ఈ పరుకు నిల్వ ఉండేది కాగు. వర్షాకాలం వచ్చింది. రైతులను పనులు చేసుకొనుటకు డబ్బు కావాలి. అమ్ముకున్న దానికి డబ్బు రాకపోతే ఇప్పుడు వారి దగ్గర డబ్బు లేదు. మీ తరపు నుంచి ఒక బాధ్యత గల మంత్రి స్వయంగా అక్కడికి వెళ్ళి ఆ ఏర్పాటుచేసి డబ్బు తీసుకొని వస్తే పని అవుతుంది. ఇక్కడ కూర్చొని మాట్లాడితే పని కాదు. మంత్రిగారు ఫర్జీనియా పుగాకు గురించి చెప్పారు. బెర్లి పుగాకు సగతేమిటి? వాటు పుగాకు సంగతేమిటి? ముందు రైతులు మధ్యదళారీలకు అమ్మారు. తరువాత సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించిన ఎస్.టి.సి. వారు మార్కెట్‌లోకి వచ్చి ఆ మధ్యదళారీల దగ్గర కొన్నారు. ఆ లాభం మధ్యదళారీలకు వచ్చింది. మన రాష్ట్ర ప్రభుత్వం తమకున్నటువంటి ఏజన్సీలను పురమాయించుకొని అమ్మితే రైతులకు ఇంత నష్ట పడవలసిన అవసరం వచ్చేది కాదు. ప్రభుత్వానికి కొంత మిగిలేది. ఇప్పటికైనా ఆ పని చేయడం మంచిదని మనవిచేస్తున్నాను.

(శ్రీ సిహెచ్. సాంబు (చీరాల):—అధ్యక్షా, ప్రకాశం జిల్లా చాలా వెనుక బడిన జిల్లా, అక్కడి రైతులు చాలా చిన్నవారు, వారు పండించిన పుగాకు

అమ్ముడుకాక చాలా ఇబ్బంది పడుతున్నారు. అందుచేత కేంద్ర ప్రభుత్వానికి ప్రాసి వారిచేత కొనిపించాలని మనవిచేస్తున్నాను.

(శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :—అధ్యక్షా, విషయ తీవ్రతను మంత్రిగారు గుర్తించినట్లు లేదు. వారు ఇంతకుముందు అక్కడికి వెళ్ళారు. ఆ రైతులకు హైవాల్యూయల్ గా ఎంత ఇబ్బంది అయిందో మంత్రిగారు స్వయంగా పరిశీలించారు. వారు ఒక సమావేశం ఏర్పాటుచేసి మినిమం ప్రయిసు 1400 రూ.లు అని అన్నారు. రైతుల నుంచి వ్యాపారస్థులు 600-900 రు.ల మధ్య కొన్నారు. ఈ వేళ 900 రు.లకు అయినా అమ్ముకుంటామని అంటే కొనేవారు లేరు. వ్యాపారస్థులు కొన్న తరువాత సెంట్రల్ గవర్నమెంటు యస్.టి.సి. రంగంలోకి వచ్చింది. వ్యాపారస్తులకు అమ్ముకూడదని ఎవరైతే మొండిగా ఉన్నారో వారి దగ్గర ఉన్న దానిని గ్రేడింగు చేయమని అంటే చేసారు. చేసిన తరువాత తీసుకున్న దానికి డబ్బు ఇవ్వలేదు. మన మంత్రిగారు సెంట్రల్ మినిస్టరుతో మాట్లాడి తొందరగా డబ్బులు ఇప్పించే ప్రయత్నం చేయాలి. అప్పుడే 8 మాసాలు అయింది. కొన్ని కోట్ల రూ.ల పంట అది. కొన్ని లక్షల రూ.ల ఇంట్రెస్టు ఉంటుంది. మిగిలిన పంటలు చేస్తారని అంటే గ్రేడింగు చేసి సిద్ధంగా ఉంచండి అని అన్నారు. వారు తీసుకొని చేస్తే సాధ్యం అవుతుంది కాని రైతులు గ్రేడింగు చేస్తే అది పూర్తిగా పోతుంది. ముఖ్యమంత్రిగారు రేడియోలో మాట్లాడుతూ వాగ్దానం చేసారు. You have got the moral responsibility to save them. నేను అక్కడికి పోతే ఆ రైతులు ఆడిగారు. నీవు, చీఫ్ మినిస్టరు, మినిస్టరుగారు కలసి మాకు ఎక్కువ రేటు వస్తుందని అంటే మేము అమ్ముకోకుండా పెట్టుకున్నాము ఇప్పుడు ఎవరూ కొనలేదు, ఎవరిద్వారానైనా కొనిపించే బాధ్యత లేదా అని అడిగారు. మొదట ఆ కంపెనీలవారు 1850 రూ లకు కొంటామని అన్నారు. చీఫ్ మినిస్టరు ఛాంబరులో శాసనసభ్యులతోను, వ్యాపారస్థులతోను, రైతులతోను మీటింగు ఏర్పాటు చేసినప్పుడు ఒక అగ్రిమెంటుకు వచ్చారు. రైతుదగ్గర 1850, 1400 రూ.లకు కొంటామని వారు చెప్పారు. ఆ వాగ్దానం భంగానికి నేనేమీ అనడం లేదు. ఈవేళ కేంద్రప్రభుత్వం ఏమి అంటున్నది. 18 కోట్ల రూ.ల పుగాకు కొన్నాము. ఇంకా 2 కోట్ల రూపాయలు విలువగల పుగాకు ఉంటుంది. అది రాష్ట్ర ప్రభుత్వాన్ని కొనమనండి అంటున్నది. You go and prevail upon the S.T.C. to purchase. It is the moral responsibility of the people who have asked them not to sell at lower prices. అని కేంద్ర ప్రభుత్వం నవాలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం వేసినటువంటి రాజకీయ ఎత్తుగడలను అయినా దృష్టిలో ఉంచుకొని రైతులను ఆదుకోవాలి. It is the moral responsibility of the people who have asked them not to sell at lower prices. On our part. We feel the responsibility మంత్రిగారు స్వయంగా వెళ్ళి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. ఇప్పుడు కిలో 2, 3 రూ.లక్షు అడుగుతున్నారు. అది చాలా భారుణం. పుగాకు వ్యాపారంలో ఇంత దోపిడి

(1) re : Non-purchase of tobacco from growers by State Trading Corporation and Non-payment of amounts on the stoeks already purchesed.

ఎప్పుడూ జరుగలేదు. దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత ఉంది. Both of us cannot escape from the responsibility పోయినసారి మన మార్కుఫెడ్ కొంచే కోటి రూపాయలు పోయిందని అన్నారు. నిన్న ఆడిటర్ అండ్ కంట్రోలర్ రిపోర్టు ప్రకారం ఆంధ్ర ప్రదేశ్‌లో పెట్టిన కంచెనీలవల్ల వచ్చినటువంటి నష్టం 113 కోట్లు అని చెప్పారు. Rs. 113 crores is the loss to the exchequer of the State, Whose money is invested ? It is invested by the common man and looted by the middle-men 113 కోట్లు కంచెనీలు పెట్టి పోగొట్టుకుంచే 200 కోట్లతో పుగాకు కొంచే కోటి రూపాయలు నష్టం వచ్చినా పరవాలేదు. For the welfare of the farming community, can't you do it ? ఆ మాత్రం అయినా మనం చేయలేమా? ఈ విషయంలో ముందుకు వచ్చి ఆ మిగిలిన పుగాకును రాష్ట్ర ప్రభుత్వం కొనడానికి ప్రయత్నం చేయాలని, ఇక కాలహరణం చేయవద్దని మనవిచేస్తున్నాను.

10-00 a.m.

(శ్రీ) వసంతనాగేశ్వరరావు :—అధ్యక్షా, ఈ సమస్య పొగాకుకి సంబధించి నటువంటిది. పొగాకు పంట మార్కెట్‌లోనికి వచ్చిన దగ్గర నుంచి మేము ఆందోళన చేస్తూనే ఉన్నాము, డిసెంబరు నెల నుంచి జేటివరకు అనేక సందర్భాలుగా. ఇక్కడ శాసన సభలోను బయట కూడా మేము మంత్రి దృష్టికి ప్రభుత్వము దృష్టికి కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాము. మొత్తం ఈ సంవత్సరం పొగాకు పండించినటువంటి రైతాంగం మొట్టమొదటిగా, నిరుడు 1400 రూపాయలు ఇస్తే అదే కావాలి ఒకవేళ రేట్లు పెరిగినా ఖర్చులు పెరిగినా అదే కావాలి అని అడిగితే ముఖ్యమంత్రిగారి ఎదుట ఒప్పుకున్నటువంటి ఈ కంచెనీ యజమానులు ఆ రేట్లు చెల్లించడానికి ముందుకి రాకుండా అది భంగము చేయడమే కాకుండా చాల చౌకగా 700, 800 రూపాయలకు క్వింటాలు కొనడం జరిగింది. ఆ సందర్భంలో టంగుటూరులో పోలీసు కాల్పులు, రైతు నాయకులు, రైతులు కొంతమంది బలికావడం సంఘటనలు కూడా మనం ఈ విధాన సభలో చర్చించాము. అయితే కేంద్రీ ఎస్.టి.సి. వారు ఇంటర్ ఫియర్ అయిన తరువాత పూర్తిగా కొంటామని చెప్పి హామీ ఇచ్చి ఆ పేరుతో పొగాకుని కొనడానికి ప్రయత్నం చేశారు. అయితే కొంతవరకు కొని ఆపి తిరిగి రాష్ట్ర ప్రభుత్వాన్ని కొనమని వారు ఆదేశం ఇవ్వడం అలా చేయడంలో ఇక్కడ ఇప్పుడు స్తంభన ఏర్పడింది. ఇంకా ఇక్కడ పొగాకు ఉన్నది. ప్రత్తో, మిర్చో, వరో, కందులో, పెసలో అయితే సంవత్సరమో 1 1/2 సంవత్సరమో ఉంటాయి. కాని ఈ పుగాకుని కనుక ఎక్కువ కాలం ఉంచితే దాన్ని గ్రేడు చేసినా రెండవ గ్రేడుకి మూడవ గ్రేడుకి, నాలుగవ గ్రేడుకి దిగజారిపోయే ప్రమాదం ఉంది. నిన్న 1400 రూపాయలు క్వింటాలు అమ్ముకున్న రైతు ఈ వేళ క్వింటాలు కనీసం 500 రూపాయలు, 600 రూపాయలు అమ్ముకుంటాను అంచే కొనే నాధుడు ఈ వేళ ఆంధ్ర దేశంలో లేడు. ఈ పరిస్థితిలో

డికలర్ అయిపోయి డిగ్రేడు అయిపోతున్న పరిస్థితిలో అది చివరకు మాగాణిలో ఎరువుగా ఉపయోగించుకోడానికి తప్పితే పనికి రాదు. ఈ వేళ కృష్ణా జిల్లాలో గుంటూరు జిల్లాలో ప్రకాశం జిల్లాలో గోదావరి జిల్లాలలో ఈ పొగాకు నిలువలు ఉన్నాయి. ఈ వేళ రైతాంగం ఆత్మహత్య చేసుకునే పరిస్థితిలో ఉన్నారు. ఈ వేళ రాష్ట్రప్రభుత్వం వారి రెస్క్యూకి రాకపోతే మిగిలి ఉన్నది, రాష్ట్రంలో ఉన్నది కనీసం మీరు ఒక పని చెయ్యండి, అది అక్కడ ఫ్యాక్టరీలో రీడ్రై చేయించితే డికలర్ కాకుండా అయినా ఉంటుంది. ఏ రకంగా అయినా రైతాంగాన్ని ఆదుకోగలిగితే, ఈ వేళ వర్షాకాలం వచ్చింది. తడిసిపోతున్నాయి. అక్కడ బారన్‌లో ఉన్నటువంటి పొడెలన్నీ తడిసిపోయే పరిస్థితి వస్తూ ఉంది. ఏమి చేసుకోవాలో అర్థము కావడంలేదు ఒక వైపున ఎల్..ఎం.బి. వారు కమ్మర్షియల్ బ్యాంకుల వారు వచ్చి అడుగుతూ ఉంటే తనకి కనీసం కుటుంబ లో ఖర్చులు కూడా తీర్చుకోలేని మొత్తం తన పరిస్థితిని వెట్టుకుని పొగాకుని అమ్ముకోలేని పరిస్థితిలో, రైతాంగం దీనమైన పరిస్థితిలో గత 150 సంవత్సరాలుగా ఆంధ్రదేశములో పొగాకు పండిస్తున్న పొగాకు రైతు ఈ దుర్భల పరిస్థితిని ఏనాడూ ఎదుర్కోలేదు. కనీసం ప్రభుత్వం అది రీడ్రై చేయించి తిరిగి ఆ రంగుని దిద్దుకోకుండా చూసే బాధ్యత అయినా వహించాలి, లేదా కనీసం ఈ వెట్టుబడులకి కనీసం లోనులు అయినా ఇప్పి చాలి. ఇప్పుడు వెంటపడుతున్నటువంటి బ్యాంకర్లని ఆపాలి ఏ రకమైన పరిష్కారం అయినా చేయకపోతే ఈ మచ్చని మనం తొలగించుకోలేము అనేటటువంటిది మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూ సమస్యని మరి నేను చాల తీవ్రమైన సమస్యగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. మాలకొండయ్య (కొండపి) :—అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో కందుకూరు తాలూకాలో ఈ పొగాకు పండించే ఏరియా దాదాపు రెండు వంతులు ఉన్నది. మిగతా జిల్లా అంతా ఒక వంతే పండిస్తున్నారు. ఈ ఒక వంతు కందుకూరు తాలూకాలో ఉన్నటువంటి రెండువంతుల పొగాకులో ఒక వంతు మాత్రమే సెంట్రల్ గవర్నమెంటువారు ఎన్.టి.పి.ద్వారా కొన్నారు. ఆ కొనడం కూడా పెద్ద పెద్ద రైతులు ఇన్‌ఫ్లుయన్సు చేయించుకుని వాళ్ళే అమ్ముకున్నారు గాని మధ్య తరగతి రైతులుగాని చిన్న రైతులుగాని కొద్దిగా 20 చెక్కులు 50 చెక్కులు లోపల ఉన్నటువంటి రైతుల దగ్గర ఉన్నది ఈరోజు ఆశాగే స్థంభించి పోయి ఉన్నది. చెడిపోయి రంగుకూడా పోయి కేవలం ఒక వంద రూపాయలు కూడా, ఒక పది రూపాయలు కూడా, ఇందాక వెంకయ్యనాయుడుగారు చెప్పినట్లు పది రూపాయలు కూడా చెక్కు అమ్మినటువంటి పరిస్థితికి దిగజారి పోయింది. దీని కొరకుగా మొన్న తాలూకాలో ఉన్నటువంటి రైతులు అందరు సుమారు 200 మంది గౌరవనీయ ముఖ్యమంత్రిగారి దగ్గరికి నేను డెలిగేషను తీసుకువచ్చాను. వారి ఇంటికి వెళ్ళి మాట్లాడి వారిని

(1) re : Non-purchase of tobacco from growers by State Trading Corporation and Non-payment of amounts on the stocks already purchased.

రిక్వెస్టు చేసినాము. తప్పకుండా జానారెడ్డిగారికి ఈ విషయంచెప్పి మన గవర్నమెంటు ద్వారనే కొనిపించి సెంట్రల్ గవర్నమెంటు వారి నుంచి వచ్చిన సబ్సిడిని చాని నష్టము క్రింద భరించి కొనిపించే ఏర్పాటు చేస్తామని చెప్పి రైతు నాయకులందరిని కూడా రెండు సార్లు మీటింగులు పెట్టడం జరిగింది. గతములో కూడా ఈ విధంగా రైతునాయకులను పిలిచి మీటింగులు పెట్టడమే జరిగింది. గాని ఈ పొగాకు కొనడం జరగకపోవడం మూలంగా అనేక రాయిటింగులు జరిగి కాల్పులు కూడా జరిగి రైతులు చనిపోయిన పరిస్థితులు కూడా సంభవించడం జరిగింది. కనుక ఇప్పటికైనా మన స్టేటు గవర్నమెంటు వారు దీనిమీద శ్రద్ధ వహించి సెంట్రల్ గవర్నమెంటు వారు ఇచ్చే సబ్సిడీని ఆధారము తీసుకుని, లేకపోయినప్పటికిని, సెంట్రల్ గవర్నమెంటు వారి ఉత్తర్వులు లేకపోయిన మన స్టేటు గవర్నమెంటు కొంత నష్టాన్ని ఇందులో భరించి, ఈ రైతులు, పేదరైతులు అయినటువంటి వారి, మధ్య తరగతి రైతుల యొక్క పొగాకే ఎక్కువగా మిగిలిపోయింది ఈ తాలూకాలో, ఈ తాలూకాలో మిగిలిన పొగాకు రెండు వంతులపైగా మిగిలిపోయి ఉన్నది. చాచావు ఇండాక ఓంకార్ చెప్పినట్లు 4, 5 గ్రామాలు కాదు, 40 గ్రామాలలో పొగాకు మిగిలి పోయి ఉందని నేను మనవి చేయుచున్నాను. కాబట్టి ఈ 40 గ్రామాలలో చాచావు 5000లకు పైగా చెక్కులు మిగిలిపోయి ఉన్నవి వీటికి ప్రత్యేక మైనటువంటి ఏర్పాట్లు చేసి మన ప్రభుత్వం ద్వారా తప్పకుండా కొనిపించి ఆ నష్టాన్ని స్టేటు గవర్నమెంటు వారు భరిస్తారా? దీనికి కూడా కావలసిన సమాధానం ముఖ్యమంత్రిగారు ఇవ్వాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) జె. ఆర్. పుష్పరాజు (తాడికొండ): —అధ్యక్షా, గుంటూరు జిల్లాలో అత్యధికంగా పొగాకు అమ్ముడు పోకుండా నిల్వ ఉన్నటువంటి ప్రాంతం వానియోజకవర్గంలో ఉంది. తాడికొండ నియోజకవర్గంలో ఆ రైతులు అంతా కూడా తాము ఆరుకాలం కష్టించి పండించినటువంటి పొగాకు పంట తుళురు గ్రామంలో అత్యధికమైనటువంటి నిలువలు ఉన్నాయి. ఆ పంటకు గిట్టుబాటు ధర రాకపోగా వారు అత్యధిక ప్రయాసాలకు ఓర్చి ఢిల్లీ వెళ్ళి అక్కడ రిప్రజెంటు చేశారు, శర్మగారి తోటి. వారేమో కేంద్రప్రభుత్వం వంతు మేము కొన్నాము. ఇక మేముకొనలేము కాబట్టి రాష్ట్ర ప్రభుత్వమే చొరవతీసుకొని కొనాలని వారికి సలహా ఇచ్చారు. అధ్యక్షా, అందువల్ల వాళ్ళు ఇప్పుడు కేంపు హైదరాబాదుకి మార్చి ప్రస్తుతం మా క్వార్టరులోనే ఉంటున్నారు. వారందరిని మేము భరాయించలేకపోతున్నాము కాబట్టి చొరవ తీసుకుని ఈ రాష్ట్ర ప్రభుత్వమే ఈ పొగాకుని కొనే విధంగా ఏర్పాటు చేయాలని చెప్పి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందువల్ల నంటే మొన్న జానారెడ్డిగారిని కలిసినప్పుడు వారు చెప్పారట. దీనిని రిగ్రెడు చేస్తే దానికి బ్యాంకులనుంచి లోను ఇప్పిస్తామని చెప్పి, అధ్యక్షా, వాళ్ళు అసలే డబ్బులు లేక చచ్చిపోతున్నటువంటి స్థితిలో మళ్లీ వాళ్లకు రిగ్రెడు

చేయడానికి డబ్బులు ఎక్కడనుంచి వస్తాయో అర్థము కావడములేదు. అందువల్ల కొంత నష్టాన్ని అయినా భరాయించి ఈ పొగాకు రైతాంగాన్ని రాష్ట్రప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బిపెచ్. భూపతిరావు:—అధ్యక్షా, ఇది ఏడు జిల్లాలకు సంబంధించి నటువంటి సమస్య. ప్రకాశం, ఒంగోలు, ఖమ్మం, కృష్ణ, గుంటూరు, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలు. దీంట్లో వెంకయ్య నాయుడుగారు చెప్పినట్లుగా దాదాపు చాల పొగాకు మిగిలిపోయింది. సరే అమ్మకాలు అంటే ఆది 600, 700 ఏవరేజి వచ్చింది. అది వారి కర్మకు వదిలి వేశారు. అది అయిపోయింది. ఇప్పుడు నిలువ ఉన్నటువంటి పొగాకును కొనడానికి ముఖ్యమంత్రిగారు జానారెడ్డి గారు హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇన్ని వేల టన్నులు కొంటామని చెప్పి చెప్పారు. అసలు ఆ వాగ్దానం ఏమి అయింది. మంత్రిగారు చెప్పడం లేదు. కనీసం దీనికి మన రాష్ట్ర ప్రభుత్వం హామీతో ఈ పొగాకు మేము కొనుగోలు చేస్తాము అని చెప్పలేమా? మన రాష్ట్రంలో రైతులు ఇంత నష్టపడి ఇంత ప్రమాదంలో పడి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడినప్పుడు ఇన్ని కోట్లు దీనికి కేటాయించినప్పుడు ఇది ఒకటి. రెండవది, పొగాకు స్టేట్ ట్రేడింగు కార్పొరేషనువారు కొనేటటువంటి సందర్భంలో అయిపోకుండానే కంపెనీ వారు టొబాకో బోర్డు చైర్మన్ మహాపాత్ర, డైరెక్టర్ బాబురెడ్డి, ఎన్. టి. పి. ప్రాంచి మేనేజరు కృష్ణమూర్తి ఈ ముగ్గురు ఏకమై కంపెనీ వారు ఏది చెబితే ఆ స్టేటుమెంటు ఇచ్చారు వారు. పొగాకు నిల్వలు అయిపోయినాయి. ఒకటో నంబరు అయిపోయింది, లో గ్రేడు మిగిలింది అది ఎన్. టి. ఆర్. గారి కాధ్యత, మా బాధ్యత కాదుఅన్నారు. అధ్యక్షా, టొబాకో బోర్డు మన అండర్ లో ఉంచా, లేకపోతే సెంట్రల్ గవర్నమెంటు అండర్ లో ఉంచా? లేక ఆఫీసర్లు మన అండర్ లో ఉన్నారు కదా. పొగాకు అయిపోకుండానే ఆయి పోయిందని చెప్పి స్టేటుమెంటు ఇచ్చే వారి పైన మన డిపార్టుమెంటు ఏమి ఆలోచిస్తున్నదో ఒకటి ఆలోచించాలి.

రెండవది యిప్పటికి స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ వారు కొనుగోలు చేసినటువంటిదానికి డబ్బులు ఇంతవరకు యివ్వలేదు. ఇంకా చాలా మిగిలిపో యింది. ఖమ్మం జిల్లాలో 1000 టన్నులు పొగాకు మిగిలింది. ముఖ్యమంత్రి గారితో రాయబారం చేసినప్పుడు మేము కొంటాము, మీరు అమ్మవద్దు అని చెప్పిన తర్వాత, ఆ పొగాకు అట్లా నిల్వ చేసిన తర్వాత, కొన్ని కంపెనీలు వారికి ఓచర్లు కూడా ఇవ్వలేదు. జయలక్ష్మి, గోగినేని, చేబ్రోలు హనుమయ్య పేర్లు యిక్కడ చెప్పను. అది వ్యవసాయ మంత్రిగారికి కూడా తెలుసు. ఒక్కొక్క రైతు రూ. 2 లక్షలు ఖరీదు చేసే పొగాకు అమ్మినారు. కనీసం ఓచరు కూడా యివ్వలేదు. ఈ నాడు వారు ఎక్కడికి పోవాలి? టొబాకో బోర్డు వారిని అడిగితే వారేమంటారంటే ఓచర్ ఉన్నా లేకపోయినా మాకు సంబంధం లేదు

(1) re : Non-purchase of tobacco from growers by State Trading Corporation and Non-payment of amounts on the stocks already purchased.

డబ్బు యిప్పించలేము. కాకపోతే వారి పైన కేసు పెట్టడానికి ఉందని వారన్నారు. ఇట్లా లక్షలాది, కోట్లాది రూపాయలు పోగొట్టుకొనే పరిస్థితి కలగకుండా యిప్పటికయినా వ్యవసాయ శాఖా మంత్రిగారు ఆలోచించి రూ. 10 కోట్లు, 15 కోట్లు దీని కోసం కేటాయిస్తే నష్టం యేమీ లేదు. ఆ విధంగా కేటాయించ వచ్చును. కనీసం యీనాడు మంత్రివర్గం సమావేశం ఏర్పాటు చేయించి లేపు అయినా హామీ ఇచ్చి కొంటామంటే రైతు బయట పడటానికి అవకాశం ఉంటుంది. అంతవరకు అప్పులు వాయిదా వేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఇప్పుడు ఒక సామెత గుర్తుకు వస్తున్నది. అది యేమిటంటే అక్కడ తగలబడుతూ ఉంటే రూమ్‌లో కూర్చుని ఫిడేల్ వాయించుకుంటూ ఉన్నట్లుగా ప్రభుత్వం చేస్తున్న చేష్టలు చూస్తూ ఉంటే అట్లా ఉంది. అసలు ఒకవైపు టంగుటూరులో కాల్పులు జరిగిన నాడు మంత్రిగారు అక్కడకు పోయి మొత్తం పొగాకు నే నే కొనే ఏర్పాటుచేస్తాను. మీరేమీ చింతపడవద్దు అని వారికి హామీ యిచ్చి వచ్చినారు. ఆ హామీ తర్వాత బూదాటికి టంగుటూరులో కాల్పులు జరిగి యెంత కాలం అయిందన్నది గుర్తించాలి. అన్ని జిల్లాలలో పొగాకు మిగిలిపోయింది అన్నది, రైతులు యే విధంగా మొత్తుకుంటున్నది తెలిసినదే. మా మొర యెవరయినా ఆలిస్తారా అని శాసన సభ్యులను యెవరు కనిపిస్తే వారి చూట్లూ తిరుగుతున్నారు. ప్రభుత్వం వారిని ఆ స్టేజ్‌కు తీసుకు వచ్చింది. దాని మీద ప్రభుత్వానికి బాధ్యత లేదా? వారి ప్రదర్శనను ఎదుర్కొని తొందరగా వారి మీద లాఠీ చార్జ్ లేక కాల్పులకు ఆజ్ఞను యివ్వడానికి శక్తి కలిగిన మీరు వారి దగ్గర ఉన్న పొగాకును అమ్మడానికి కనీసం ప్రయత్నం చూపలేక మీ నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నారు. కేంద్రానికి బాధ్యత ఉండి కూడా చేయలేదు. ఆ మంత్రితో మాట్లాడాను, ఈ మంత్రితో మాట్లాడుతాను అంటే యిది రైతులను సంతృప్తిపరచలేదు. రైతుల దగ్గర ఉన్న పొగాకును యీనాడు అయినా తీసుకోవలసిన అవసరం ఉంది. మీ బాధ్యత ఉంది. తప్పనిసరిగా తీసుకుంటారా అని అడుగుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి (గద్వాల) :—గడచిన అసెంబ్లీ సమావేశములో కూడా యీ పొగాకు యిస్యూ రెయిజ్ చెయడం జరిగింది. ఆ నాడు గౌరవ సభ్యులందరూ దీనిలో ఉన్నటువంటి యిబ్బందులు, వారి ఆవేదన మంత్రిగారికి అర్థం అయ్యే విధంగా యిక్కడ నుంచి చెప్పడం జరిగింది. ఈ నాడు ముఖ్యంగా కర్నూలు జిల్లా కాని మహబూబ్‌నగర్ జిల్లాలో ఆలంపూర్, గద్వాల్ తాలూకాలలో కాని పొగాకు పండించే రైతులు చాలామంది ఉన్నారు. ఈ పొగాకు పండించిన తర్వాత కొంతకాలం యీ పర్మిట్లు కోసం ఆఫీసర్స్ చుట్టు తిరగవలసి వస్తున్నది. పర్మిట్లు యిచ్చిన తర్వాత ఆ పండించిన పొగాకును కొనడానికి వారి

దయాదాక్షిణ్యం మీద ఆధారపడి ఉంది. ఏమి మాట్లాడినా కూడా సి. ఆర్. అంటే కంపెనీ రిజక్టెడ్ అని, ఆ పొగాకును కొనడానికి యెవరు ముందుకురారు. దీనిలో కొన్ని శక్తులు యే విధంగా తయారయినాయంటే యీ పొగాకు సంస్థలు యీ పొగాకు కొనుగోలుదార్లను తమ గుప్పెట్లో పెట్టుకొని పొగాకు కొనుగోలు చేయడానికి వారిని తృప్తిపరచిన వారికే పొగాకు పర్మిట్లు యిప్పించడానికి వారెంత చక్కగా పని చేస్తున్నారో యిది మీ దృష్టికి రాలేదా? ప్రభుత్వం యీ విషయం మీద తీసుకుంటున్న చర్య యేమిటి? ఈ పొగాకును పండించిన రైతును ఆదుకోవలసిన బాధ్యత యీ ప్రభుత్వం మీద ఉంది వారు అలో లక్ష్మణా అని ఇల్లు ఒల్లు పట్టుకొని చుట్టాలు యిళ్ళలో ఆడుక్కుని తిరిగి పరిస్థితి ఉంది. ఇంట్లో పొగాకు ఉంది. ఆఖరుకి యింటని పొగాకును కలిపి కాల్చివేద్దామనే పరిస్థితిలో వారు ఉన్నారు. కనుక యీ పొగాకు రైతుల కుటుంబంలో యీ పరిస్థితి నుంచి కాపాడవలసిన పరిస్థితి ఉంది. దీనికి దక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి (కల్వకుర్తి) :—అధ్యక్షా, ఈ ప్రసంగపరంపర అయిన తర్వాత నేను కొత్తగా యేమి మాట్లాడాలో అర్థం కావడం లేదు. ముఖ్యంగా యీ అసంబ్లీలో యేడ్చేది అడవిలో యేడ్చేది యేమైనా తేడా ఉందా? ఎందుచేతనంటే గత సమావేశంలో రోదించాము. ఇప్పుడు సభ్యులంతా చెప్పారు. మంత్రిగారు మాత్రం చీమ కుట్టినట్లు కనపడలేదు. పాపం ఆయన యువకులు. ఆయన పట్ల మాకు సానుభూతి ఉంది. దాని గురించి కాదు. కాని యీ ప్రభుత్వం నిస్సహాయత గురించి యేమిటి? టంగుటూరులో ఫైరింగు అయింది. ఫైరింగు మీద ఎంక్వయిరీ అయింది. కాని రిపోర్టు లేదు. కొన్నటువంటి పొగాకుకు పేమెంటు లేదు. మిగతా టొబాకో యేదో ఒక రేటుకు డిస్ట్రెస్ రేటుకు అమ్ముకుంటామంటే సైంధవుడు లాగా ముఖ్యమంత్రిగారు రేడియో ద్వారా ప్రసంగం చేసినారు. మరి రైతుల దగ్గరనే ఉండిపోయింది. అట్లా ఉండిపోయిన పొగాకు అంతా మొత్తం కలిపితే రూ. 3 కోట్లు, 4 కోట్ల విలువకు మించి లేదు. అందరూ వద్దు అనే యీ మిడ్ డే మీల్స్ స్కీముకు రూ. 100 కోట్లు ఖర్చు పెట్టడానికి మీకు ఇబ్బంది లేదు. కాని యీ రూ. 3 కోట్లు, 4 కోట్లు పెట్టుబడి పెట్టి మీరు కొన్న దానిలో రూ. 50 లక్షలు నష్టం వచ్చినా దీనిని భరించడానికి యీ ప్రభుత్వం యెందుకు వెనుకంజ వేస్తున్నది? ఇప్పుడు మంత్రిగారికి వేరే చెప్పవలసిన పనిలేదు. వారు కూడా స్వయంగా వెళ్ళి రైతులను ఆదుకోనేటట్లు నటిస్తారు. వారు ముఖ్యమంత్రిగారి దగ్గర ఉన్నారు కాబట్టి నటన నేర్చుకున్నట్లుగా ఉంది. వారు యేమి చేయదలచుకున్నారు? మేము చూస్తాము, చేస్తాము అంటే అంతవరకు, there must be some time limit. We want a specific answer. We do not want any vague answer, Let the Minister fix the time limit.

re : Non-purchase of tobacco from growers by State Trading Corporation and Non-payment of amounts ou the stocks already purchased.

(శ్రీ మహమ్మద్ రజబాలీ :—ఈ పొగాకుకు గిట్టుబాటు ధర కోసం ఒక వైపు రైతులు యిబ్బంది పడుతున్నారు. ఈ సంవత్సరం రైతు అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి ఖర్చు పెట్టి పండించిన పంటను కొనుగోలు చేసే నాధుడు లేక పోయారు. పెట్టిన ఖర్చులు రాక, చవుకగా కొన్న కంపెనీ వారు డబ్బులు యివ్వకుండా బకాయిలు పెట్టడం వల్ల వారు తిరగలేక వారి చెప్పులు అరిగి పోతున్నాయి. దీనికి మనము అనేకసార్లు చర్విత చర్వణంగా చెప్పుకున్నాము. ఘోషించినాము. ఇప్పుడే జయపాల్ రెడ్డిగారు కూడా చెప్పినారు. దీనికి మంచి రేటు రావాలనే దానిలో రైతులు అవుటయిపోయినారు. ఈ విషయంలో రైతు, సెంట్రల్ అని, స్టేట్ వర్నమెంటు అని వీరి మధ్య నలిగిపోతున్నారు. మిగిలిపోయిన పొగాకును కొనడానికి అడిగేవారు లేరు. వీరు గోదావరిలోనో, కృష్ణలోనో దూకి ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. మరల వ్యవసాయ తరుణం వచ్చింది. ప్రభుత్వం యేమి అంటున్నదంటే తన నిస్సహాయతను ప్రకటిస్తూ యీ సంవత్సరం లిమిటెడ్ గానే కల్టివేట్ చేయాలని ఆదేశాలు యిస్తున్నారు. నిజానికి అది సరైనది కాదు. దీని కొనుగోలు సుగమనం చేసి సక్రమమైన రేటుకు కొనడానికి సరియైన చర్యలు తీసుకోవాలి తప్ప యీ లిమిటెడ్ చేసే పద్ధతి వల్ల పెద్ద పెద్ద కంట్రాక్టర్లు, మిల్లర్లు, కొనేటువంటి కొనుగోలుదార్లకు ఒక వైపుకు మొగ్గే తత్వం యిందులో కన్పిస్తున్నది. గవర్నమెంటు ఆలోచనకు స్వస్తి చెప్పి వెంటనే మిగిలిపోయిన పొగాకును కొని, తర్వాత యీ సంవత్సరం కొన్నటువంటి వారు పెట్టిన బకాయిలు పేమెంటు చేసేందుకు చర్య తీసుకోవాలి. లేకపోతే దీనికి సమాధానం నా పరిధిలో లేదు, ముఖ్యమంత్రిగారు చెప్పాలంటే-జయపాల్ రెడ్డిగారు చెప్పినట్లు యిది అరణ్యరోదన తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను.

(శ్రీ కె. జానారెడ్డి :—అధ్యక్షా, యీ వ్యాపారం, యీ కొనుగోలు విషయం చెప్పాను. అయినప్పటికీ సభ్యులు వ్యక్త పరచినట్లు కొని, రైతులు యిబ్బంది పడుతున్న దృష్ట్యా కాని రాష్ట్ర ప్రభుత్వం యేదో ఒక పని చేయాలనే ఉద్దేశ్యం యెంతో ఉన్నప్పటికీ....

(శ్రీ యస్. జయపాల్ రెడ్డి :—మాకు ఆ సమాధానం తెలుసు. ఏదో ఒకటి చేయాలని, ఏదో ఒక ఉద్దేశ్యం ఉందని....

(శ్రీ కె. జానారెడ్డి :—ఏదో అంటే ఏదో పద్ధతిని అనుసరించాలి, యే పద్ధతినో వారిని ఆదుకోవాలనే ఆలోచన ఉంది. కాని గౌరవ సభ్యులు కూడా ఆలోచించాలి.

ఈ సంవత్సరము పంట విస్తీర్ణం ఎక్కువయి, ఎక్కువ దిగుబడి అయిన ఈ పరిస్థితులలో యిబ్బందులు అనేకం జరిగినప్పటికీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వం వత్తిడి, లేదా కేంద్ర ప్రభుత్వం వారి సహకారము అందించడం అనేది ఇమిడి

వున్నప్పటికీ 140 వేల టన్నులలో 4,500 టన్నులు మాత్రమే మిగిలిపోయింది. అందువల్ల ఇది కూడా రైతులను యిబ్బంది పెట్టిందని రాష్ట్ర ప్రభుత్వము గుర్తిస్తున్నది. సభ్యులు కూడా, ఇంత తక్కువ పరిమాణంలోకి వచ్చినా కూడా, పెద్ద ఆందోళన చేయవలసిన అవసరము లేకుండా సామరస్యంగా, వారి సలహాలలో వున్నటువంటి....

(ఇంటరప్షన్స్)

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఎద్దు వుండు కాకికి ముద్దా? అన్నట్లుగా వుంది.

(ఇంటరప్షన్స్)

(శ్రీ కె. జానారెడ్డి :—సభ్యుల ఆవేదన ప్రభుత్వము స్వీకరిస్తుంది. దీన్ని ముందుగానే మీకు విన్నవించాను. రాష్ట్ర ప్రభుత్వానికి సాధనసంపత్తులు ఏమీ లేవు. వాటిని కొనుగోలు చేయడంలో కొన్ని యిబ్బందులు వచ్చినా, గౌరవ సభ్యుల సూచనల మేరకు కొన్ని కోట్లు వచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వము భరించి, వాని ఆదుకోవాలనే ఆలోచన వుండడంలో కూడా ఇప్పుడున్న పరిస్థితులలో వెంటనే దిగితే ఏమవుతుందోననే ఆలోచన కూడా వస్తున్నది. దీన్ని పరిశీలన చేసాము. కాని, సభ్యులు యిచ్చిన సలహాల ప్రకారం ఇప్పటికి ఎస్.టి.సి కొనుగోలు చేసిన పొగాకునకు, రైతుకు రావలసిన డబ్బుకు వెంటనే నేను స్వయంగా గాని, లేదా సంబంధించిన సెక్రెటరీని గాని ఢిల్లీకి పంపి డబ్బు వెంటనే యిచ్చే ఏర్పాటు చేస్తానని సభ్యులకు హామీ యిస్తున్నాను. ఇందులో భాగంగా వున్న ఈ కొద్ది సరుకును కూడా కేంద్రప్రభుత్వము తీసుకొనేదానికి ఒక ప్రక్క వత్తిడి చేస్తాము. అది కాని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వము వుపయోగపడాలనేది వుంది. సభ్యులు యిచ్చిన సలహా ప్రకారం, ఎవరిదగ్గరయితే పొగాకు మిగిలి వుందో ఆ సభ్యుల నుండి, కోపరేటివ్ బ్యాంకులకు, ఎల్.ఎం.బి. లకు రావలసిన అప్పులను వెంటనే నిలిపేదానికి నేను అస్యూరెన్స్ యిస్తున్నాను.

(బెల్. ఇంటరప్షన్స్)

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, తమరు ఈ విషయంలో బోక్యము చేసుకోవద్దు. ఎందుకంటే కొనే ఏజెన్సీ మీ దగ్గర లేదు. అమ్మే ఏజన్సీ మాదగ్గర లేదు. Let the Minister do not misunderstand me. నేను సబ్మిట్ చేసేది ఏమిటంటే ప్రభుత్వాన్ని నేరకోళం చేయాలని గాని, లేదా యిబ్బందులు కలుగజేయాలనిగాని ఏమీ లేదు. 329 క్రింద ఎవరయితే నోటను యిచ్చారో వారినే మాట్లాడాలని మేము కోరివుండేవాళ్లము; ఇది కాంట్రోవర్షియల్ మ్యాటర్ అయివుంటే. It is a different matter. But, it is concerned with every party, every member and every farmer of this State. ఈ విషయం కొత్తగా వచ్చిందయితే ఇవుడే వచ్చింది, ఆయన వివరణ చెస్తామని అన్నారు కదా, ఓపిక పట్టండి అంటే సమంజసమే. కాని

(1) re : Non-purchase of tobacco from growers by State Trading Corporation and Non-payment of amounts on the stocks already purchased.

ఈ విషయంపై ఈ శాసన సభలో చర్చకు రావడం ఇది నాలుగవసారి. ఈ విషయంలో వాపు స్వయంగా చూచారు. మిత్రులు మాలకొండయ్య ఎం ఎల్ ఎ గారు చెప్పినట్లు, ఇదు రోజుల నుండి రైతులు ఇక్కడకు వచ్చి, మంత్రి గారిని, ముఖ్య మంత్రిగారిని కలవడం, తిరిగి వాందరూ ఎం.ఎల్.ఎ ల క్వార్టర్సు చూట్టూ తిరగడం, చూస్తే నిజంగా ఎంత బాధా వేస్తుందో చెప్పలేము, 140 వేల టన్నులు వుంటే దానిలో మిగిలింది 4,5 వేల టన్నులే కదాయని అన్నారు కాని ఫలితం ఎట్లా వుందంటే ఒక ప్రక్క అనేకం తాకట్టు పెట్టివుండడం వల్ల, మరొక ప్రక్క అప్పుల వత్తిడి, వర్షము వస్తే ఉంచుకొనే కెపాసిటీ లేక రు. 600—700లకో ఎంతో అంతకు అమ్మే పరిస్థితిలో వున్నారు రైతులు. డిస్ట్రెస్ సేల్స్ పోగా, ఎన్.టి.సి.కి. వున్నది పోగా, మిగిలింది కొద్ది రోజులు కంపెనీవారు రు.1200 ల రేటుకు కొనేపోగా, మిగతా 4—6 వేల టన్నుల పొగాకు అనేది ఈవాళ వచ్చిన ఫిగరు. ఈ ప్రభుత్వము గాని, ఆ ప్రభుత్వము గాని, వాపు చెప్పినట్లుగా మొత్తము 150 వేల టన్నుల పొగాకు కొనివుండి, 4—6 వేల టన్నుల నిలకగా మిగిలివుంటే, వారిని వేలెత్తిచూపే మోరల్ రైట్ ఎవరికి వుండదు. They were forced te sell to the busines people, ఈవాళ మంత్రిగారు రురల పరిశీలన చేద్దామని అనేది సమస్య కాదు. ఢిల్లీకి ఫుయినాన్స్ శాఖ్రికీని గాని, అగ్రికల్చర్ శాక్రిటరినిగాని వెంటనే పంపించి డబ్బుయిప్పిస్తామని అన్నారు. వారంత కంటే చేయగలిగింది ఏమీ లేదు. You can only get pressure on the S.T.C. ఈవాళ ఎవరిదగ్గర పొగాకు వుందంటే, ఏమి పలుకుబడి లేనివారు, ఎస్.టి.సి. దగ్గరకుపోయి మాట్లాడలేనివారు, చిన్నకారు రైతులే నవాతె దగ్గర పొగాకు నిలువ వుండిపోయింది. అందువల్ల అటువంటి వీకర్ సెక్షన్స్‌ని, సన్నకారు రైతులను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంమీదుంది. మంత్రిగారు నిర్దిష్టంగా, స్పష్టంగా, "నేను ఎస్ టి.సి. ద్వారా లేకపోతే కోపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్ ద్వారా ఈ పొగాకును కొనిపిస్తామని చెప్పమనండి, ఎందుకంటే అంతకంటే మరొక మార్గము లేదు. 118 కోట్లు పబ్లిక్ సెక్టారు అండర్ టేకింగ్ దగ్గర పెట్టుబడిపెట్టి దుర్వినియోగమయింది. ఆర్.టి.సి. వుందనుకోండి. బస్సులు నడుస్తూవుంటే ప్రయాణికుల డబ్బులనుండి డబ్బులు సరిగ్గా వసూలు కాకపోతే బాధపడవలసిన అవసరము లేదు. ఎందుకంటే అది వెల్ ఫేర్ యాక్టివిటీ. కాని మధ్యలో వాడు తింటే మనము బాధపడాలి. పొగాకు 8 కోట్లకు కాని, జయపాల్ రెడ్డిగారు చెప్పినట్లు, దానిలో 50 లక్షలు నష్టము వచ్చినా does not matter because it is a welfare activity. మీరు యిచ్చిన హామి దృష్ట్యా నష్టము వచ్చినా నాకేమీ లేదు. In the interests of the farmers' community నష్టము వచ్చినా బాధ పడవలసిన అవసరము లేదు. కాని యిక్కడ పొగాకు వుంచుకోలేక అందరూ బాధను వ్యక్తము చేస్తున్నారు. జానారెడ్డి గారు శాసన సభ్యులుగా వుంటే

(1) re : Non-purchase of tobacco from growers by State Trading Corporation and Non-payment of amounts on the stocks already purchased.

వారు తప్పకుండా గట్టిగా మాట్లాడేవారు. So, what I request the Government is-let the Government take this responsibility of purchasing the tobacco and save the community of farmers. There is no other go ఇది చేయకపోతే చాలా తీవ్రమైన పరిస్థితి వస్తుంది. వాళ్ళు బంగాళాఖాతములో పొగాకును వేసుకోవాలి, లేదా తగలబెట్టుకొని చచ్చిపోయే పరిస్థితి వుంది.

(శ్రీ కె. జానారెడ్డి:—అధ్యక్షా, పొగాకు నిల్వలు వున్నవారి విషయంలో వారికి, వెంటనే వాళ్ళు ప్రభుత్వానికి యివ్వవలసిన అప్పులను నిలుపుదల చేయడానికి హామీ యిస్తున్నాను. కొనుగోలు చేసే విషయంలో వున్న యిబ్బందులు చెప్పాను ఎక్స్ పోర్టే లేకపోవడంవల్ల అకస్మాత్తుగా ఈరోజు తీసుకోవాలన్నా, తీసుకొని రిసైక్లే చేయాలన్నా, గోడవున్స్ పూర్తి చేయాలన్నా లేకా వాటిని కలరు పోకుండా వుంచాలన్నా ప్రభుత్వానికి ఎటువంటి అనుభవము గాని లేదు. మొత్తము అది కేంద్రానికి సంబంధించింది. సభ్యులు అనేక సూచనలు యిచ్చారు. పొగాకును రిసైక్లేచేసి, ప్యాకేజి చేసుకొన్న రైతులకు కోఆపరేటివ్ బ్యాంకులద్వారా అప్పులు ఏర్పాటు చేసుకొనేదానికి వీలైన పరిస్థితులను కల్పించడానికి

(ఇంటరప్షన్)

మంత్రివర్గానికి వెంటనే సమావేశపరచమని, అందులో వెంటనే నిర్ణయం తీసుకోగలందుకు ప్రభుత్వము మీద నా భాగంగా వత్తిడి తేవడానికి ప్రయత్నము చేస్తానని మనవి చేస్తున్నాను.

10-30 a.m.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—నేను ఎందుకు ఇది ప్రెస్ చేస్తున్నానంటే ఈ టొబాకో పర్చేస్ విషయం ప్రభుత్వం వెంటనే కేకప్ చేయాలి. మంత్రిగారేమో కాబినెట్ మీటింగు కావాలంటున్నారు. కాని అది అక్కరలేదు. ఇక్కడనే ముఖ్యమంత్రిగారు, ఫైనాన్స్ మినిష్టరుగారు ఉన్నారు. వారితో ఇన్‌ఫార్మల్ డిస్కషన్ చేసి దీనిని ప్రకటించవచ్చును. నాగేశ్వరరావుగారు చెప్పదలచుకున్నది అదే. మంత్రిగారు ఈ టబోకో స్టాక్సు తీసుకుని దానిని డైరీ చేసి ఉంచడానికి కావలసిన అనుభవం ప్రభుత్వమునకు లేదు అంటున్నారు. అయితే ఈ టబోకో ఫాక్టరీలవారు పనులు లేక ఖాళీగా ఉంటున్నారు. గవర్నమెంటు పొగాకు తీసుకొని వారిచేత డైరీ చేయించవచ్చును. ఆ ఫ్యాక్టరీలను ఉపయోగించుకోవచ్చును. వారికి రెంటల్ చార్జస్ యివ్వవచ్చును. రేటు విషయంలో 10 రూపాయలు అటూ యిటూ అయినా నేను రైతులను ఒప్పిస్తాను. అందువల్ల మంత్రిగారు యీ విషయంమీద మూడు రోజులలో యిక్కడ స్టేటు తీసుకొని ప్రకటన చేస్తే మంచిదని తెలుపుతున్నాను.

(1) re : Non-purchase of tobacco from growers dy State Trading Corporation and Non-payment of amounts on the stocks already purchased.

(శ్రీ వసంత నాగేశ్వరరావు :—ఈ పొగాకును డ్రై చేసే ఫ్యాక్టరీలు పని లేక ఖాళీగా ఉంటున్నాయి. ఫ్యాక్టరీలవారు కూడా ఈ పొగాకు అమ్మిన తరువాతనే డబ్బు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. రైతులవద్ద నుంచి పొగాకు గవర్నమెంటు కొనుగోలు చేయని పక్షంలో క్వింటాల్ 1100 రూపాయలు ఉండేది రైతులు క్వింటాల్ 800 రూపాయలు అమ్ముకోవలసిన పరిస్థితి వస్తున్నది. ఈ పరిస్థితులలో పొగాకు రైతులు ఆత్మహత్య చేసుకోవాలి.

(శ్రీ కె. జానారెడ్డి : —నేను వెంటనే మంత్రివర్గము సమావేశము ఏర్పాటు చేయమని చెప్పి అందులో ఒక నిర్ణయం తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాను. నాకు సభ్యుల యొక్క ఆవేదన అర్థం అయింది. గౌరవసభ్యులు సూచనలు తీసుకొన్నాను. ఈ విషయంలో మంత్రివర్గమును ఒప్పించడానికి ప్రయత్నము చేస్తాను.

(శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—ఈ పొగాకు కొనుగోలు మీద విధాన నిర్ణయ ప్రకటన ఏ తేదీలోపల చేస్తారో మంత్రిగారు స్పష్టంగా ప్రకటించాలి.

(శ్రీ కె. జానారెడ్డి:—ఒక వారం రోజుల లోపల చెబుతాను.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—ఇది పొగాకు రైతులు యిబ్బంది కలిగించే సమస్య కాబట్టి మినిష్టరుగారు 3 రోజుల సైము తీసుకొని ఒక ప్రకటన హౌస్‌లో చేస్తే బాగుంటుంది.

(శ్రీ ఎం. ఓంకార్ :— ఇది సీరియస్ యిస్యూ కాబట్టి మంత్రిగారు మూడు రోజులకంటే ఎక్కువ సైము తీసుకోకూడదు.

(శ్రీ కె జానారెడ్డి:—గౌరవసభ్యులు ఏ విధంగా ఆలోచన చేస్తున్నారో, ఏ విధంగా తొందర పడుతున్నారో అదే విధంగా తొందరగా యీ సమస్య మీద నిర్ణయం తీసుకోవాలని ఉన్నది. సాధ్యమైనంత త్వరలో సభకు తెలియచేస్తాను,

మిస్టర్ స్పీకర్ :— జైపాల్ రెడ్డిగారి అందరూ మంత్రిగారికి అప్పీలు చేస్తున్నారు. కాని మంత్రిగారిని ఎన్‌ఫోర్స్ చేయడానికి లేదు.

(శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—రేపు ఆదివారం కాబినెట్ మీటింగు పెట్టుకొని సోమవారం యీ హౌస్‌లో చెప్పవచ్చును. అంతేకాని సాధ్యమైనంత త్వరలో సభకు చెబుతానని మంత్రిగారు చెప్పడం మంచిదికాదు.

(శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:—మంత్రిగారు వారం రోజులున్నారు. పోని ఆయనకు 5 రోజుల సైముయిద్దాము.

(శ్రీ కె. జానారెడ్డి:— గౌరవ సభ్యులు నన్ను ఫోర్స్ చేసి చెప్పమనడం మంచిది కాదు. సభ్యుల ఆలోచనలు నేను అర్థం చేసుకొన్నానని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—5 రోజులలో మంత్రిగారు నిర్ణయం సభముందు ఉంచండి.

(2) re: Irregularities Committed By The President, Agricultural Development Bank, Vinukonda, Guntur District.

*శ్రీ కె జానారెడ్డి:—అధ్యక్షా, గౌరవసభ్యులు 22-8-83 న విజ్ఞాపన పత్రం నాకు యిచ్చినట్లు చెప్పారు కాని దాని విషయం నాకు జ్ఞాపకం లేదు. ఎసంబ్లీకి వస్తూ పోతూ ఉన్నపుడు ఆ విజ్ఞాపన పత్రము యిచ్చి ఉండవచ్చును. అయినప్పటికీ ఆ విజ్ఞాపన పత్రాన్ని పరిశీలన చేస్తాను. ఈ వినుకొండ బ్యాంకు ప్రెసిడెంటు యిర్రెగ్యులారిటీసు చేసినట్లు తెలిసింది. గతములో 25—3—1983న అంచే 4, 5 మాసాల క్రితం యీ యిర్రెగ్యులారిటీసు వారు చేసినట్లు కొంతమంది విజ్ఞాపనలు కేంద్ర సహకార బ్యాంకు వారికి వచ్చాయి. వెంటనే అక్కడ ఉన్న సహాయ ప్రాంతీయ మేనేజరును పంపి విచారణచేయడం జరిగింది. ఆ విచారణలో తేలింది ఏమిటంటే ఒక సెంటు భూమి ఖరీదు 4,000 రూపాయలకు కొని ఆ విధంగా 80,000 రూపాయలు సహకార బ్యాంకు భవన నిర్మాణానికి భూమిని ప్రెసిడెంటు కొన్నట్లు తెలింది. కాని వాస్తవంగా అక్కడ సెంటు భూమి 1,000 రూపాయలు మాత్రమే ఉండి అదనంగా సెంటుకు 3,000 రూపాయలు ఎక్కువ ధరకు భూమిని కొనడం జరిగింది. ఆ విధంగా డబ్బు దుర్వినియోగం జరిగింది. బ్యాంకు భవనం కొరకు 69,000 రూపాయలు ఫండు ఉన్నపుడు 80,000 రూపాయలు పెట్టి భూమిని కొన్నారు. అంతే కాకుండా రిజిష్ట్రారు, మేనేజింగు డైరెక్టరు అనుమతి లేకుండా ఆ భూమిని కొన్నారు. అక్కడ గోపీచంద్ అనే సూపర్ వైజరును ప్రొమోట్ చేయడం జరిగింది. ఆ విషయంలో కేంద్ర బ్యాంకునుంచి ఎన్నోసార్లు ఉత్తర్సుపోయినా వాటిని ఖాతరు చేయకుండా ఆ సూపర్ వైజర్లకు ప్రొమోషన్ యివ్వడం, పెంచిన జీతం యిస్తూ ఉండడం జరిగింది. తరువాత డి.ఆర్.డి.ఏ. నుంచి యిచ్చిన లోన్సు 33 ఎద్దుల జతలు, కొన్ని గొర్రెలు, కొన్ని ఎడ్లబండ్లకు లోనులలో కూడా లక్షల రూపాయలు అక్రమంగా యివ్వడం జరిగింది. అప్రోజిషనువారు పెట్టుకున్న లోను అప్లికేషన్సు రిజెక్టుచేయడం జరిగింది. వీటన్నింటిమీద కూడా సెక్షన్ 51 క్రింద ఎంక్వయిరీ చేయవలసిందిగాను తగిన చర్యలు తీసుకోవలసిందిగాను అధికారుల్ను ఆదేశించడం జరిగింది.

శ్రీ జి. మల్లేష్:—ఈ వినుకొండ కోఆపరేటివ్ బ్యాంకు ప్రెసిడెంటుగా ఉన్న వ్యక్తి ఎపుడు అధికారంలోకి వచ్చాడు. ఆయన ఎన్ని లక్షల రూపాయలు కాజేసాడు? ఆయన కొన్ని లక్షల రూపాయలు కాజేసినట్లు ప్రభుత్వ దృష్టికి కొన్ని మాసాలా క్రితము వచ్చినా ఆయనమీద ప్రభుత్వం యింతవరకూ ఎందుకు చర్యలు తీసుకోలేదు?

శ్రీ కె. జానారెడ్డి:—ఎంత డబ్బు దుర్వినియోగం జరిగిందో తెలుసుకోవడానికి సెక్షన్ 51 క్రింద ఎంక్వయిరీ చేయమని అధికారులను 3 మాసముల క్రితము చెప్పడం జరిగింది. ప్రయిమా ఫైసీ కేసు ఉంచే ఎంక్వయిరీ జరిగిన తరువాత తగిన చర్యలు తీసుకోబడుతాయి. ఇప్పుడు సెక్షన్ 51 క్రింద ఎంక్వయిరీ వేసిన మాచారాన్ని వివరంగా సేకరించడం జరుగుతుంది. దీనిలో భాధ్యులైన

అధికారులు, అనధికారులు ఏవరైతే ఉన్నారో వారిమీద వెంటనే చార్జి ఉపయోగించడం జరుగుతుంది. గోపీచంద్ అని ఇంకా కొందరు కుమ్మక్కయిన వారున్నారు. ఇప్పటికే ఒకరిద్దరిని ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. విచారణ వెంటనే జరుగుతుంది.

(శ్రీ జి. మల్లేష్:—ఇప్పటికే కొన్న భూమి తాలూకు మిగతా డబ్బును ప్రభుత్వం వసూలు చేస్తుందా?

మిస్టర్ స్పీకర్:—చెప్పారు కదా? 61 ఎంక్వయిరీ వేస్తామన్నారు.

(శ్రీ కె జానారెడ్డి:—కొన్న మాట వాస్తవమే. దుర్వినియోగం జరిగింది. ఎవరిమీద విధించాలో విధించి, వసూలు చేయడం, ప్రాసిక్యూషన్ చేయించడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్:— కాల్ అటెన్షన్ మోషన్(1)రేపటికి వాయిదా వేయబడింది. ఇప్పుడు(2) మునిసిపల్ శాఖా మంత్రి.

(శ్రీ కె. పి. రెడ్డయ్య:—పాయింట్ ఆఫ్ ఆర్డర్. నేను 18వ తారీకున నోటీసు ఇస్తే ఇంతవరకూ అది ఆక్సెప్ట్ చేశారో, రిజెక్టుచేశారో నాకు ఇంటిమేట్ చేయలేదు. ఎందుకు? తరువాత ఇచ్చిన వారివి ఆక్సెప్టు చేశారు. అధికార పార్టీవే చేస్తారా?

మిస్టర్ స్పీకర్:—ఒక ఆర్డర్ ప్రకారంగా చేయడం జరుగుతుంది. ఎవరు ముందు ఇస్తే వారి పేరు వేస్తారు. తరువాత ఇచ్చిన వారివి మొదటి పేరు తరువాత చేర్చడం జరుగుతుంది. ఈ కాల్ అటెన్షన్‌కు జయప్రకాష్, వసంత నాగేశ్వరరావు, సంతోషరెడ్డి, సమ్మయ్య గార్లు ఉన్నారు.

(శ్రీ కె. పి. రెడ్డయ్య:—మిమ్ములను తప్పు పట్టడం లేదు. నేను 18 తారీఖున ఇస్తే, నాకేమీ ఇంటిమేషన్ లేదు. తరువాత ఇచ్చిన వారివి ఆక్సెప్టు చేశారు. దయచేసి సరిగ్గా ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:—ఎవరివైన ఆక్సెప్టు చేయడం జరుగుతుంది.

Calling Attention Matters

re: Overflow of Drainage Water in the Twin cities of Hyderabad and Secunderabad

Minister for Law, Municipalties (Sri Y. Ramakrishnudu):—

Sir, In Twin Cities of Hyderabad and Secunderabad there are two drainage systems;—

(1) Under ground drainage system:

(2) Storm Water Drainage system.

The Storm Water draineage system is being extended as and when required according to the stagnation of water due to rains.

The Sewerage system for the twin cities was taken up and commissioned in the year 1931 to cover a population of 4.5 lakhs. The population has gone up and now as per 1981 census it is about 25 lakhs and because of this the existing system is over loaded and causing overflow into strets. The Municipal Corporation of Hyderabad has formulated a comprehesive sewaraee scheme for an ultimate population of 40 lafihs expected in the year 2011 at a cost of Rs. 75 crores in three phases.

3. The 1st phasu costing Rs. 24.30 crores has a ready been sanctioned by the Government. Tenders for some of the items of Stage- have been called for and are under consideration of the Government.

4. Almost all sewar lines are oveiloaded. Overflowing of sewer lines can be controlled properly only by implementing the remodelling scheme. However, action is being taken by the Munisipal Corporation of Hyderaqad authorities to control the overflow to the maximum possible extent by the following methods:—

(1) Extension of Sewer lines wherever practicable:

(2) Removal of chokages in the sewer lines with the aid of maintenance gangs, sewer cleaning machines and rodding machines etc.

شری سلطان صلاح الدین اویسی - جناب اسپیکر صاحب یہاں سوال ہمارا یہ ہے ہے کہ سارےشہر میں ڈرینیج سے پانی بہہ رہا ہے۔ ہم کو آپ سے جو جواب دیا ہے اس سے ایسا معلوم ہورہا ہے کہ آپ آپ جنرل نالیج کا امتحان لے رہے ہیں آپ سے میں نے صرف ایک سوال کررہا ہوں کہ ڈرنیجنوں کے اندر سے پانی بہہ رہا ہےاس کے لۓ آپ نے کیا انتظام کررہے ہیں پوری سڑکوں کے ڈرینجنوں سے پانی بہہ رہا ہے جسکی وجہ پوری سڑکین خراب ہوچکی ہیں لوگ بیماریوں میں مبتلا ہوگے ہیں پورے سٹی کے اندر فلو اور ہیضہ پھیل گیا ہے دوسرے یہ کہ فینانس بھی ایوان میں موجود ہیں بلدیہ کے افیسر بولتے ہیں کہ ہمارے پاس کوئی پیسہ نہیں ہے آپ اسمبلی میں ہمارا نام لیکر کہہ سکتے ہیں اور اخباروں میں دے سکتے ہیں کہ ہمارے پاس کوئی پیسہ نہیں ہے گورنمنٹ کی غلط پالیسوں کی وجہ سے یہ سب ہورہا ہے۔ سڑکوں کو چوڑا کرنے کا اعلان کرتے ہیں لیکن پیسہ نہیں دیتے پورا بلدیہ کا پیسہ خرچ ہوگیا شہر میں لوگ بیماریوں سے مررہے ہیں جابجا پانی ٹھیرا ہ

ے اس کیلئے کوئی انتظام نہیں کیا گیا - اور بلدیہ کے لئے پیسہ بھی نہیں دیا گیا - مگر اب نہیں چلیگاسٹی میں ایجیٹیشن شروع ہوگا عوام کب تک برداشت کرینگے وہ آپ کو ٹکس دیتے ہیں لیکن ان کے لئے کوئی سہولت کا انتظام نہیں ہے پانی سڑکوں پر سے بہہ رہا ہے - جب کبھی طوفان آتا ہے تو (Plane اور Helicopter) میں بیٹھ کر دیکھ لیتے ہیں آندھرا پردیش میں سب سے زیادہ ٹکس شہر حیدرآباد سے وصول ہوتا ہے - لیکن اس کے لئے کوئی انتظام نہیں کیا جاتا آپ دیکھینگے کہ وہاں سڑکوں پر ایک ایک فٹ گڑے ہیں بلدیہ کے آفیسر کہتے ہیں کہ پیسہ نہیں ہے - لیکن جو پیسہ خرچ ہورہا ہے وہ اسمبلی کے پاس کے سامنے روڈس بنانے کے لئے - کیا عوام سکریٹریٹ اور اسمبلی کے پاس رہتے ہیں اخیر کیا کہیں ہماری طرف کچھ نہیں ہورہا ہے لیکن دوسری طرف سب کچھ ہورہا ہے - یہاں کے لوگ پریشان حال ہے - ہمیں ایسا معلوم ہوتا ہے کہ شہر حیدرآباد سے جنگل اچھا ہے - جنگلوں میں اچھے سڑک بنے ہوئے ہیں لیکن سٹی کے اندر کچھ نہیں ہے جب لوگ اپنے کاروں میں جاتے ہیں تو ان لوگوں کی کارین خراب ہوجاتی ہیں یا روک جاتی ہیں اسلئے کہ سڑکوں پر جگہ جگہ گڑھے ہوگئے ہیں -

(శ్రీ వై రామకృష్ణుడు :—డ్రైనేజి సిస్టంకు సంబంధించి చాలా రోజులుగా ప్రపోజల్సు ఉన్నాయి. ఇప్పుడున్నది పాతది కనుక క్రొత్తది ఏర్పాటు చేయాలని 75 కోట్ల వ్యయంతో ఒక ఎస్టిమేటు వేసారు. ఫస్ట్ ప్రేజి చెండర్లు పిలవడం జరిగింది. రేట్సు కూడా శాంక్షన్ చేసారు. కొన్ని ఆబ్జక్షన్స్ వల్ల చెండర్లు ఆగాయి. ఎస్ ఎస్ ఐ యూనిట్లు పైపుస్ supply వారికి ఇవ్వాలని అడగడం జరిగింది. మొన్ననే ప్రతిపక్ష నాయకులతో సమావేశం జరిపాము. చర్య తీసుకునే సందర్భంలో ఎస్ ఎస్ ఐ యూనిట్లు వారు కోర్టుకు వెళ్లడం జరిగింది. ఆ విషయం కోర్టులో ఉండగా ఇక్కడ చర్చించడం సమంజసం కాదని మనవిచేస్తున్నాను. చెంపరరీగా సివరేజి సిస్టం, డ్రైనేజి సిస్టం బాగుపడాలనే ఉద్దేశ్యంతో—రెండు కార్యక్రమాలను మునిసిపల్ కార్పొరేషన్ చేపట్టడం జరిగింది.

شری سلطان صلاح الدین اویسی - یہ جو ایمرجینسی اسکواڈ دیئے ہیں اسکے ساتھ پیسہ بھی دیجئے تاکہ ڈرینیج کی صفائی ہوسکے -

(శ్రీ వై. రామకృష్ణుడు :—ఎమర్జెన్సీ స్క్వాడ్స్ కూడా పెట్టడం జరిగిందని మనవిచేస్తున్నాను.

Sri A. Madan Mohan:—Sir, of course I am not a signatory of this but since he has said all the Opposition Leaders were invited about the dispute of a particular tender which was submitted by both S.S.I., and other Units, I have to inform you that I [illegible] I do not know to whom he was referring.

Mr, Speaker:—Sir, K. Rosaiah might have come.

మత్స్య పారిశ్రామికులు వాళ్ళకి ఉన్నటువంటి సహజ వనరు బయటకు పొక్కొని రావాలంటే రహదారి సౌకర్యాలు లేనటువంటి దురదృష్టకరమైనటువంటి పరిస్థితిలో ఉంటే ఆ కోస్టల్‌లో నదీతీరాన్ని ఉన్నటువంటి రోడ్డును యెందుకు బాగు చేయరు? కనుక వీటన్నిటికి అధిక ప్రాధాన్యం యివ్వకపోతే యీ రాష్ట్రం అభివృద్ధి కాదు. ఈ గెస్ట్ హవుస్‌ల మీద, బంగళాల మీద పెట్టే ఖర్చును తగ్గిస్తే కాని జిల్లా పరిషత్తులలో, పంచాయితీ సమితులలో యెక్కువగా రోడ్లను వేయడానికి సాధ్యం కావడం లేదు. కల్వర్ట్స్, బ్రిడ్జిలు, అంతర్రాష్ట్ర రోడ్లు — వీటన్నింటిని పెంచి మన రాష్ట్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడానికి మంత్రిగారు కృషి చేయాలి. మా రవాణాశాఖామాత్యులు సత్యనారాయణ గారికి మనవి చేస్తున్నాను. మనకు ఒకరోజునే బంగారు బాతును కోసుకుంటే బంగారు గ్రుడ్లు అన్నీ ఒకేసారి వస్తాయనే ఆశ వద్దు. మనకు ఉన్నటువంటి పరిస్థితి భారతదేశంలో అలా రవాణా సౌకర్యం కలిగివటువంటి యిక్కడ పంచి లారీ ఓనర్స్, ట్రక్ ఆపరేటర్స్ ఉంటే మీరు చాసెస్ మీదుగా విపరీతంగా సేల్స్ టాక్స్ పెంచారు. నిరుడు యీ చాసెస్ ఆధ్ర దేశంలో అమ్ముడు పోయాయి, యీ సంవత్సరం యెన్ని అమ్ముడు పోయినాయి అనే ఆలోచన కూడా లేదు. మీరు ఒకేసారి కోట్ల రూపాయలు సంపాదించి రవాణా శాఖను పైకి తీసుకురావాలని ఆలోచన చేశారు. ప్రభుత్వం సేల్స్ చెక్స్ పెంచారు. బెజవాడ నుంచి, గుంటూరు నుంచి పాండుచేరికి పోయి అక్కడ పుదుచ్చేరీలో వివరీతంగా చాసెస్‌లు కొనుక్కుంటూ ఉంటే, నిరుడు అమ్ముడు పోయిన చాసెస్‌లు సగం కూడా, మీకు సేల్స్‌చెక్స్ ద్వారా వచ్చేటట్టువంటి దానిలో రాకుండా మన ఖజానా మూతపడే ప్రమాదం మీరు ఆలోచించాలి ఎప్పటికప్పుడు మన డొంకఫాల్స్ యెన్నో కనపడుతున్నాయి కనుక పెంచిన సేల్స్ చెక్స్ యేదయితే ఉందో దానిని ఉపసంహరించుకోకపోతే మన రాష్ట్రంలో ఒక లారీ కూడా కొనుక్కోలేరు. ప్రక్కన ఉన్నటువంటి పాండిచేరీలోనో మదాసులోనో, బెంగుళూరులోనో లేక ఒరిస్సాలోనో లారీలు కొనుక్కొని యిక్కడ బాడీ బిల్డింగ్‌లు కట్టుకొని లారీలు తిప్పుకొనే తీవ్రమైన పరిస్థితి ఉంది. అంతే కాదు ప్రతి లారీ వారు తెలుగుదేశం జుడా పెట్టుకొని ఆంధ్రదేశంలో తిరిగితే వారి మీద మనము చూపిన ఆవరణ యేమిటి? ఈనాడు ఉన్న పరిస్థితి యేమిటి? ఈనాడు వారు చెక్స్‌లు కట్టుకోలేకపోతున్నారు. మొదట ఒక వారం, పది రోజులు రవాణాశాఖలో బ్లాక్ ఇన్సిపెక్టర్ దగ్గర నుంచి ఆర్.టి.ఓ. జాయింట్ కమీషనర్ దాకా ఉన్నటువంటి అనినీతి అంతమొందిన తర్వాత పరిస్థితి యేమిటి? జి.కె రాపును పట్టుకున్నంత మాత్రాన పరిష్కారం కాదేదు. మూడు నెలలు నోడ్డితే లంచం యివ్వకపోదో యీ నాడు దానికి వడ్డితో సహా ఆ లంచాలు తీసుకుంటున్నారని. చెబితే తప్పు లేదు. ఈనాడు ప్రభుత్వం పై పల్యాం చెందిందని అవడం లేదు. అక్కడ ఉన్న అవినీతికరమైన అధికారులను, చెక్ పోస్టులలో ఉన్నటువంటి అవినీతికర అధికారులను. అట్లాగే ఆర్.టి.ఓ ఆఫీసులో ఉన్నవాళ్ళు, బ్లాక్ ఇన్సిపెక్టర్లు పైన కఠినమైన చర్యలు యెందుకు తీసుకోరు? రూ. 62 కోట్లు ఆదాయం

యేమిటి ? రూ.162 కోట్లు ఆదాయం ఆంధ్రదేశానికి వస్తుంది. సకాలమైన పటిష్టమైన చర్య తీసుకోకపోతే అది సాధ్యం కాదు. ఇది వెర్రి వాని రాజ్యం లాగా మార్చడానికి వీలులేదు. ఈనాడు మనపైన ఆరున్నర కోట్ల మందిప్రజానీకం అమితమైన ఆశలు పెట్టుకొని ఉన్నటువంటి పరిస్థితులలో ఈనాడు రవాణాశాఖలో ఉన్నటువంటి అసిస్టెంట్ మోటారు వెహికిల్ ఇన్స్పెక్టరుకు కూడా చెప్పాలంటే అది అశీలం కదెమో కాని ఒక పెద్ద యిల్లు, చిన్న యిల్లు రెండు ఉన్నాయి. వారి దిగువన ఉన్న జవాబ్ధ పరిస్థితి కూడా విచారీతమయిన పరిస్థితిలో ఉంది. దీనిని అవపుచేయలేకపోతే అది సాధ్యం కాదు. ఈనాడు మనకీర్తి ప్రతిష్టలను కాపాడవలసిన అగత్యం ఉంది, కనుక నేను సూచనలు చేస్తున్నాను ఈ పరిస్థితులలో టూక్టర్ యజమానులకు ఉన్నటువంటి యిబ్బందిని తొలగించండి. అదేవిధంగా యీ నాడు లారీ యజమానులకు కూడా ఉంది. ఇంకొక శోచనీయమైన విషయం ఉంది. విజయవాడ నుంచి హైదరాబాదుకు లేకపోతే అనంతపురం నుంచి హైదరాబాదుకు, కాకినాడ నుంచి హైదరాబాదుకు వివిధ ప్రాంతాల నుంచి యీ రాష్ట్రానికి వెళ్ళలో ఆర్గనైజేషన్ ప్రయివేటు యజమానులతో నడుస్తూ ఉంది దీనిమీద యేమి అవపు తీసుకుంటారు ? ఒక ముఖ్యమంత్రిగారి నిజాయితీతో సమస్య పరిష్కారం అవుతుందా? ఆలోచించండి. ఈ క్రింది స్థాయిలో అనినీతిని అరికట్టకపోతే ఆర్.టి.సికి నష్టాలు తప్పకుండా వస్తాయి. కనుక ప్రభుత్వం పటిష్టంగా నిఘా విభాగాన్ని పెంచకపోతే సాధ్యం కాదు. ఇందాక నవరసింహారెడ్డిగారు ఎ.పి.యస్.ఆర్.టి.సి.ని గురించి మాట్లాడినప్పుడు వారి యొక్క భావాలతో కొంత వ్యతిరేకిస్తున్నాను. ఎందుచేతనంటే ఎ.పి.ఎస్. ఆర్.టి.సి.లో నేను 8 సంవత్సరములు గౌరవనియ సభ్యునిగా ఉన్నాను, అందులో 1977 నుంచి యీ నాటివరకు నిర్మాణాత్మక గంట యేమి జరుగుతున్నదో తెలుసుకోవాలనే ఆసక్తి, అది నా ఆర్గనైజేషన్‌గా ఫీల్ అవుతూ ఉంటాను. ఈ నాడు దానిమీద ఖర్చు పెరిగిందని నవరసింహారెడ్డిగారు అన్నారు. అది తప్పు. 1980-81 లో జరిగినటువంటి వేజ్ రివిజన్స్ అన్నీ తర్వాత వచ్చిన సంవత్సరాలలో పెట్టడంవల్ల అది పెరిగింది కాని యాక్చువల్‌గా విధి నిర్వహణలో ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.ని నేను సగర్వంగా చెబుతున్నాను. పి.ఎస్. రామమోహన్ రావుగారు జనరల్ మేనేజర్‌గా వచ్చిన తర్వాత ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. బ్రహ్మాండంగా పని చేస్తున్నదని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను. దానిలో 1981-82 లో ఉన్నటువంటి రూ. 97 కోట్ల నష్టాన్ని, యీ సంవత్సరానికి రూ. 10 కోట్ల వరకు తగ్గించిన విషయం నవరసింహారెడ్డిగారికి యీ పుస్తకంలో కనపడలేదా అని అడుగుతున్నాను. మోటారు అండ్ ఇంజిన్ దానిలో చదివిన దానిలో దీని నైపుణ్యత, హైర్ల వినియోగం కాని, పెట్రోలు వాడకంలోకాని, హైర్ల యటిలైజేషన్‌లో కాని యీ నాడు మన ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.కి గోల్డ్ మెడల్ వచ్చింది అయితే మనము చేసిన సూచనలు చాలా ఉన్నాయి. 8,600 బస్సులతో 48,000 కార్మికులు ఉన్నటువంటి ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. లో ఎన్నో సమస్యలు ఉంటాయి, దీనిని గురించి యితరులకు తెలియదని కాదు, కాని

నాకు యెక్కువగానే తెలుసు. ఇంత విశాలమైన కార్పొరేషన్‌లో లోపాలు ఉంటే ఉండవచ్చును. ఈనాడు ఉన్నటువంటి మేనేజ్ మెంటు చాలా సక్రమంగా వ్యవహరిస్తున్నది ఇందాక బ్రెజిల్ గురించి వారు మాట్లాడినారు. బహుశ సమరసింహారెడ్డిగారికి బ్రెజిల్ ఖర్చు మన ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. పెట్టుకోలేదు అన్న విషయం తెలియదు యేమో అనుకుంటాను. మొత్తం ఆల్ ఇండియా గవర్నమెంటు షిప్పింగ్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ మొత్తం యింటర్ నేషనల్ అక్కడ జరుగుతున్నటువంటి రోడ్ ట్రాన్స్‌పోర్టు అథారిటీస్ కాన్ఫరెన్సుకు లీడర్ ఆఫ్ ది టీమ్‌గా పి. ఎస్. రామమోహన్‌రావుగారు వెళ్ళినారు కాని యిండివిడ్యువల్‌గా వెళ్ళలేదు. దీని ఖర్చు సెంట్రల్ గవర్నమెంటు భరించింది. ఎందుచేతనంటే నాకు ఆర్.టి.సి. లో విషయం తెలుసు. వారు జె.జె.ఎమ్. పోస్టులు గురించి యేమిటని వారు ఆందోళనగా ఉన్నారు. మేము 1977 లో ఉండగా జె.జె.ఎమ్. పోస్టులు క్రియేట్ చేసినాము కాని యిప్పుడు క్రియేట్ చేసింది కాదు. అనాడు జె.జె.ఎమ్‌లు కీర్తిశేషులు అనంతగారు, శేషగిరిరావు, బాజీగారు వీరు ముగ్గురు జె.జె.ఎమ్.లు అనే విషయం సమరసింహారెడ్డిగారు తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఈనాడు క్రొత్తగా వచ్చింది కాదు. నేను యిటీవలనే ఆర్.టి.సి. విభజన గురించి ప్రశ్న వేసినప్పుడు.....

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి :— అధ్యక్షా, వసంత నాగేశ్వరరావు గారు యే సంవత్సరం నుంచి యే సంవత్సరం వరకు మెంబరుగా ఉన్నారో, తర్వాత యిప్పుడున్నటువంటి వారికి ఆయనకు ఉన్నటువంటి అవినాభావ సంబంధం యేమి ఉందో నాకు అయితే తెలియదు ఆయన యెందుకు అంత డిఫెండ్ చేయడానికి, యిప్పుడు సభ్యుడుగా ఉండి తెలుసునని చెబితే కొంత అర్థం ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఇప్పుడు వారు సభ్యుడుగా ఉన్నా, అప్పటి రికార్డులో యేమి ఉంటాయో వారికి తెలుసు ఉంటుంది కదా. మీరు అడిగిన దానికి వారు రిప్లయి యిచ్చినారు.

శ్రీ డి.కె సమరసింహారెడ్డి :—తమరు వినండి. అప్పుడు సభ్యుడుగా ఉన్న వానికి యీ సంగతి అంతా తెలుసునునుకుంటే నేను కూడా గడచిన శాసన సభ లోపల సభ్యుడుగా ఉన్నాను కాబట్టి అప్పటి నుంచి యేమి ఉందో నాకు తెలుసు కాని ఆయనకు తెలియదు. మరి ఆయనకు ఆ కాన్ఫిడెన్షియల్ డాక్యుమెంట్స్ అక్కడ ఉన్నటువంటి విషయాలు చూడటానికి రామమోహనరావు గారు చూడనీకుండా ఉంటే నాకు తెలియదు. దానిని బట్టి వారి ఆర్గ్యుమెంటు మీద ఉన్న క్రెడిబిలిటీ యేమో .....

(యింటరప్షన్)

Mr. Deputy Speaker:—The Minister is noting down.

శ్రీ వి. నాగేశ్వరరావు :— ఈ జె.జె.ఎం. పోస్టులు నేను శ్రీ జి.ఎం. ప్రభాకరరావు, నర్సింగరావు కమిటీలో కూర్చుని సెలక్ట్ చేసినామని [illegible]

చేస్తున్నాను. ఇవి యీనాడు క్రియేట్ అయినవి కావు. కావాలంటే 1977 లో రికార్డులు చూడండి. ఈ జె.జె.ఎం. పోస్టులు మేము సభ్యులుగా ఉన్నప్పుడే క్రియేట్ చేసినవే కాని యీనాడు నూతన ప్రభుత్వం కాని యీ వ్యవస్థ కాని క్రియేట్ చేయలేదని స్పష్టంగా చెబుతున్నాను.

(Interruptions)

Mr. Deputy Speaker:—The Hon'ble Minister is taking note of all the points and there need not be any emotions. The Minister will give reply to all the members.

శ్రీ వి. నాగేశ్వరరావు :— ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.లో గత పది సంవత్సరములుగా వస్తున్న నష్టాన్ని యీనాడు రూ.27 కోట్లు నుంచి రూ.10 కోట్లుకు తగ్గించినారు.

12-10 p.m.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— నేను స్పెసిఫిక్‌గా రెండు ప్రశ్నలు అడుగుతున్నాను. ఇపుడు వసంత నాగేశ్వరరావు గారు ఆర్.టి.సి. లో సభ్యుడుగా ఉన్నప్పుడు యీ జాయింటు జనరల్ మేనేజరు పోస్టులు ఉండేవని వారు అంటున్నారు. కాని నాకు తెలిసినంతవరకూ యీ పోస్టులు శాంక్షన్ విషయం వచ్చింది ఏప్రిల్ మాసములో, శాంక్షను చేయడము జూలై మాసములో, అందువల్ల యిక్కడ సభ్యులు అసత్యం చెబుతున్నారని చెబుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు:—జాయింటు జనరల్ మేనేజరు పోస్టులు అనాడు 1977 సంవత్సరంలో క్రియేటే కాలేదని. అనాడు వారు లేరని అని సమరసింహారెడ్డిగారు రుజువు చేస్తే నేను శాసనసభకు రాజీనామా చేస్తాను అనాడు ఆర్.టి.సి.లో సభ్యుడుగా ఉన్నపుడు జాయింటు జనరల్ మేనేజర్సు ఉండేవారు. ఇవి కొత్త పోస్టులు కావని చెబుతున్నాను. అయితే ఆ జాయింటు జనరల్ మేనేజర్సుగా ఉండేవారు యిపుడు లేరు, ఒకరు స్వర్గస్థులైనారు ఒకాయన రిటైర్ అయినారు, ఒకాయన ఆల్విన్ కంపెనీకి వెళ్ళారు. కాబట్టి ఆ పోస్టులు తరువాత ఫిల్ చేయబడలేదు తప్పితే అని కొత్తగా క్రియేట్ అయినవి కావు. తరువాత మొత్తం ఆర్.టి.సి. గురించి విమర్శించవలసి వచ్చిందంటే దానికి అనేక సమస్యలు ఉన్నాయి. తరువాత ప్రయాణికులకు రక్షణ కల్పించడంలో ఆర్.టి.సి.ని లాభంగా నడపడంలో ఆఫీసర్లు కూడా బాధ్యత వహించాలి. ఎందుకంటే ఒక రూటు మీద ఆర్.టి.సి. బస్సులు, ప్రయివేటు బస్సులు నడుస్తుంటే ఆర్.టి.సి.కి నష్టం వస్తుంది. ఆర్.టి.సి.కి నష్టం రాకుండా చేయాలంటే యీ ఓవర్‌లాపింగ్ తొలగించాలి. ఆ రూట్సులో ఎవరినో ఒకరిని ఉంచాలి. ఈ ఆర్.టి.సి.ని బాగు చేయాలంటే దానిమీద మంచి నిఘా అవసరం. తరువాత యీ 3 కి.మీ. 5 కి.మీ. ఉన్న రూట్సులో యీ ఆర్.టి.సి. బస్సులు వెయ్యబోకండి. పెద్ద రూట్సులో పల్లెకేషన్ అయినవాటికి జాడియం చేయడానికి మంత్రిగారు ఏమి చేసారు? వాటి విషయంలో పాయరింగ్ కాకుండా కాంగ్రెసు ప్రభుత్వంవారు గత 5 సంవత్సరాలుగా బల్లక్రింద చేతులు పెడుతూ జాప్యం చేసినపుడు ప్రయివేటు యజమానులను కాపాడడానికి అ

ఈ ప్రభుత్వం ప్రయత్నం చేసినపుడు యీ ఆర్.టి.సి.కి చేటు వచ్చిందని మనవి చేస్తున్నాను. అప్పుడు నలుగురు ముఖ్యమంత్రులు, 6 గురు ట్రాన్స్‌పోర్టు మినిష్టర్లు మారినా యీ 100 రూట్లు పబ్లికేషన్ చేసిన వాటిని ఒక రూటులో కూడా ఒక గంట కూర్చొని హియరింగ్ జరిపించలేకపోయారు. ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే కడప, విజయవాడలలో మూడు రోజులలో హియరింగ్ జరిపించిందని సగర్వంగా చెబుతున్నాను. కాబట్టి ఆర్.టి.సి ఉన్న చోట ప్రయివేటు యజమానులను పర్మిషన్ యిచ్చే డ్యూయల్ సిస్టమ్‌కు రద్దు చెప్పాలి. విధంగా యీ ఆర్ టి.సి.కి ప్రయివేటు బస్సు యజమానులకు గల ఇంటర్ రైవలరీస్‌ను తీసివేయండి. ఆర్.టి.సి.ని డెవలప్ చేయడానికి డెవలప్‌మెంటు కమిటీలు వేసి, నిధులు కూడా వేసి రవాణా సౌకర్యాలు ఎక్కువ చేయాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎం. కిషన్‌రావు :—ఈ ఆర్.టి.సి.పైన ఒక పాలసీ విధానం మా ప్రభుత్వానికి సూచించదలచుకున్నాను. ఇపుడు ఆర్ టి సి వ్యవస్థ ఎట్లాగున్న దంటే ఎవరైనా ప్రయాణీకుడు బస్సు ఎక్కిన తరువాత తాను సరిగా యింటికి పోతానో లేదో అనే భయంతో బస్సు ఎక్కుతున్న పరిస్థితి ఉన్నది. రెండవది యీ ఆర్. టి.సి. బస్సులలో వసూలు చేస్తున్న డబ్బు ఎంత వసూలు చేస్తున్నారో ఆ వసూలు చేసిన డబ్బు ప్రభుత్వానికి చెందుతున్నదా లేదా అనేది ప్రజలలో అపనమ్మకం ఉంది. ఈ రెంటినీ ఆలోచించి ఒక విధానం ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఈ ఆర్. టి. సి. విషయంలో మాట్లాడవలసినపుడు అమెరికాలో నాకు జరిగిన అనుభవం గుర్తుకు వస్తున్నది. అమెరికాలో గ్రేహౌండ్ బస్సు కంపెనీ ఉంది. నేను చికాగోనుంచి న్యూయార్కు పోవాలని ఫోన్ చేసిన తరువాత రిసీప్షనిస్టును బస్సు టైము ఎప్పుడో అడిగినప్పుడు ఆమె ఎప్పుడు వచ్చినా బస్సు ఉంటుందని చెప్పినది. నేను మధ్యాహ్నం 3—30 నుంచి 3—45 నిముషాల మధ్యకాలంలో అంటే 3—35 నిముషాలకు బస్సుకోసం వెళ్ళినపుడు ఆ రిసిప్షనిస్టును బస్సుకోసం అడిగినప్పుడు మీరు ఒక కప్పు కాఫీ తీసుకోండి యీ లోపల బస్సు వస్తుందని చెప్పి నిముషములో బస్సు తెప్పించడం జరిగింది. మేము ప్రయాణం చేయవలసిన వారము యిద్దరము మాత్రమే మిగిలేము. అయినా రిసిప్షన్ నుంచి న్యూయార్కు వరకూ గల బస్సు స్టాఫ్‌కు ఫోను చేసి బస్సులో యిద్దరే ప్యాసింజర్లను ఏర్పాటు చేసుకోవలసిందని కంప్యూటర్ ద్వారా తెలిపింది. ఆ విధంగా అమెరికాలోని బస్సు కంపెనీలు నడుస్తున్నవి. కాని మన ఆర్. టి. సి. సంస్థ ఏర్పాటు చేసిన బస్సుల కోసం గంటల తరబడి నిలబడి అడిగితే బస్సుకోసం నిలబడితే నిలబడు లేకపోతే చప్పుడు చేయక కూర్చో అంటారు. ఇది విచారించవలసిన విషయం. ఈ విధంగా ప్రజలు అడిగిన వెంటనే బస్సు లేకపోయినా ఉన్నా బస్సులు సక్రమంగా నడిపించేలా చేయాలి. ఈ ప్రయాణీకులు సమయానికి వారి యింటికి చేరేలా చేయాలి.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— గౌరవ సభ్యులు అమెరికాలో తమ అనుభవం యిక్కడ ఎందుకు ఉదాహరణగా చెప్పారు?

శ్రీ ఎం. కిషన్ రావు:— అంటే అమెరికాలో లాగా యిక్కడ బస్సులను డీనేషనలైజ్ చేయమని చెప్పడం నా ఉద్దేశ్యంకాదు. నేను కాపిటలిస్టునని, బూర్జువా సాంప్రదాయాలు కలవాడని అనుకోకపోతే నేను ప్రజాస్వామ్యంలో ప్రజల సంక్షేమము గురించి యీ ఇష్యూల గురించి ఉండే దురభిప్రాయాలకు పోకుండా ప్రజలకు మేలు చేస్తే మంచిదని చెబుతున్నాను. ఓపెన్‌గా అది నా అభిప్రాయం కాదు. అది నా ఇండివిడ్యువల్ ఒపీనియన్ మాత్రమే. ఇప్పుడు బస్సులోనే యూరినల్స్‌కు, లావరటరీస్‌కు వెళ్ళే విధంగానూ, అందులో టి. వి. సెట్స్ కూడా అమర్చబడే విధానాలు ఉన్నాయి. మనం అంతగా చేయలేకపోయినా ఆ ఆలోచనలు చేసే రోజు వచ్చిందని మనం చేస్తున్నాను. రెండవది యీ ఆర్.టి.సి. ఫండ్స్ వినియోగం విషయంలో యింతవరకూ ఏ అపకీర్తి గత 35 సంవత్సరాలనుంచి యీ కాంగ్రెసు ఐ గవర్నమెంటు తెచ్చిపెట్టిందో దానిని యీ తెలుగుదేశం ప్రభుత్వం కంటిన్యూ చేయకూడదు. ఈ బస్సులకు కావలసిన స్పేర్లు, డీసిల్ అయిల్, యితర పార్టులు ఎవరు బయట అమ్ముతున్నారో గుర్తించి, దానికి సంబంధించిన లీకేజ్‌లు ఎక్కడ ఉన్నాయో తెలుసుకోవడానికి సి.ఐ.బి. ద్వారా ఎంక్వయిరీ జరిపించి అందుకు బాధ్యులైన వారికి తగిన శిక్షలు విధించాలి. ప్రజల సంక్షేమం గురించి మనం పన్నులు వేసినపుడు ఆ డబ్బు సరైన విధంగా వినియోగించకపోతే అది చాలా బాధాకరంగా ఉంటుంది. తరువాత యీ రోడ్ల పరిస్థితిలో మన శ్రీనివాసులరెడ్డిగారు నిర్మాణాల, భవనాల శాఖను నిర్వహిస్తున్నప్పటి నుంచి కొంత మెరుగుగా ఉంది. ఈ రోడ్లమీద ప్రయాణం చేసిన యిక్కడ గౌరవసభ్యులు అందరూ కూడా అనుభవించి ఉంటారు. కాబట్టి ఆ పరిస్థితిని ఏ రకంగా బాగుచేయాలనేది చూడాలి. ప్రత్యేకంగా నేను వరంగల్ వెళ్ళేటప్పుడు, ఉప్పల అన్న రోడ్డు చూసాను. చాలా ఆధ్వాన్నంగా ఉంది. అదేరకంగా అనేక రోడ్లు ఉన్నాయి. ఈ రోడ్లను చక్కగా బాగు చేయాలనే విషయాన్ని ఆలోచించాలి. ఏ రకంగా సీజాయితితో, తపనతో చేయాలనే ఆలోచనా ధోరణి కనుక ప్రభుత్వానికి ఉంటే, ఉన్న డబ్బు సరిపోతుంది. చేయవచ్చును. దానికి ఉన్న లీకేజెస్‌ను పట్టుకుని చేయాలి. కనుక సరైన ధోరణిలో ఆలోచించి చేయాలని కోరుతున్నాను. మట్టి వేయకుండానే బిల్లు తీసుకునే మహానుభావులున్నారు. ఇవ్వన్ని జాగ్రత్తగా చూసుకుని ఈ రోడ్ల పరిస్థితిని మెరుగుపరచాలని కోరుతున్నాను.

శ్రీ కె. హనుమంతరావు (నూజివీడు) :— అధ్యక్షా, మన రాష్ట్ర ఆర్.టి.సి. విషయంలో చాలా మంది ప్రసంగించారు. మొదట మన దేశంలో ముఖ్యమైనదేమంటే పబ్లిక్ దానిని నేషనలైజ్ చేయమని అడగటం, తరువాత విమర్శించడం అందరకూ తెలిసినదే. అయినప్పటికి, ప్రజా సంక్షేమం దృష్ట్యా ఇది అవసరమైనది. ముఖ్యంగా ఈ ఆర్.టి.సి.కి రవాణారంగానికి రెండింటికి చాలా అవినాభావ సంబంధం ఉంది. దురదృష్టవశాత్తు ఈ రెండు శాఖలను ఇద్దరు మంత్రులు పంచుకోవడం వల్ల వీటి అవసరాలు ఒకరికొకరికి అర్థం కావడంలేదు. ఆర్.టి.సి కి ఎక్కువగా నష్టం వస్తోందంటే, కరప్టెడ్ ప్రాక్టీసెస్‌ను అవతలపెట్టి,

రహదారుల సౌకర్యాలు సరిగా లేనందువల్ల వాహనాలు దెబ్బ తింటున్నాయనేది అందరకూ తెలిసినదే ఆ విషయాన్ని పరిగణించకుండా, ఆర్.టి.సి.కి ఎక్కువ నష్టాలు వస్తున్నాయని విమర్శించడం మంచిదికాదు. గత 25 సంవత్సరాలుగా కంపేర్ చేసుకుని మాస్తే, పోయిన సంవత్సరం ఆర్.టి.సి. వారు చేసిన కొన్ని ముఖ్యమైన చర్యలవల్ల తక్కువ నష్టం రావడానికి కృషి చేసిన మాజేజిమెంటును అభినందించక తప్పదు. ప్రభుత్వం వారు సమర్పించిన డిమాండ్లలో చాలా అవకతవకలున్నాయి. ముఖ్యంగా రు. 7 కోట్ల 28 లక్షల రూపాయలను సిటీస్‌లో, హైదరాబాదు, సికింద్రాబాదులలో కన్‌సెషన్ రూపంగా ఇచ్చారు. ఇది ఇతర పట్టణాలకు కానీ, పల్లెలకు కానీ, ఇదే రకమైన కన్‌సెషను ఇవ్వలేదు. ఉద్యోగస్తులకు కానీ, వికలాంగులకు కానికన్‌సెషన్ ఇవ్వదలచుకుంటే పాక్షికంగా కాకుండా, రాష్ట్రం మొత్తం మీద ఇవ్వాలి. ఈ రు. 7 కోట్ల 28 లక్షల వల్ల ఆర్.టి.సి. మంత నష్టానికి గురి అయ్యే అవకాశం ఉంది. కనుక ప్రభుత్వం ఆదుకుని, ఈ కన్‌సెషను విషయంలో సబ్సిడీ రూపంలో ఆర్.టి.సి.కి సహాయం చేస్తే, ఇంత నష్టం రాదని నేను మనవి చేస్తున్నాను. ప్లానింగ్‌తో చూపిన డిపోల నిర్మాణం విషయాన్ని చూస్తే, మంత్రిగారి మీద చిన్న అభియోగం చేయకుండా ఉండలేక పోతున్నాను. విజయవాడ నుంచి విజయనగరం వరకూ అన్ని డిపోలు శాంక్షన్ చేశారో, రాయలసీమ, తెలంగాణాలకు ఎన్ని శాంక్షన్ చేశారో అనేది చూస్తే, కొంత అన్యాయం జరిగిందని మనవిచేస్తున్నాను. హాస్పిటల్ విషయం కూడ అంతే. ఇక్కడ హైదరాబాదులో ఆర్.టి.సి. వారు 60 బెడెడ్ హాస్పిటల్ నిర్వహిస్తున్నారు రాత్రి 10 గంటల కల్లా ఆర్.టి.సి.కి ఇక్కడ పని ఉండదు. బయట ఊళ్లకు వెళ్లే బస్సులు కూడా వెళ్లిపోతాయి. అయితే విజయవాడ పట్టణం ఎన్నో డిపోలకు కేంద్రం. రాత్రి పగలు కూడా ప్రజలతో కలకలాడుతూ ఉండే ప్రాంతానికి ఆర్.టి.సి వారు హాస్పటల్ కట్టించడానికి ప్రపోజ్ చేయక పోవడం దురదృష్టం. మంత్రిగారు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని కోరుతున్నాను. కోస్టల్ జిల్లాలో రోడ్లను చూస్తే, ఎక్కువగా లాభాలు వచ్చే ఆ రూట్లలో బస్సులను పెంచడమో లేక ఏరకమైన ఇతర అభివృద్ధికర కార్యక్రమాలను చేపట్టడమో చేయకుండా, కన్‌సెషన్ రూపంగా ఇతర ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోంది. ఇది కూడా గమనించాలి. ఆర్.టి.సి. విషయంలో, అది సేవనలైజ్ కావడం వల్ల, కేవలం బాధ్యతారహితమైన ఆఫీసర్లు అని అనుకోవడం కాకుండా, ప్రజలు కూడా ఆర్.టి.సి. అభివృద్ధి కొరకు కృషి చేయాలి, అప్పుడే నష్టం రాకుండా ఉంటుంది. కేవలం తప్పువారి మీదే పెట్టకుండా, ప్రజాప్రతినిధులమైన మనం కూడా తక్కువ డిమాండ్లతో ఎక్కువగా కృషి చేస్తే, ఆర్.టి.సి. ముందుకు వెడుతుంది. మహారాష్ట్రతో పోల్చి, మన ఆర్.టి.సి.ని కూడా దేశం మొత్తం మీద ముందుకు వచ్చేట్లుగా చూస్తారని ఆశిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

కుమారి కె. ప్రసూన :—అధ్యక్షా, పబ్లిక్ వర్క్స్ మరియు ట్రాన్స్‌పోర్ట్ మంత్రులు ప్రవేశ పెట్టిన డిమాండ్లను నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను.

ఈ రెండూ పరస్పర ఆధారభూతమైన విషయాలు. చక్కటి రోడ్డు రవాణా సంస్థ ఉండాలంటే, అనువైన రోడ్లు కూడా ఉండాలి. కనుక ఈ రోడ్డు రవాణా సంస్థ మీద కొంత కేంద్రీకరించి మాట్లాడాలనుకుంటున్నాను. ఈ రోజు మాట్లాడిన కొంత మంది సభ్యుల ప్రసంగాలు విన్న తరువాత, ఒక నాటి పరిస్థితి కన్నా ఈ రోజు మన రాష్ట్రం గర్వ గా తన రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అభివృద్ధి చెందింది అని సగర్వంగా చెప్పుకోవడంలో ప్రథమ స్థానానికి వస్తుందని నేను అనుకుంటున్నాను. ఈ రోజు కేవలం అంతకు ముందున్న నష్టాలను చాలా వరకూ భర్తీ చేసుకుని, రు 27 కోట్ల నుండి రు. 10 కోట్లను తీసుకురాగలిగిన ఘనత మన రాష్ట్రానికే దక్కుతుంది, నాకు నచ్చని అంశమేమిటంటే, మోటారు వాహనాల మీద అమ్మకం పన్ను అధికం చేయడం. దీని ద్వారా మన రాష్ట్రంలో ఈ నిర్మాణాలు అభివృద్ధి చెందక పోవడానికి, ఇతర రాష్ట్రాల బస్సులకు డిమాండు అధికం కావడానికి ఆస్కారం కలుగుతుంది. కనుక పారిశ్రామిక అభివృద్ధి కొంత వరకూ దెబ్బతింటుందని నేను భావిస్తున్నాను. గౌరవ సభ్యులు కొందరు, కాంగ్రెసు ప్రభుత్వం వారు ఊరికొక బస్సు వేస్తే, దానిని రద్దు చేసిన ఘనత తెలుగుదేశానికి దక్కుతుందని అన్నారు. ఆ రకంగా ఎందుకు చేయవలసి వచ్చిందంటే, కొన్ని రోడు సక్రమంగా లేనందువల్ల ఆర్.టి.సి.కి అధిక నష్టాలు వస్తున్నాయి. ప్రతి కి.మీ. 1 రూ. నష్టం వస్తే, రు. 8.7 కోట్లు నష్టం వస్తున్నందు వల్ల, కొన్ని రూట్లను తగ్గించడం జరిగింది. ఆ లోటును భర్తీ చేయడానికే కొన్ని అవసరమైన రూట్లను బస్సులను ఉంచి, కొన్ని చోట్ల తగ్గించడం జరిగింది మొట్టమొదట 6867 బస్సులు విలేజ్ స్కీముకు ఉంటే, ఈ రోజు నడిపేవి 5465 బస్సులు. నష్టాలను తగ్గించుకోవడానికే మిగతా చోట్ల రద్దు చేయడమైందే కాని గ్రామీణ ప్రజలకు అసౌకర్యం కలిగించాలనే ఉద్దేశం మాత్రం కాదు. ఆర్థిక పరిస్థితి మెరుగు అయితే తదనంగా 50 సర్వీసులు ఇవ్వాలనే ఆలోచన ఉన్నట్లు డిమాండ్లలో వివరణ ఇవ్వడం జరిగింది ఈ రోజు ఆర్ టి.సి. అభివృద్ధి చెందిందంటే మన సీనియర్ ఆఫీసర్ల ప్రతిభే అని నేను భావిస్తున్నాను. ఈ శాఖ పరిధిలో ప్రత్యేకంగా ఒక వ్యక్తి మీద అపోహ పడడం, అపనింద వేయడం జరిగింది. కొన్ని సమయాలలో, కొంతమందికి, ఏదైనా తప్పుంది కాని, నష్టం కాని కలిగినంత మాత్రాన, అందరి మీదా అపాదించడం అంత సమంజసం కాదని నేను భావిస్తున్నాను. ఆ సామర్థ్యము, ఘనతా జనరల్ మేనేజరుగా ఉన్న వ్యక్తికి దక్కుతాయి. ఆయన మన ఇండియా తరపున, రిప్రజంటేటివ్‌గా ఇతర దేశాలకు వెళ్లారు. అంతే కాని ఆంధ్ర ప్రదేశ్ డబ్బు లను తీసుకొని వెళ్ల లేదు అన్న విషయాన్ని గుర్తు చేసుకోవడం మంచిది. పోయిన కాంగ్రెసు ప్రభుత్వంలో ఆయిల్ లూబ్రికెంట్సు అమ్ముకుని ఫ్రాడ్ చేసిన వ్యక్తిని డివిజనల్ మేనేజరు పదవి నుండి రీజినల్ మేనేజరు పదవికి ప్రమోట్ చేసారు. ఇట్టివంటి పూర్వపు ప్రభుత్వానికే దక్కుతుంది. ఇటువంటి కేసులున్న వారిపైన ఆయిలు, మిగతా స్పేర్స్ అమ్ముకునే గ్యాంగులపైన రోడ్డు రవాణా సంస్థ వారు గట్టి నిఘా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. రోడ్డు రవాణా సంస్థ నష్టాలకు

12-30 p.m.

గురి కావడానికి ఎడ్మినిస్ట్రేషన్‌లో కొన్ని లోపాలున్నాయి. పైర్సు విషయంలోను ఇతర రాష్ట్రాల రవాణా సంస్థలతో పోల్చినప్పుడు మన సంస్థకు 1:11 నిష్పత్తి ఉంది. ప్రస్తుతం 1:10 వరకు తగ్గింది కాని తమిళనాడులో మాదిరి 1:8 తగ్గిశేనే మనం రోడ్డు రవాణా సంస్థలో వచ్చే నష్టాలను పూడ్చుకోగలుగుతాము. అప్పుడు ప్రతి సంవత్సరం 18 కోట్లు మనకు మిగలడానికి కూడా వీలుంటుందని ఆ రకంగా చేయాలని కోరుతున్నాను. స్త్రీలకు 40 శాతం సీట్లు కేటాయిస్తూ ఉత్తరువులు ఇచ్చారు. కాని అవి అన్ని చోట్ల ఖచ్చితంగా అమలు జరగడం లేదు. ఖచ్చితంగా అమలు జరిగేట్లు శ్రద్ధ వహించాలి. ఆ విధంగా అమలు జరిగిన నాడు స్త్రీలకు బస్సులలో అసౌకర్యంగా లేకుండా ఉంటుందని చెబుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి.వి. నారాయణరెడ్డి:—అధ్యక్షా, వర్క్స్ శాఖామాత్యులు, రవాణా శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్లను నేను బలపరుస్తున్నాను. కొన్ని విషయాలు మనవి చేయదలచుకున్నాను. పనుల నిర్వహణ దోరణి గురించి చాలా మంది సభ్యులు మాట్లాడారు. కొద్ది విషయాలు మా ప్రాంతానివి చెప్పదలచాను. తాలూకా కేంద్రాలలో ఉన్న హాస్పటల్సుకు బిల్డింగ్స్ విషయం కూడా ఎక్కడా బడ్జెటులో కనిపించదు. చాలా తక్కువ డబ్బు కేటాయించడం జరిగింది మార్కాపురం ఇండస్ట్రియల్ ఏరియా. 22 పడకలతో హాస్పటలు భవనం ప్రారంభమైనది. డిమాండులో ఈ అంశం లేదు. ఎర్రగుంటపాలెం నుంచి దద్దనాల వరకు మినరల్ రోడ్డు వేయవలసిన అవసరం ఉంది. ఆంధ్రలో వారికే బెరైట్స్‌లో ఎక్కువ భాగం ఎర్రగుంటపాలెం ప్రాంతంలో దొరకడం వల్ల ఆ నిక్షేపాలను రైల్వే స్టేషనుకు చేర్చడానికి ఎర్రగుంటపాలెం నుంచి పాలుట్ల వరకు రోడ్డు వేయవలసి ఉంది. 11 వేల కి.మీ. ఇదివరకే తీసుకున్నాం అన్నారు. ఆ కారణంగా వెనుకబడిన ప్రాంతాలలో తీసుకోకపోతే ఇబ్బంది అవుతుంది. వాటి అభివృద్ధి ఆస్యం అవుతుంది. పైర్సిబల్ రోడ్లు కొన్ని చోట్ల నల్లమలై అడవులలో చెంచులు నివసించే చోట్ల వేయవలసి ఉంది. మార్కాపురం సమీపాన స్టేట్ మైన్స్ ఉన్నాయి. తర్లపాడు రైల్వే స్టేషను వరకు రోడ్డు వేయవలసిన అవసరం ఉంది. అనేక జిల్లా పరిషత్తు రోడ్లను మెరుగు పరచవలసిన అవసరం ఉంది. దీనికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను. రవాణా మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండులో మార్కాపురం బస్సు కాంప్లెక్స్ సంగతి లేనేలేదు అక్కడ వ్యాపారం ఎక్కువగా ఉంది. అక్కడ బస్సు కాంప్లెక్సు లేకపోవడం విచారకరం. ఆ ప్రాంత అభివృద్ధికి ఎంతైనా తోడ్పడుతుంది. దీనిని వారు గమనించాలని కోరుతున్నాను. ఒంగోలు పట్టణంలో కూడా సరైన బస్సు కాంప్లెక్సు లేదు. రోడ్లు కండిషను వల్ల ఎక్కువ నష్టాలు ఆర్టిసికి వస్తున్నట్లు చెప్పారు. ఈ నష్టాలు పూడ్చడానికి ఆర్టిసి ఇంకా ఎఫిషియంట్‌గా పని చేయడానికి నేను రెండు విషయాలు చెబుతాను. మంత్రిగారి దృష్టికి వచ్చిందో లేదో కాని పట్టణాలోని ఉద్యోగులను ఆ పట్టణంలోనే వేయడం వల్ల ఎఫిషియన్సీ తగ్గిందనే గుర్తించాలి.

ఆర్టిసిలో హయ్యర్ ఆఫీసర్లను ఎక్కువగా నియమించడం వల్ల వారి వేతనాలు, ఖర్చులు ఆపరితమైనందువల్ల నష్టాలు ఎక్కువగా ఉంటున్నాయి. డ్రైవర్లకు రెండు సంవత్సరాల ఐ.టి.ఐ. శిక్షణ ఇస్తే తప్ప ప్రమాదాలను ఆపుచేయడం చాలా కష్టం. ఎక్కడ బ్రేక్ డౌన్ అయినా డ్రైవరుకు కొంచెం పరిజ్ఞానం కూడా ఉండదు. అందువల్ల రెండు సంవత్సరాల శిక్షణ ఐన తరువాతనే డ్రైవరుగా వేయాలి. దీనిని ఒక చట్టంగా చేస్తే బాగుంటుంది. ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను.

شری خواجہ ابو سعید :- جناب اسپیکر صاحب یہ جو (R. T. C.) کے سلسلہ میں جو پیش کیا جا رہا ہے کہ گولڈن جوبلی سال ہے بڑی خوشی کی بات ہے آج ۵۰ سال سے ہمارے پاس (R. T. C.) کی بسیں چلتی ہیں - ہم گولڈن جوبلی منانے جارہے ہیں اب اسی عنوان سے ہم نے آدھی (Century) مکمل کرلی ہے - اب ہم نکلے اپنے شہر میں دیکھنے کیلئے تو عجیب و غریب حال نظر آتا ہے اس ۵۰ سال میں جو (R. T. C.) کے کاروبار آگے بڑے ہیں ان کا (improvement) ہوا ہے میں چاہتا ہوں (improvement) جو ہوا ہے ذرا آپ سن لیں - آپکی توسط سے منسٹر صاحب بھی سن لیں بچے صبح اٹھتے ہیں بس سے اسکول جانے کیلئے لمبی لمبی قطاریں ہوتی ہیں چھوٹے چھوٹے بچے ہیں عورتیں ہیں بوڑھے ہیں ضعیف لوگ ہیں آج ۵۰ سال کے بعد بھی وہ کھڑے ہوئے ہیں - انکو بس ملنے کا سوال ہی پیدا نہیں ہوتا - اور فرض کرلیجئے کہ ایک عرصہ کے بعد وہاں پر ایک بس آتی ہے - لیکن اگر آپ کوئی برج کے بس اسٹینڈ پر روکے تو پھر سمجھ لیجئے ان عوام کی جو برج کے اسٹینڈ پر چڑھنا چاہتے ہیں بس سمجھ لو اسکی شامت آگئی ایک گھنٹہ ڈیڑھ گھنٹے کے انتظار کرنے کے بعد ایک بس آئی بڑی دور سے بس دیکھنے کے بعد ایسا معلوم ہوتا ہے کہ ہم بیٹھ کر ہمارے منزل پر پہنچ جائینگے لیکن بس روکی تو بیٹھینگے آپ لیکن بس روکی نہیں آئی ٹن ٹن دو گھنٹیاں بجی بس چلے گئی دو گھنٹے انتظار کرنے کے بعد یہی ہوا بس چلی گئی - پھر دوسری بس کا انتظار شروع کردیتے ہیں - آپ کے آفس کے اندر بہت سارے لوگ جو بس پر آتے ہیں اساتذہ مدرسہ کو جاتے ہیں وہ سب کس طریقہ سے پہنچ سکینگے ہمارے منسٹر غور کریں - آپکی توسط سے گذارش کرتا ہوں کہ جو ۵۰ سال کے بعد گولڈن جوبلی منارہے ہیں لیکن ۵۰ سال کے بعد بھی اگر ہم ہمارے عوام کی تکالیف کو دور نہیں کیا تو ہم نے کیا کیا - یہ سوال ہمارے سامنے اٹھتا ہے میں چاہتا ہوں ہمارے سوال کا جواب وہ صرف ایک ہے وہ یہ ہے کہ ہمارے پاس عوام کی تعداد زیادہ اور بس کی تعداد کم ہے - کیوں بس کی تعداد میں اضافہ نہیں کیا جاتا - ضرورت کے مطابق بس کیوں نہیں بڑھائی جاتی - آپ بس کو دیکھتے ہیں کہ بس روکی لوگ سوار ہوئے کتنے لوگ سوار ہوئے جتنے لوگ وہاں پر سابق

میں سوار ہیں اتنے آدمی ہی نیچے سے سوار ہونے کی کوشش کرتے ہیں نتیجہ یہ ہوتا ہے لوگ سوار نہیں ہوسکتے - کیونکہ بس آگے بڑھ جاتی ہے یہ تکالیف اور پریشانیاں ہیں آج ۵۰ سال کے بعد ٹرانسپورٹ کی گولڈن جوبلی ہے لیکن اس قسم کے تکالیف ہو رہے ہیں اس قسم کے تکالیف کو فوراً دور کرنا چاہئے بس کے انتظار کیلئے سارے لوگ کھڑے ہیں بس اسٹانڈ پر کوئی (Shade) نہیں لوگ چل چلاتی دھوپ اور بڑی ہی سخت دھوپ اور بارش ہورہی ہے اس کے اندر کھڑے ہوئے ہیں ذرا ہٹے تو بس آکر نکل گئی چلئے ہم اپنے منزل پر پہنچ نہیں سکے (R. T. C.) لوگوں کو ٹھیرنے کیلئے بس اسٹانڈ پر کوئی (Shade) نہیں ڈال سکتی - اس سے انکار نہیں کہ بعض مقامات پر (Shade) ہیں لیکن جہاں پر (Shade) نہیں ہیں وہاں پر (Shade) ڈالنا چاہئے - شہر حیدرآباد سٹی کے تعلق سے میں آپکی توسط سے اس جانب توجہ دلانا چاہتا ہوں کہ وہ عوام کو آرام دینا نہیں چاہتے - میں منسٹر صاحب کی توجہ دلانا چاہتا ہوں کہ وہ عوام کیلئے سہولتیں مہیا کریں کیونکہ ہم (R. T. C.) کی گولڈن جوبلی منارہے ہیں -

دوسری بات میں یہ بتانا چاہتا ہوں کہ آپ نے آٹو نگر کی بات جو ایک زمانے سے چلی آرہی ہے یہ کیا آٹو نگر ہے کب تکمیل ہونے والا ہے کیا ہونے والا ہے میں توجہ دلانا چاہتا ہوں آپکی توسط سے کہ آٹو نگر کیا ہونے والا ہے کب ہونے والا ہے آپ اسکی طرف توجہ کیجئے - اس اسکیم کو جلد (complete) کریں - اس سے عوام کو فائدہ ہوگا - اولڈ سٹی کے تعلق سے عرض کرونگا کہ ذرائع حمل و نقل کیلئے آپ ٹکس وصول کرتے ہیں سڑکوں کے عنوان پر ٹکس لیتے ہیں یہ کیوں نہیں بلدیہ کو دے دیتے - آج شہر حیدرآباد کی سڑکوں کا کیا حال ہے متعلقہ منسٹر صاحب موجود نہیں ہے متعلقہ بات نہیں ہے - میں یہ بات بتانا چاہتا ہوں کہ شہر کی سڑکوں کی کیا حالت ہے شہر کے سڑکوں پر (R. T. C.) بس چلتے ہیں اسلئے ٹکس وصول کرتے ہیں کیا وجہ وہ پیسہ یہاں کے بلدیہ کو نہیں دیتے دے - تاکہ وہ اس پیسہ کو استعمال کرکے سڑکوں کو درست کرسکے - جہاں بسوں کی کمی ہے ہم سب محسوس کرتے ہیں کہ یہاں منی بس کیوں نہیں چلائی جاتی - میں آپکی توسط سے کہنا چاہتا ہوں کہ منسٹر صاحب کو کہ یہاں پر منی بس چلائی جائیں - ہمارے عوام کے حمل و نقل کے ذرائع میں جو تکالیف ہورہی ہے وہ تکالیف ختم ہوجائے دوسری بات یہ پوچھنا چاہتا ہوں کہ روزانہ کرایہ میں اضافہ کرتے ہیں اضافہ کرنے کا سوال کیوں جبکہ ڈیزل اور پٹرول ہمارے عرب ملکوں سے آتا ہے خود عرب ملکوں نے ایک ایک بیارل پر ۱۸ روپئے کردیئے ہیں ہمارے پاس نہ تو پٹرول کی قیمت میں کمی ہوئی روزآنہ ڈیزل کی قیمت میں بلکہ اضافہ کیا - نہ صرف یہ بس کے کرایہ کے اندر اضافہ

کر رہے ہیں ٹھیک ہے ہم اس اضافہ کو مان کر چلیں کہ ٹھیک ہے اضافہ ہو رہا ہے ہوجائے لیکن ہمارے لئے سہولتوں کیلئے کیا ہے - آپ نے کرایہ میں اضافہ کرنا چاہتے ہیں لیکن سہولتیں دینا نہیں چاہتے بس کے اندر لوگ بھرے ہوئے ہوتے ہیں کنڈا کٹر ابتدا سے لیکر آخر تک اگر ٹکٹ چک کرکے اور پنچ کرکے دینا چاہتا ہے تو یقین مانئے کہ آدھا گھنٹہ پون گھنٹہ لگ جاتا ہے اس بیچارے کو پاس ہونے کیلئے کوئی جگہ نہیں لوگ دھرے ہوئے ہوتے ہیں میں چاہتا ہوں اس جانب توجہ کریں - شہر کے اندر لاریوں کے داخلہ کیلئے آپ سے کہا تھا اس سے پہلے ایک اسکیم تھی کہ دن کے اندر لاریاں نہیں آئینگی بلکہ رات میں بڑی اچھی اسکیم تھی - لیکن آپنے اس پر عمل آوری کیا کی - آج آپ جاکے دیکھئے کہ لاریاں دن میں صبح سے لیکر شام تک حیدرآباد سٹی میں داخل ہوتی ہے اس کی وجہ سے عوام کو تکلیف ہو رہی ہے اس بات کی ضرورت ہے کہ لاریوں سے عوام کو کوئی فائدہ نہیں سٹی میں تکلیف ضرور ہو رہی ہے لیکن پولیس کو بڑا فائدہ ہو رہا ہے جہاں سے لاریاں داخل ہوئی پولیس والے پکڑے ان سے ۵۰ روپئے یا ۱۰۰ روپئے توڑ لئے اور جیب میں ڈال لئے اور لاریوں کو چھوڑ دیئے بہر حال آپ پولس والوں کو آرام دے رہے ہیں عوام کو کسی قسم کا آرام نہیں دے رہے ہیں میں چاہونگا کہ دن کے وقت جو آپ نے خود ایک اسکیم بنائے ہیں کہ دن کے وقت لاریاں نہیں آنی چاہئے - آپ ضرور اس جانب توجہ کریں - جو باتیں آپ بتائیں ہیں - کہ سڑکوں کے تعلق سے ہمارے منسٹر صاحب بھی تشریف فرماں ہیں - کہ نظام آباد میں بارش کی وجہ سے سڑکیں جگہ جگہ کٹ گئے ہیں اور محبوب نگر کے اندر بھی روڈس جگہ جگہ سے کٹ گئے ہیں آپ اگر غور کریں تو یہ معلوم ہوگا کہ یہ روڈس انتہائی ناقص حالت میں بنے ہوئی ہیں جسکی وجہ سے کٹ گئے ہیں اور بعض بیٹھ بھی گئے ہیں وہیں آپ اگر آندھرا کے جانب جائیں اس بات کا اندازہ ہوگا کہ روڈ انتہائی اچھی قسم کے بنے ہوئے ہیں جسکی وجہ سے اس قسم کے تکلیف نہیں ہوتے ہیں - اس دفعہ محسوس ہوتا ہے کہ بارش زیادہ ہونے کی وجہ سے کچھ زیادہ ہوا ہے - اس کے معنی ہرگز یہ نہیں کہ آپکی روڈ میں چار چار چھ چھ مقام پر دراڑیں پڑ جائیں - بہر حال بڑی توجہ کے ساتھ آپ نے میری باتیں سنے میں آپکا شکریہ ادا کرتا ہوں میں امید کرتا ہوں کہ منسٹر صاحب اس جانب ضرور توجہ کرینگے -

(శ్రీ ఎం సంజీవరెడ్డి:— అధ్యక్షా, రవాణాశాఖ మంత్రిగారు రవాణా డిమాండ్‌ని సమర్పించినందుకు వారికి నా ధన్యవాదాలు తెల్పుతున్నాను. మంత్రి గారు చాల ఉత్సాహవంతులు. ఆ ఉత్సాహాన్ని వారి శాఖలో చూపించి దీనిని చక్కగా మెరుగు దిద్దాలని కోరుతున్నాను. వారికి ఒక ఉత్తమమైన జనరల్ మేనేజర్ వున్నారు. వారిద్దరూ కలిసి ట్రాన్స్‌పోర్ట్ శాఖను చక్కదిద్దాలని

విజ్ఞప్తి చేస్తున్నాను. మా కర్నూలు జిల్లాలోని శ్రీశైలం దేవస్థానం నడిపే బస్‌లను త్వరలోనే స్వాధీనం చేసుకోవాలనేది నా ఒక సూచన. బస్సులు ఎక్కడ చెడిపోతే అక్కడే పడివుంటాయి. బస్సులలో కావలసిన పరికరాలు పెట్టడం లేదు. కాబట్టి అవసరమైన పరికరాలను సప్లయి చేయాలని కోరుతున్నాను. జాతీయం చేసిన రూట్లమీద విచ్చలవిడిగా ప్రైవేటు ఆపరేటర్లు బస్సులను నడుపుతున్నారు. వర్కర్స్, ప్రజలు మేనేజిమెంటు దృష్టికి తీసుకువచ్చినా మేన్‌జిమెంటు నిస్సహాయులుగా వున్నారు. ప్రైవేటు ఆపరేటర్స్‌ని అదుపు చేయలేకపోతున్నారు. చట్టరీత్యా, ఆ చట్టములో వున్న లోపాలు ఏమిటో అర్థము కావడంలేదు. నేషనలైజ్డ్ రూట్స్ మీద ప్రైవేటు ఆపరేటర్స్ నడిపే బస్సులను అదుపుచేస్తే ఆర్. టి. సి. వారికి ఎక్కువ ఆదాయం వస్తుంది. ప్రభుత్వ బస్‌లు నష్టముతో నడుపవలసిన యబ్బంది వుండదు. 30 శాతం ఆదాయాన్ని ప్రైవేటు ఆపరేటర్స్ తీసుకుపోతున్నారు. కాబట్టి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. మనరాష్ట్రానికి కేటాయించబడిన ఏసియాడ్ బస్‌లలో ప్రయాణికులు చాల యిబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి లాంగ్ రూట్స్‌లో ఈ ఏసియాడ్ బస్‌లను వేయకుండా రీప్లేస్ చేయాలని మనవి చేస్తున్నాను. కొన్ని రూట్సు లో ఆర్. టి. సి బస్సులు సూపర్ డీలక్స్ బస్సులు నడవడం లేదు. ఎక్కడ వర్క్‌షాప్ వున్నదో, ఎక్కడ కనీసం ఏభయి కంటే ఎక్కువ బస్సులు నడుస్తున్నాయో అక్కడ సూపర్ డీలక్స్ బస్ ఒకటి అయినా వుండాలని కోరుతున్నాను. స్పేర్ పార్ట్స్ కొనేటప్పుడు ఫిల్ఫరేజ్ జరుగుతున్నది. దానివల్ల ఆర్. టి. సి. కి నష్టం వస్తున్నది కనుక దానిని అరికట్టడానికి పూనుకోవాలి. పల్లె పల్లెకు బస్సులు వేశారు కాని రోడ్లు బాగా లేవు. ఎక్కడ రోడ్లు సరిగా లేవో సర్వే చేయించి వాటిని బాగు చేయించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అవ్వల నరశింహం :—అధ్యక్షా, పి. డబ్లియు. డి., ట్రాన్స్‌పోర్ట్ మంత్రులు ప్రవేశ పెట్టిన డిమాండులను బలపరుస్తున్నాను. రోడ్లకు సంబంధించి ఇదివరకు జరిగిన తప్పులను ఈ ప్రభుత్వం దిద్దుకోవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. 1972–73 వ సంవత్సరంలో మా జిల్లాలో ఒక రోడ్డును సిమెంటు ఫ్యాక్టరికి లీజ్‌కు ఇచ్చారు. దానిని పర్మెనెంట్‌గా వారికే ట్రాన్స్‌ఫర్ చేస్తే వారే దానిని మెయిన్‌టెయిన్ చేస్తారు, రిపేరు వారి డబ్బుతో వారు చేసుకుంటామంటున్నారు, గవర్నమెంటుకు డబ్బు మిగులుతుంది, కనుక అటువంటి చర్య తీసుకోవాలని కోరుతున్నాము. విశాఖపట్టణం జిల్లాలో జనం రద్దీ విపరీతంగా పెరగడం వల్ల డైవర్షన్ రోడ్డు అవసరం చాలా వుందని నేను చీఫ్ ఇంజనీరు గారితో చెప్పినప్పుడు వారు చూస్తామని చెప్పారు. అది పది సంవత్సరాల క్రింద ప్రారంభింపబడినా ఇంతవరకూ పూర్తి కాలేదు. అనకాపల్లి అవతల వరకూ అయినది కాని విశాఖపట్టణం వరకూ పూర్తి కాలేదు. దానిని వెంటనే పూర్తి చేయిస్తే అటునంపూడి, వెందుర్తి, ఎన్. ఎస్. టి. కి వెళ్లటానికి వీలు ఏర్పడి ప్రమాదాలు తప్పుతాయి. ఇప్పుడు యాక్సిడెంట్స్ ఎక్కువ

అవుతున్నాయి. విశాఖపట్టణం, విజయవాడల మధ్య ఎక్కువ యాక్సిడెంట్స్ కావడానికి కారణం ఏమిటని మేము సర్వే జరిపితే తేలింది మన రాష్ట్రంలో పెంపొరరి డ్రయివింగ్ లైసెన్స్ తీసుకున్నవారు ఒరిస్సాలో డబ్బు ఖర్చు పెట్టి హెవీ వెహికిల్స్‌కు పర్మనెంట్ లైసెన్స్ తీసుకుంటున్నట్లు తెలిసింది. అటువంటి వారు డ్రయివ్ చేస్తూవుండటం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. అందువల్ల లైసెన్స్‌లను అధికారులు చెక్ చేసి అటువంటివాటిని రద్దు చేయించి అధికారం ఇవ్వాలని కోరుతున్నాను. విశాఖపట్టణం ఏజన్సీ ఏరియాలకు బస్సు సౌకర్యాలు లేవు. మా జిల్లా ఎమ్. ఎల్. ఎ. లం, గిరిజనులు అందరూ రిప్రజెంట్ చేసుకోవడం జరిగింది. గ్రామ గ్రామాలకు బస్సులు నడపాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ ఎమ్. రామకృష్ణారావు (ఖమ్మం) :—అధ్యక్షా, రోడ్ల అభివృద్ధికి కేటాయించిన మొత్తం చూస్తే దీనికి చాలా అన్యాయం చేసినట్లు చెప్పవలసి వస్తున్నది. జాతీయ రహదారుల మౌలిక నిర్మాణం కోసం 81–82 లో 7 కోట్లు కేటాయిస్తే 82–83 లో 8 కోట్ల 30 లక్షలు కేటాయిస్తే 83–84లో 8 కోట్లు కేటాయించారు. ఇన్‌ఫ్లేషన్, మెటీరియల్ కాస్ట్ పెరిగినప్పుడు ఆ డబ్బు ఎలా సరిపోతుందో మంత్రిగారు వివరించాలి. నిర్వహణ, మరమత్తులకు 81-82 లో 3 కోట్ల 45 లక్షలు కేటాయిస్తే 82–83 లో 2 కోట్ల 98 లక్షల 780 రూపాయలు కేటాయిస్తే ఇప్పుడు 3 కోట్ల 12 లక్షల 76 వేల రూపాయలు కేటాయించారు. ఇంత తక్కువ కేటాయింపులో నిర్వహణ, మరమత్తుల కార్యక్రమం ఎలా నిర్వహిస్తారో మంత్రిగారు వివరించాలని కోరుతున్నాను. నిర్వహణ లోపం వల్ల రోడ్లు అధ్వాన్న పరిస్థితిలో వున్నాయి. విజయవాడ, గుంటూరు రోడ్డు పరిస్థితి ఎంత అధ్వాన్నంగా వుందో చాలా మంది చూసేవుంటారు. ఖండసారి సెస్ బాపతు డబ్బు 4 కోట్ల రూపాయలు కృష్ణా జిల్లాలో ఖర్చు పెట్ట వలసినది గత సంవత్సరం ఆపారని తెలుస్తున్నది. అది షుగర్ ఫ్యాక్టరీలకు చెల్లించ వలసిన బకాయిలకు తరలించారని తెలుస్తున్నది. ఆ డబ్బు రోడ్లు బాగు చేయటానికి కాకుండా ఎందుకు తరలించారో మంత్రిగారు వివరించాలని కోరుతున్నాను. కృష్ణా బ్యారేజ్ పై రెండు లైనులకు గాక నాలుగు లైనుల కోసమే కేంద్రంతో సంప్రదించి అది సాధించాలని కోరుతున్నాను. ఇక ఆర్. టి. సి. గురించి చెప్పాలంటే ఇప్పుడు మనచీఫ్ విప్ గారు చెప్పినప్పినట్లు బస్సులు దొరకడం లేదు, దానికి కండక్టర్లు, డ్రైవర్లకొరత ఒక కారణం అయితే మరో కారణం బస్సులు బస్సులు మధ్యలో చెడిపోయి ఆగిపోవడం. బస్సుల రిపేరులో లోపం వుండటం వల్ల అలా జరుగుకున్నది. ఆ లోపాలేమిటో
1-00 p.m. విచారించాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఈ బస్సులు రిపేరుకు రావడానికి కారణం ఏమిటీ అని ఆర్. టి. సి.. మెకానిక్స్‌ను అడిగితే, వారు చెప్పేదేమంటే, డిజిల్ యిన్ను మైళ్ళు రావాలని నిర్ణయించడ ముతో—ఎక్కువ మైళ్ళు రావాలని తక్కువ డిజిల్ వాడాలని, లీటరుకు ఎక్కువ మైళ్ళు తీసుకువచ్చిన వారికి ప్రమోషన్ను యిస్తానని చెప్పడం వల్ల వారు

న్యూట్రల్‌లో పెట్టి నడపడం వల్ల బస్ పార్ట్స్ అన్ని చెడిపోతున్నవి. పైగా కొంత మంది మేనేజర్స్ చెప్పేదేమంటే, పార్ట్స్ మన దేశములో తయారు అవుతాయి, డిజిల్ అయితే యితర దేశాలనుండి తెచ్చుకోవాలి, దానికి ఖర్చు ఎక్కువ అవుతుందని చెబుతున్నారు. పోతే వనికి రాని బస్సులు ఎన్నో వున్నవి. లిమిట్ దాటిపోయిన బస్సులను నడుపుతున్నారు. ఇక ప్రైవేటు బస్సుల గురించి ఒకటి చెప్పాలి. వాటిని ఎక్కువగా నడపడం వల్ల ఆర్. టి. సి. కి నష్టం వస్తున్నది. వాటిని ఆపడానికి పూనుకోకపోతే లాభం లేదు. ఆర్. టి. సి. బస్సు రూట్సు వున్న చోట ప్రైవేటు బస్సులకు లైసెన్సులు ఎందుకు యిస్తున్నారు? భద్రాచలం నుండి మణుగూరుకు ఆర్. టి. సి. బస్సు నడుస్తున్నది, ప్రైవేటు బస్సు కూడ నడుస్తున్నది. ఆర్ టి.సి. బస్సు డ్రైవర్సుకు ప్రైవేటు బస్సు యజమానులకు మధ్యన అండర్ స్టాండింగ్ వుంది. ప్రైవేటు బస్సు బయలుదేరిన పది నిమిషాలకు ఆర్.టి సి. బస్సు బయలుదేరుతుంది. పాసింజర్సు లేక ఆర్. టి. సి. బస్సు ఖాళీగా పోతుంది. ఇలాంటి రూట్సు మా ఖమ్మంలో అనేకం వున్నవి. ఒకే రూటులో ఆర్.టి.సి. ప్రైవేటు బస్సులు వుంటున్నవి. ఇకపోతే బస్సు చార్జీలను పెంచారు, ఏ సిద్ధాంతం ప్రకారం పెంచారో అర్థం కావడం లేదు. కొత్తగూడెం నుండి పాల్వంచకు పోవడానికి మధ్యలో నవభారత్ దగ్గిర అర్ధ రూపాయ, అక్కడి నుండి పాల్వంచకు అర్ధ రూపాయ అవుతుంది. దిగితే ఒకేసారి టికెట్టు తీసుకొంటే కొత్తగూడం నుండి పాల్వంచకు రు. 1-30లు అవుతుంది. మధ్యలో బ్రేక్ చేసి టికెట్టు తీసుకుంటే రూపాయ, తెలివితక్కువగా టికెట్టు తీసుకుంటే రూపాయ 80 పైసలు అవుతుంది. ఖమ్మం నుండి తల్లాడకు డైరక్టుగా తీసుకుంటే ఎక్కువ అవుతుంది, ఖమ్మం నుండి కొత్తగూడెంకు 80 కిలో మీటర్లు, యిచ్చివరకున్నదాని కంటే ఒక రూపాయల పెంచారు. ఖమ్మంనుండి యిల్లందుకు 60 కిలో మీటర్లు, అయితే రెండున్నర రూపాయలు పెంచారు. ఇట్లా ఏ పాలసి ప్రకారం పెంచారో అర్థం కావడం లేదు. ఒకసారి టికెట్టు కొట్టే బదులు రెండు మూడు సార్లు కొట్టే వద్ధతి దీనివల్ల ఏర్పడింది. ఈ ప్రభుత్వం బస్సు చార్జీలను పెంచము అని చెప్పింది, కాని సర్‌చార్జీ పెంచింది. కిలో మీటర్ల లెక్క ఆర్ అండ్ బి కిలో మీటర్ల లెక్క వేరు, ఆర్.టి సి. కిలో మీటర్ల లెక్క వేరు. ఆర్ అండ్ బి లెక్క ప్రకారం 80 కిలో మీటర్లు వుంటే ఆర్.టి.సి. లెక్క 87 కిలో మీటర్లు వుంటుంది. 5 కిలో మీటర్లకు ఒక స్టేజి ఏ లెక్క ఆధారపడి పెంచారో ఎవరికి అర్థం కావడం లేదు. అందుకని ఆర్.టి.సి. బస్సు రేట్సును పెంచిన విషయము తిరిగి ఆలోచించాలి. ఇక కాకినాడ పోర్టు విషయం ఒకటి చెబుతాను. అక్కడి వర్కర్సుకు ఏ విధమైనటువంటి రక్షణంలేదు. అక్కడ చేపలు పట్టడానికి పోయే పడవుల్లో లైసెన్సు వున్న డ్రైవర్సు పోరు, లైసెన్సు వున్న డ్రైవర్సు ఫోటోలు ఆందులో వుంటాయి, నెలకు వంద, వంద యాభై రూపాయలు యిచ్చి కలాసీలను పంపిస్తూ వుంటారు. ఈ మధ్యన మా యూనియన్ అటువంటివి 284 కేసులు పట్టుకొని అప్పజెప్పితే యింతవరకు ఏమి చర్య తీసుకోలేదు, ఆ పోర్టు ఆఫీసరు. లైసెన్సు లేనివారు డ్రైవర్సుగా పోవడం వల్ల యాక్సిడెంట్సు జరుగుతున్నాయి, యాక్సిడెంట్సు జరిగినా నష్ట పరిహారం లేదు. ఇటువంటి అక్రమాలు కాకినాడ

రేవులో జరుగుతున్నాయి. వాటి గురించి మంత్రిగారు ఆలోచించాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎస్. రాజకుమారి:— అధ్యక్షా, రోడ్డు రవాణా శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ ప్రతిపక్ష సభ్యులు సమరసింహారెడ్డిగారు మాట్లాడిన దానికి కొన్ని సమాధానాలు చెప్పాలనుకుంటున్నాను. వారు ఎన్నో ఆరోపణలు చేశారు.

(ఇంటరప్షన్స్)

వారు చేసిన ఆరోపణలు—రోడ్స్ బస్సులు పాగుండాలంటే, నిజమే. మానవుడు బ్రతకడానికి నీరు, గాలి ఎంత అవసరమో అలాగే....

(ఇంటరప్షన్స్)

మిస్టరు డిప్యూటీ స్పీకరు:— వారు అడిగే దానికి నేను జవాబు చెబుతాను, మీరు అందరు కూర్చోండి, సభా సాంప్రదాయం సక్రమంగా పాటించాలి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:—పాయింట్ ఆఫ్ ఆర్డరు సర్. ఒక సభ్యుడు మాట్లాడుతూ ఏ పాయింట్సు అయితే రేజ్ చేశారో ఆ పాయింట్సు మీద రిప్లయి యివ్వడానికి Is it the concerned Minister or Member. Kindly give a ruling.

Mr. Deputy Speaker:— I will give the ruling later on.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:— అధ్యక్షా, ఇది డిబేటు, డిబేటులో ప్రతిపక్ష సభ్యులు చెప్పిన దానిని ప్రభుత్వ పక్ష సభ్యులు ఖండించవచ్చు, ప్రభుత్వ పక్ష సభ్యులు చెప్పిన దానిని ప్రతిపక్ష సభ్యులు ఖండించవచ్చు. ఆఖరున రిప్లయి మంత్రిగారు యిస్తారు.

Sri D. K. Samarasimha Reddy:— The hon. lady member come forward saying that she would reply me. Is it permitted.

Mr. Deputy Speaker:— I will give my ruling. అని చెప్పాను గదా.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— వారు యింటరెస్టింగ్ పాయింటు లేవదీశారు. కాబట్టి చెబుతున్నాను. మేము కూడ పార్టిసిపేట్ చేస్తాము. మేము కూడా విమర్శ చేస్తాము. గౌరవనీయ సభ్యురాలు ఏమి చెప్పారంటే, వారు రేజ్ చేసిన దానికి నేను జవాబు యిస్తాను అని ముందుకు వచ్చారు. తమరు రూలింగు యివ్వండి, వారు రిప్లయి యిస్తారా? Is it permitted?

మిస్టరు డిప్యూటీ స్పీకర్ :—రూలింగు యిస్తానని చెప్పానుగదా.

శ్రీమతి ఎస్. రాజకుమారి :—అర్థాలు ఎన్ని అయినా తీసుకోవచ్చు నేను కన్విన్స్ మాత్రం చేస్తాననుకున్నాను. సమాధానం మంత్రిగారు చెబుతారు

తరువాత. నారు చెప్పిన విషయం సరిగా లేదు, 85 సంవత్సరాల పాలనలో మొత్తం దెబ్బతినిపోయి బస్సులు అన్ని మూలపడిపోయి నా మీద పోటీ చేసిన హనుమయ్యగారితో సహా ఎంత మంది మంత్రులు ఎంత బాగా నిర్వాహణ చేశారో అందరికి తెలుసు, తమరికి తెలుసు. అటువంటి వాటిని అరు మాసాల్లో బాగు చేయుమని రోడ్సుమ అన్నింటిని బాగు చేయుమని బస్సులు అన్ని రిపేరు చేయుమని లేకపోతే కొత్తవి వేయమని అడగడం గాని సహజం-అవివేకం అని చెబుతున్నాను. ఎందుకంటే ఒక సామెత చెబుతారు చూడండి, పాడుబడిపోయిన యింటిని బాగు చేయడం కంటే కొత్త యిల్లును కట్టుకోవడం మేలు అని. ఆ రోడ్స్ బాగు చేయాలన్నా, ఆ బస్సులను రిపేరు చేయాలన్నా చాలా అవుతుంది. కొత్తగా వేయడానికి లేకుండా డబ్బులు అన్ని వారే మింగివేసి వున్నారు. ఇవ్వుకు బడ్జెటు సమకూర్చుకోవాలంటే ఎంత కాలం పడుతుంది. అరు మాసాల కాలములో చేయలేదని ఆరోపణలు చేయడం అంత మంచిది కాదు. అంతే గాకుండా వారి పాలనలో అధికారులు ఎంత మంది దుర్వినియోగం చేశారో తెలుసు. అటువంటిది, ఒక బాధ్యత కలిగినటువంటి వుద్యోగి, జనరల్ మేనేజర్ రామమోహన్ రావుగారి మీద సమరసింహారెడ్డిగారు ఆరోపణ చేశారు, దానిని పూర్తిగా ఖండిస్తున్నాను. ఎందుకంటే వ్యక్తిగతంగా గాని, వుద్యోగ నిర్వహణలో గాని కుటుంబంగా గాని అయన వున్నతమైనటువంటి వ్యక్తి. అటువంటి వ్యక్తి మీద ఆరోపణలు చేయడం అంత భావ్యం కాదు. అటువంటి ఆరోపణలు ఆధారం లేకుండా చేయడం మంచి పద్ధతి కాదని ప్రతిపక్ష సభ్యులకు చెబుతున్నాను. మంత్రిగారికి ఒక సూచన చేస్తున్నాను. ఈనాడు గ్రామాలను చూడండి. ఎన్నో సంవత్సరాల నుండి గ్రామ సీమల్లో వున్న ప్రజల ఓట్లను కాజేసి, మాయ చేసి వారి ఓట్లను తీసుకొని వారికి సౌకర్యాలు కలగజేయకుండా వుండిపోయింది. గత ప్రభుత్వం. మన ప్రభుత్వం అయినా కనీసం గ్రామాల్లో వున్న వారి ఓట్లతో నిలబడిన యీ ప్రభుత్వం అయినా వారు పండించే పంటతో, వారి శ్రమ దానముతో జీవిస్తున్న మనము వారి పరిస్థితి గురించి ఆలోచించవలసిందే. మారుమూల గ్రామాలలోని రోడ్లను రిపేరు చేయాలి. అదే విధంగా అవసర 1-10 p.m
మైనచోట్ల కొత్త రోడ్లు వేయించి బస్‌లను కూడా వేయాలని మనవిచేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు కృతజ్ఞలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె ఆర్. పుష్పరాజు :—అధ్యక్షా, నేడు రవాణా శాఖామాత్యులు ప్రవేశ పెట్టిన డిమాండ్లను, వ్యతిరేకిస్తూ శాఖామాత్యులు పరిశీలనకై పెట్టిన డిమాండ్లను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను. నేను ఈ సందర్భంలో కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో చారిత్రాత్మకమైనటువంటి ప్రదేశం అమరావతి. ప్రతిరోజు అమరావతిని దర్శించడానికి ఇతర ప్రాంతాల నుంచి విదేశాల నుంచి ఎంతోమంది వస్తూ ఉంటారు. అది చారిత్రాత్మకమైన ప్రదేశమే కాకుండా సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించిన ఆర్కియాలజీ మ్యూజియం ఉంది. గుంటూరు నుంచి అమరావతి వరకు సింగల్ రోడ్డు ఉంది. కనుక ప్రతి రోజు 2, 3 యాక్సిడెంట్సు జరుగుతున్నాయి. కనుక ఆ గుంటూరు నుంచి

అమరావతికి ఉన్న సింగిల్ రోడ్డును వై డెన్ చేసి డబుల్ రోడ్డుగా చేయాలని మనవి చేస్తున్నాను. మిగిలిన పట్టణాలతోబాటు గుంటూరు పట్టణంలోని బస్‌లను కూడా జాతీయం చేయాలని మనవిచేస్తున్నాను. గుంటూరు నుంచి హైదరాబాద్‌కు ప్రయివేటు బస్‌లు నడుస్తున్నాయి. ఈ మధ్య గుంటూరులో చిన్న ఇన్సిడెంటు జరిగింది. వాటిని ఆపడానికి ఆర్.టి.ఒగారు ప్రయత్నం చేస్తే ఆ ప్రయివేటు బస్ ఓనర్సు పోలీసు స్టేషన్‌కు వెళ్లి కేసు పెట్టారు. మాకు జాతీయ పర్మిట్ ఉంది. దానిని కంట్రోలు చేసే అధికారం స్టేట్ గవర్నమెంటు ఆఫీసర్సుకు లేదని చెప్పారు. అందుచేత ఈ మోటారు వాహనాల చట్టంలో మౌలికమైన మార్పులు చేయవలసిన అవసరం ఉంటే చేయాలని మనవిచేస్తున్నాను. వాటిని కూడా స్టేట్ గవర్నమెంటు పర్‌వ్యూలోకి తీసుకొని రావాలని మనవిచేస్తున్నాను. మారుమూల గ్రామాలలోకి బస్‌ను పంపించాలనే అభిప్రాయాన్ని మరం కూడా వ్యక్తం చేసాము. కాని అధికారులు బస్ ట్రిప్స్‌ను ఆపివేస్తున్నారు. అధికారులు ఈ విషయం చెబుతున్నారు. మేము అన్ అఫిషియల్‌గా ఆర్.టి.సి. బస్‌లను నడుపుతున్నాము ఆర్.టి.ఒ నుంచి పర్మిషన్ లేనిదే అవి నడపడం సాధ్యం కాదని చెబుతున్నారు. అందుచేత పర్మనెంటుగా రూట్సు శాంక్షను చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు అభివందనములు తెలియ జేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె.పి. రెడ్డయ్య:—అధ్యక్షా, గౌరవనీయులైన ట్రాన్స్‌పోర్టు మినిస్టరుగారు, పబ్లిక్ వర్క్సు శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెటును ఇది సాంప్రదాయం కనుక సమర్థిస్తున్నాను. First of all, I should congratulate the engineers for having produced this comprehensive scheme on the development of roads and buildings. మన రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ అసిస్టెన్సు కోసం కన్‌ఫ్రంటేషనుకు పోకుండా ఉంటే బాగుంటుంది. కాని They have decided to go on confrontation with the Central Government మనకు తీర ప్రాంతాలలో ఆయిల్ ఎక్స్‌ప్లొరేషను బాగా జరుగుతున్నది. వాటి రోడ్డుకు ఎక్కడా సూచించలేదు. దానికి సెంట్రల్ గవర్నమెంటును ప్రెవ్ చేస్తే, చేయవలసిన విధంగా చేస్తే కావలసినంత అసిస్టెన్సు వస్తుంది. ఈ గవర్నమెంటు రాగానే బెజవాడ దగ్గర ఫోర్ లైను బ్రిడ్జి శంఖుస్థాపనతో కన్‌ఫ్రంటేషను స్టార్టు అయింది. Had they kept the interests of six crores of people of Andhra Pradesh in their mind, they could not have gone so carelessly and without any responsibility. You could have appraised the Minister concerned in the Central Government before laying the foundation-stone because it is the Central Government which is giving the entire funds. The Hon. Minister for Shipping and Transport before laying the foundation-stone, categorically informed our hon. Minister for Public Works that we have sanctioned only two-line bridge and they have come forward to give an advance of Rs. 3 crores or something like that for the additional expenditure for four-line bridge. They have turned down. At that time they could have mutually agreed

and came to a conclusion or compromise before laying the foundation stone. అట్లాగే అయిపోయింది. మళ్ళీ ఇవటి ఫండ్సు చాలా లిమిటెడ్. దీనిలో అనవసరంగా ఇంజనీర్సును కర్షను అని, ఇంకొకటి భయపెట్టడం మంచిది కాదు. ఒకరిద్దరు కరప్షను చేస్తారు. మిగిలిన 98% పర్సన్సు చేయరు. వారికి ఎరాస్‌మెంటు ఉండదని ముందువారికి అభయం ఇచ్చి రంగంలోకి దింపాలని మనవి చేస్తున్నాను. రోడ్లకు, బ్రిడ్జీలకు ముఖ్యంగా మెటలు, సిమెంటు కావాలి విజయవాడలో ఉన్న లేబరు ప్రాబ్లం తీర్చకపోవడం వల్ల మెటలు యూనిట్ వెయ్యి రూపాయల వరకు పోయింది. ఆర్ అండ్ బి రేటు 150 రు.లు. మన రోడ్సు అండ్ బిల్డింగు రేటు 150 రూపాయలు. అధ్యక్షా, వెయ్యి రూపాయలు మెటల్ అమ్ముతున్నారు. ఇంజనీర్లు ఎక్కడ తీసుకు వచ్చి కడతారు? ఈ స్కీమును ఎలా ఇంప్లిమెంట్ చేస్తారు? దీనికి ఒక బాధ్యత గల గవర్నమెంటు దీనికి ఆల్టర్‌నేటివ్ ఆలోచించాలి. దీనికి ఆల్టర్‌నేటివ్ ఏమిటంటే హెవీ క్రషర్సును ప్రభుత్వమే కొనండి. మనకి అన్ ఎంప్లాయిమెంటు మహమ్మారిగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో గాని ఎక్కడైనా సరే. ఇవి కొని దానిని మనము ఒక విధంగా ఒక ఏన్సిలరీ యూనిట్‌గా దీనిని మీరు ప్రతి ఇంపార్టెంటు సెంటరులో ఒక సట్ ఆఫ్ ఇంజనీర్సుకి ఇచ్చేయండి. బెజవాడ, హైదరాబాదు, నెల్లూరు, విశాఖపట్టణం ఇటువంటి సెంటర్సులో ఇవ్వండి. వర్కింగు కేపిటల్ ప్రభుత్వమే పెడుతున్నారు. కనుక ఇది ఇచ్చి వారి పెర్సంటేజి ఇచ్చేయండి. వాళ్ల కాస్టు ఆఫ్ ప్రొడక్షన్ ఉంటుంది. కాస్టు ఆఫ్ రాక్. అది ఇచ్చి వేయండి. ప్రాబ్లమ్ సాల్వ్ అవుతుంది. అదే పెద్ద ప్రాబ్లెమ్. ఈ స్కీము ఇంప్లిమెంటు చేయడానికి మెయిన్ ఇన్‌గ్రెడియెంట్సు మెటలు, సిమెంటు. అందుచేత ఇది పరిశీలించి దీనిని శాశ్వతంగా పరిష్కరించమని మంత్రి గారిని కోరుతున్నాను. తరువాత రెండవది తడ ఇచ్చాపురం. గౌరవనీయ సభ్యులందరు చెప్పారు. ఇంత పెద్ద పెంట్రల్లి స్పాన్సర్డు స్కీముకి మనందరము వీకము అయి వారిని కన్విన్సు చేసి ఆ ఫండ్సు సెంటర్ నుంచి తీసుకు వచ్చే దానికి మనం పెద్ద ప్రయత్నం చేయాలి. ఆ స్కీము ఇట్లా కంప్లీటు తరువాత కాకినాడ, మచిలీపట్టణం మీడియం పోర్టుకి, మేజర్ పోర్టుకి తరువాత కృష్ణపట్టణం, బాపట్ల ఇటువంటివి అన్నీ కూడా చిన్న పోర్టుగా వీటన్నిటిని చేసుకుంటూ తరువాత ఈ ఆయిల్ ఎక్స్‌ప్లొరేషన్ ఉండే టటువంటి సెంటర్సుని వీటి అన్నిటిని కూడా కలుపుకుంటూ ఈ రోడ్సు, ఇంకా పోర్టుస తరువాత కోస్టల్ బెల్టు అంతా కూడా ఒక కాంప్రహెన్సివ్ నెట్ వర్కు అఫ్ రోడు సిస్టమ్‌గా తయారు చేసి ఒక ఎక్స్‌పర్టు ఇంజనీరుతో అభిప్రాయం పొంది, సెంటర్ ఎంత ఇస్తారు మనకు? అని మనందరం ప్రెస్ చేద్దాము. అంతా కోపరేట్ చేస్తాము పార్టీ కన్సిడరేషన్సు ఏమీ లేకుండా. సెంటర్ నుండి ఫండ్సు తేవడానికి మా నాయకులకు కూడా ఇంటరెస్టు ఉన్నది. దాంట్లో ఏమీ సందేహం లేదు. ఇది ఒక స్కీము. నాకంటే కూడా శ్రీనివాసుల రెడ్డి గారికి బాగా తెలుసు. నేను ఎక్స్‌ప్లెయిన్ చేసే పొజిషన్‌లో లేను. కనుక నా మనస్సులో ఏమి ఉందో వారే గ్రహిస్తారని తలుస్తున్నాను. తరువాత ఈ

1-20 p.m.

బడ్జెట్ ఏథమర్ మీద బేస్ అయిసమర్పించారో? పెంటర్సు పెర్సంటేజి ఇన్ క్రీజుగాని ఎక్కలేషను గాని అన్నిటి విషయం కూడా మంత్రిగారు దృష్టికి తీసుకున్నారో లేదో లేకపోతే అది 40 పర్సంటు ఇంప్లిమెంటేషన్ మాత్రమే అవుతుంది. ఈ రేటుని కనుక తీసుకోకుండా ఉండి ఉంటే అది 40 పర్సంటుకన్న ఎక్కువ జరగదు. ఇది పి. డబ్ల్యు డి. మినిష్టరుగారికి వేరుగా సబిమిట్ చేస్తాను. స్టేటులో బై పాస్ రోడ్సు చాల చోట్ల వేస్తున్నారు. గౌరవనీయులైన పి. డబ్లు.డి. మినిష్టరుగారు దయ ఉంచి ఇందులో ఎపుడైతే నాన్ ఇంటర్ ఫియరెన్సుగా ఉండి ఆఫీసర్సుని ఇలా చెయ్యి అలా చెయ్యి అని వారు చెప్పకపోతే ఎడ్మినిస్ట్రేసను ఈ కంట్రీలో కాదు, ఈస్టేటులో కాదు ఎక్కడైనా చానంతట అదే మనం ప్రాసుకున్నటువంటి కాన్స్టిట్యూషన్ ప్రకారం సవ్యంగా జరుగుతుంది. నెల్లూరులో ఒకటి డైవర్షన్ రోడ్డు వేయాలి, మంత్రిగారి పోలాలు పోతున్నాయి అనుకోండి,ఆ చీఫ్ ఇంజనీరుని పిలుస్తారు, ఏమయ్యా మా పార్టీ వారున్నారు, కొంచెము చూడు, ఆ ప్రక్కకు జరుపు అని అంటే అక్కడే మన ఎతికల్ వాల్యూస్ రూల్సు కొలాప్సు అవడము మొదలైనట్లు. అన్నీ కూడా అక్కడే స్టార్టు అవుతాయి. ఒక్కసారి మీరు ఎపుడైనా ఫేవరిటిజమ్ తీసుకుని రూల్సుని పొల్యూట్ చేసి చేస్తే, ఇక చీఫ్ ఇంజనీరు, ఆయన మహానుభావుడు అన్ని చేసుకుంటాడు. కనుక ప్రతి డిపార్టుమెంటుకి ఇది చేస్తే మేము గాని మీరుగాని కాంగ్రెసు పార్టీగాని తెలుగుదేశంవారు గాని ఎవరైనా సరే. ఎవరైనా సరే మీరు మీ ఇష్టము వచ్చిన రూల్సు ఇవ్వండి. కాని అవి 5 సంవత్సరాలవరకు ఫైనల్ గా ఉండాలి, మార్చకూడదు. బై పాస్ రోడ్లు, ఉదాహరణకు వుయ్యూరులో 1972 లో మోహన్ కంబా గారు అంతకుమునుపు ఉన్నపుడు ఒక డైవర్షన్ రోడ్డు పెట్టారు 1972 లో. ఇపుడు కాదు. ఇప్పుడు 88 లో సినిమా హాళ్లు వచ్చాయి, హోస్పటల్సు వచ్చినాయి, మైనారిటీసు, బీదలు, ముస్లిమ్ మైనారిటీసు ఇల్లు కట్టుకున్నారు, చిన్న చిన్న 100 గజాలు 50 గజాలలో, ఇప్పుడు డైవర్షన్ రోడ్డు. అది షుగర్ ఫ్యాక్టరీకండి. ప్రత్యేకంగా షుగర్ ఫ్యాక్టరీకి. ఇప్పుడు డైవర్షన్ వేస్తాము అంటారు. ఆ సినిమా హాల్సుని పగలగొట్టుకుంటూ, గుడిశలను పగలగొట్టుకుంటూ అది వేయాలని చూస్తూ ఉంటే నేను మంత్రిగారికి ముఖ్యమంత్రిగారికి యదార్థ విషయాలు చెబితే ఆ చీఫ్ ఇంజనీరుని పంపినారు. ఆయన ఇక్కడ ఏమండి డైవర్షన్ రోడ్డు అనేది రద్ది తగ్గించడానికి జామ్ అయిన ట్రాఫిక్ని డైవర్టు చేయడానికి కదా. ఊరిలోనుంచి మళ్ళీ డైవర్షన్ రోడ్డు ఏమిటండి? నేను తీసుకువెళ్ళాను. ఒక అర కిలోమీటరు కొలవండి. చానిని బయట పెట్టండి, ప్రక్క నుంచి సరాసరి కె.సి.పి. లిమిటెడ్ కి తీసుకువెళ్ళి అక్కడ నుంచి మచిలీపట్టణం రోడ్డుకి కలపండి. ఇది ఫుల్ డైవర్షన్ రోడ్డు అవుతుంది. ఫుల్ పైడ్డిడ్ డైవర్షన్ రోడ్డు అవుతుందని నేను మంత్రిగారికి 4, 5 సార్లు చెప్పాను. కనుక దయఉంచి పార్టీ కన్సిడరేషన్ వద్దు. టెక్నికల్ గా మన సమాజానికి ఏది ఉపయోగమో ఆ విధంగా అన్ని డైవర్షన్ రోడ్డులు కూడా ఏదో ఒక రూలు

పెట్ చేసి ఆ విధంగా చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. వదో కొత్త రోడ్డులు కొత్త స్కీములు పెట్టే బదులు నగము నగము చేసినవి ఉన్నాయి. ఉదాహరణకు విజయవాడనుంచి అవనిగడ్డకి పీపుల్సు కంట్రిబ్యూషన్ తరువాత ఎన్.ఆర్.ఇ.పి. క్రింద ఎ.వి.ఎన్ రెడ్డిగారు కలెక్టరుగా ఉన్నప్పుడు ఒక రోడ్డు వేసారు. ఇప్పటికి 50 లక్షలు ఖర్చు పెట్టారు. మట్టి తోలారు. రాయి తోలారు. ఏదో చిన్న కారణం. ఏదో వెయ్యి రూపాయలు పెట్టి గేదెను కొనుక్కుని పలుపు త్రాడు లేక వదిలిపెడితే పారిపోయిందంట. అట్లాగే ఉన్నది. అంతా కొట్టుకు పోతున్నది కృష్ణానదిలోనికి. దాన్ని గురించి ఏమీ మెన్షన్ లేదు. ఇంకొక పది లక్షలు ఆర్. అండ్ బి. తీసుకుని, చేస్తే 20 కిలో మీటర్లు దూరము తగ్గుతుంది. తరువాత లంకలు అన్నీ కూడా కలుపుకుంటూ, ఒక పెద్ద మేజర్ లింకు బిట్వీన్ అవనిగడ్డ తీర ప్రాంతానికి విజయవాడకి కలుపుతుంది. ఇది మినిష్టరుగారు దృష్టిలోనికి తీసుకుని దీనికి సరి అయిన న్యాయం చేయాలని కోరుతున్నాను. అట్లాగే షుగర్ కెన్సు దుర్వినియోగం అవుతున్నది. అక్కడ ఉన్నటువంటి ప్రాంతానికి డెవలప్ మెంటుకే దీనిని వాడాలి. నేను తరువాత తమకు స్పెషల్‌గా వివరాలు ఇస్తాను. మరి రాజమండ్రినుండి, మారేడుమిల్లి, చింతపల్లి, భద్రాచలం, కొత్తగూడెం, ఏటూరు నాగారం, రామగుండం, నిజామాబాదు. ఇవి అన్నీ కూడా గోదావరికి కనెక్టెడ్. వెంగళరావుగారు ఉన్నప్పుడు చాల పెద్ద బ్రహ్మాండమైనటువంటిస్కీము, తరువాత ఫారెస్టు వెల్తు ఎన్నో కోట్లు అనవసరంగా పోతున్నాయి. ఎవరికండి? ముండాకొడుకులు దళారీలు వెళ్ళి కిలో చింతపండు అర్ధ రూపాయికి కొంటాడు. దానిని అక్కడ నుంచి సెంటర్ పాయింటుకు తేవడానికి ట్రాన్సుపోర్టు ఫెసిలిటీస్ లేకపోవడంవల్ల ఇది జరుగుతోంది. కనుక సెంటరుని ఒప్పించి ఈ కాంప్రహెన్సివ్ స్కీమును, ఎందుకనంటే గోదావరి ఎప్పుడూ ఫ్లడ్సులో ఉంటుంది కనుక ఈ విషయాలు అన్నీ కూడా ఫోకస్ చేసి వాళ్ళని కూడా ఒప్పించి, కాంప్రిహెన్సివ్ స్కీమును అమలు చేయాలి అని పిడబ్లు.డి. మినిష్టరుగారిని కోరుతున్నాను. ఆర్.టి.సి. ని గురించి పెద్దలు చెప్పారు. ఇక కన్ ఫ్రాంటేషన్ గురించి ఒక మాట చెబుతాను. If there is any achievement in the State or in the country it should go to the Chief Minister and his State. If it is achievement in the country it should be the Prime Minister and her team. కాబట్టి వ్యక్తులను పొగడే పాంప్రదాయాలను ఈ సభలో చూపించవద్దు. ఎప్పిసియేట్ చేస్తే చేసుకోండి, ఇంటికి వెళ్ళి చేసుకోండి. మంచి పని చేయడానికి అతనికి జీతం వస్తుంది. ఇక్కడ మనం ఏ ఆఫీసరని హైలైట్ చేయనవసరం లేదు. ఇక ఆర్.టి.సి. కి వస్తే, దాంట్లో ఎఫిషియన్సీ లేక కాదు. చాలా సమర్థులు ఉన్నారు. తరువాత స్టాఫ్ కూడా బాగున్నారు. కార్మికులు బాగున్నారు. వచ్చిన చావల్లా టూ మచ్ పొలిటికల్ ఇంటర్ ఫియరెన్సు. దానితో వారందరు ఎందుకు పోతున్నారు? ఇంటరెస్టు పోతుంది. వాళ్ళ బాగోగులు చూడవు. వాళ్ళకు జీతాలు పెంచవు. వాళ్ళకు కావలసినటువంటి వెల్ఫేరు స్కీములు అమలు చేయవు. చెయ్యి చెయ్యి అంటావు. దీనితో ఏమో కావలసిన వాళ్ళకు పొస్టయల్‌గా

చేస్తున్నావు. ఇప్పుడు సేషనల్ పర్మిట్ను ఇచ్చారు. ఎట్లా ఇచ్చారో మంత్రిగారికి తెలుసు. నిగ్గు చేటు. ఎందుకు చెప్పుకోవడం. కనుక భయ భ్రాంతులతో ఉన్నటువంటి స్టాఫ్ని మీరు వెన్నుతట్టి నేనున్నాను. మీరు చేయండి అనండి. రెండు నెలలలో మీ ఆర్.టి.సి. మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉండకపోతే చూడండి. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెల్పుకుంటూ విరమించుకుంటున్నాను.

1.30 p. m. శ్రీమతి గగ్గింది మాధవి:— అధ్యక్షా, యీ నాడు నిర్మాణశాఖామాత్యులు రవాణాశాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్లను నేను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను. అయితే రాష్ట్రాభివృద్ధికి అవకాశం కల్పించే విధంగా యీ డిమాండ్లను ప్రవేశపెట్టినప్పటికి యిందులో మా జిల్లాకు సంబంధించినంతవరకు కొంత శీతకన్ను వేసినారని నిర్మాణశాఖామాత్యులు గారికి చెప్పడం దురదృష్టకరమైన విషయం. ఎందుచేతనంటే మా విశాఖపట్టణం జిల్లా రోజు రోజుకు అభివృద్ధి చెందుతోంది. అంతేకాకుండా అక్కడ నీటి అవశ్యకత యెక్కువగా ఉంది. ఈ వాడు స్టీల్ ప్లాంట్ నిర్మాణం-జరుగుతున్న యీ పరిస్థితిలో మా విశాఖపట్టణంకి నీటిసరఫరా కావాలంటే పోలవరం ప్రాజక్టు యెంతో అవసరం. అటువంటప్పుడు ఇలా నాడు పోలవరం ప్రాజక్టు నిర్మాణం గురించి యీ బడ్జెట్టులో చూపకపోవడం చాలా దురదృష్టకరం.

శ్రీ నల్ల పురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—అధ్యక్షా, ఆమె యిరిగేషన్ బడ్జెట్టు అనుకుని పోలవరం ప్రాజక్టు గురించి పొరబాటుగా మాట్లాడుతున్నారు. ఇప్పుడిది రోడ్స్ అండ్ బిల్డింగ్స్ మరియు టూరిస్ట్స్పోర్టుకు సంబంధించి డిస్కషన్ జరుగుతున్నది

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఇప్పుడు యిరిగేషన్ గురించి డిస్కషన్ జరగడం లేదు. రోడ్స్ అండ్ బిల్డింగ్స్ మరియు టూరిస్ట్స్పోర్టుకు సంబధించి జరుగుతున్నది. ఈ అవకాశం యెందుకు దుర్వినియోగం చేసుకుంటారు.

శ్రీమతి గ్రంధి మాధవి :— సారీ సార్. ఈనాడు విశాఖపట్టణం పోర్ట్ డెవలప్ మెంటు మేజర్ డెవలప్ మెంటు కాబట్టి దీనికి డబ్బు కేంద్రప్రభుత్వం నుంచి అడగవలసిందిగా తమ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యముగా యీ రోడ్డు రవాణా సంస్థ గురించి రవాణా శాఖామాత్యులుగారికి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఈనాడు విశాఖపట్టణంలో సిటీ బస్సులు చూసినట్లయితే యెప్పుడు యెక్కువ రద్దిగా ఉంటాయి కాని యిన్కం మాత్రం రాపడం లేదు. అటువంటి పరిస్థితిలో ఇద్దరు కండక్టర్లమ్మ పెట్టి టిక్కట్స్ కట్ చేయిస్తే కాని యీ రవాణా సంస్థకు యెక్కువ ఆదాయం వచ్చే అవకాశం లేదు. ఆఫీసు వేళ్లలతో యెక్కువ రద్దీ ఉంటుంది కాబట్టి విశాఖపట్టణం సిటిలో మెయిన్ లైన్స్లో డబల్ డెక్కర్స్ వేయించవలసిందిగా రవాణా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ ఫిజికల్ హేండీకేప్డ్ వారికి గవర్నమెంటు తరపున కన్సెషన్స్ యిస్తామని అంటున్నారు. కాని అది అమలుజరగడం లేదు. దానిని అమలు

జరిగేటట్లు చూడాలని రవాణా మంత్రిగారిని కోరుతున్నాను. ఆర్ టి.సి నష్టాలు యేర్పడుతున్నాయి. కాబట్టి యీ నష్టాన్ని భర్తీ చేసేందుకు రవాణాశాఖా మంత్రిగారు అధికార యంత్రాంగాన్ని చెక్ చేస్తే కాని వీలులేదు, కనుక అధికారులకు ఆదిశంగా యిన్‌స్ట్రక్షన్స్ యివ్వవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ :—ఈనాడు పి.డబ్ల్యు.డి. మంత్రిగారు ప్రవేశ పెట్టిన యీ డిమాండును నేను హృదయ పూర్వకంగా సమర్థిస్తున్నాను అయినా కాని తమ ద్వారా కొన్ని ముఖ్యమైన సూచనలు చేయదలచుకున్నాను. ఈ వాడు మన రాష్ట్రంలో దాదాపు 86 168, కిలో మీటర్ల రహదారులు ఉన్నాయి. కాని యీ రహదారులు యెట్లా మెయిన్‌టైన్ అవుతున్నాయో మంత్రిగారు గమనించాలని కోరుతున్నాను. ఈ మెయిన్‌టెనెన్స్ సరిగా జరగడం లేదు. దీనిమీద డబ్బు సద్వినియోగం అవుతున్నదా కాగపోతే దీనికి బాధ్యులు యెవరన్నది చూడాలి. ఈ నాడు యెక్కడ చూచినా రోడ్లు పాడయిపోవడం, బ్రిడ్జీలు కొలాప్స్ కావడం వల్ల దీని ఎఫెక్ట్ అంతా ఆర్.టి.సి. మీద ప్రమాదాలు యెక్కువగా సంభవిస్తున్నాయి. కనుక నేను మంత్రిగారిని కోరేదేమిటంటే యీ 86, 168 కిలోమీటర్ల రహదారులు సక్రమంగా నిర్వహించాలని కోరుతున్నాను. అట్లాగే యీ నాడు రైల్వేస్ కొరకు 17 ఓవర్ బ్రిడ్జీలు నిర్మించినారు. అట్లాగే చాలా చోట్ల కూడా రైల్వేస్ కొరకు ఓవర్ బ్రిడ్జీలు నిర్మించవలసిన అవశ్యకత ఉంది. ఎందుచేత నంటే యీ ఓవర్ బ్రిడ్జీలు లేక చాలా చోట్ల ట్రాఫిక్ జామ్ కావడం కాని లేక ఆ గేటు తెరిచి ఉంది ప్రమాదాలకు గురికావడం జరుగుతోంది. కనుక యీ ఓవర్ బ్రిడ్జీలు విషయం గమనించి యింకా యెక్కువ ఓవర్ బ్రిడ్జీలు నిర్మించాలని కోరుతున్నాను. అట్లాగే బిల్డింగ్స్ కొరకు యీ సంవత్సరం రూ. 868 లక్షలు కేటాయించారు కాని యిది సరిపోదు. ఎందుచేతనంటే యీ నాడు గవర్నమెంటు హాస్పిటల్స్, కాలేజీలు ఆఫీసులు చాలా వరకు కిరాయి యిళ్లలో ఉన్నాయి. ఆ కిరాయి యిళ్ళు యెప్పుడు కూలిపోతాయో తెలియదు. మరియు వీటికి యెక్కువగా డబ్బు కూడా ఖర్చు పెడుతున్నాము. కనుక ప్రభుత్వం యీ బిల్డింగ్స్ కొరకు యింకా యెక్కువగా డబ్బు కేటాయించాలని కోరుతున్నాను. ఈ సంవత్సరం దాదాపు 111 కోట్లు రూపాయలు యీ బిల్డింగ్స్ విషయంలో ఖర్చు చేస్తున్నారు. మా వెనుకబడ్డ మహబూబ్ నగర్ జిల్లాలో ఒక పని కూడా జరగడం లేదు. రూ. 18 లక్షలు మాత్రమే ఒక కాలేజీకి కేటాయించారు. మా జిల్లా ఆంధ్ర ప్రదేశ్‌లో చాలా పెద్ద జిల్లా. అయినా అక్కడ ఒక రోడ్డు పని కూడా జరగడం లేదు. మా జిల్లాను గమనించి అక్కడ నాన్ ప్లాన్ క్రింద కొన్ని కొత్త పనులు చేపట్టినారు. ఇక ఆర్.టి.సి. గురించి పొగడదలచుకోలేదు. కొన్ని బాధాకరమైన విషయాలు చెప్పదలచుకున్నాను. ఆర్.టి.సి. అంటే పబ్లిక్‌లో ఓపీనియన్ యేమిటంటే ఆర్. అంటే రాదుట, టి. అంటే తెలియదు, సి. అంటే చెప్పలేము అని. బస్సు ప్రయాణికుడెవరయినా కండక్టరును యేమయ్యా బస్సు సరిగా వైముకు వస్తుందా అంటే రాదు అంటారు. యెంత ఆలస్యం అవుతుంది అంటే తెలియదంటారు. అసలు వస్తుందా రాదా అంటే చెప్పలేము అంటారు. ఆర్.టి.సి. యిటువంటి అధ్వాన్న పరిస్థితిలో ఉంది. కాని యీ

నాడు మా కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత కొంత బాగుపడిందని అనుకుంటున్నాను. దీనిలో మంత్రిగారిని ముఖ్యంగా కోరేదేమిటంటే 1979లో కొన్ని క్రొత్తవి మినీ బస్సులు ప్రతి గ్రామానికి కావాలని యేర్పాటు చేసినారు.దీనికొరకు మొట్ట మొదట 10 బస్సులు కొన్నారు. ఈ 10 బస్సులు సరిగా నడిచినట్టయితే మిగతా 50 బస్సులు కొంటామని అన్నారు. కాని యీ 10 బస్సులు నష్టంతో నడుస్తున్నా కాని దాదాపు రూ. 58 లక్షలతో దాదాపు 50 బస్సులు కొన్నారు. ఆ 60 బస్సులలో ఈనాడు ఆర్.టి.సి. దగ్గర 20 బస్సులు మాత్రమే ఉన్నాయి. ఆ 40 బస్సులు సంగతి యేమయిందో తెలియడం లేదు. మంత్రిగారు ఆ 40 బస్సులు సంగతి గమనించాలని కోరుతున్నాను. ఈ ఆర్. టి. సి. లో సర్ప్లస్ స్టాఫ్ చాలా ఉంది. ఈ సర్ప్లస్ స్టేఫ్ వైన రూ. 22 లక్షలు వేస్ట్ చేస్తున్నాము. ఈనాడు ఆర్. టి. సి. లో 3410 సర్ప్లస్ స్టేఫ్ ఉంది. ఈ సర్ప్లస్ స్టేఫ్తో సరిగా పని చేయించుకోలేకపోతున్నాము. దీనికి కారణం యేమిటంటే డిపో లెవెల్లో డివిజనల్ మేనేజరు వారి లాభం కొరకు లేక యింకొకరి లాభం కొరకు వారిని ఎప్పాయింట్ చేసుకుంటూ ఉంటారు. కనుక ఎంత సర్ప్లస్ స్టేఫ్ను సరిగా పని చేయించుకోమని, యీ ఆర్.టి.సి.కి వచ్చే నష్టాన్ని దూరం చేయాలని కోరుతున్నాను. బస్సు యొక్క సగటు ప్రయాణం 1979–80 లో 316 కిలో మీటర్లు ఉంటే 1981–82 లో 299 కిలో మీటర్లకు తగ్గింది. ఈ నాడు యెంత ఉందో యీ రిపోర్టులో యివ్వలేదు. ఈ ఆర్.టి.సి.లో ఉన్న యిన్డిసిప్లిన్ను దూరం చేసి సక్రమంగా పని చేయించి మన దగ్గర ఉన్న వాహనాలను సరిగా నడుపుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) పి. అప్పల నర్శింహం :— అధ్యక్షా, ఈ డిమాండ్లను బలపరుస్తూ వీటికి కేటాయించిన నిధులు గణనీయంగా ఉన్నాయని అనుకుంటున్నాను. ఈ నిధులను సరియైన విధానంలో ఖర్చు చేసే విధానాన్ని ఆచరించినట్లయితే యిది దేశానికి యెంతో ఉపయోగపడుతుంది. ప్రజలకు కూడా ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను. ఎందుచేతనంటే నిధులు యిన్ని ఉన్నప్పటికి కూడా వీనిని సద్వినియోగం చేసే విధానంలోనే యీ దేశాన్ని సరియైనటువంటి పంథాలో నడిపించగలమనే విశ్వాసం ఉంది. అయితే గత 35 సంవత్సరముల నుంచి నడుస్తున్నటువంటి విధానంలోనే కాకుండా యీ నూతన ప్రభుత్వం యేర్పడిన తర్వాత ఒక నూతన విధానాన్ని కూడా ఆచరించవలసిన అవసరం ఉంది. ఎందుచేతనంటే యెంతోకాలం నుంచి కొన్ని సదుపాయాలకు, కొన్ని అలవాట్లకు అలవాటుపడిపోయిన ఉద్యోగులు కాని వర్కర్స్ కాని, ప్రజలు కాని ప్రతి ఒకరిలో నూతనమయిన మార్గాన్ని తెప్పించేదానికి మన ప్రభుత్వం ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. ఈ శాఖల మంత్రులు జిల్లాలకు వచ్చినప్పుడు కాని ప్రాంతాలకు వచ్చినప్పుడు కాని ఆ యా శాఖల అధికారులతో, అనధికారులతో, ఒక సమావేశం జరిపించి అక్కడ వారికి ఉన్నటువంటి బాధలు, అవసరాలు యేవైతే ఉన్నాయో వాటిని చర్చించి పరిష్కార

మార్గం ఆలోచించాలి. అంతేకాకుండా ముఖ్యంగా యీ రాష్ట్ర గవాణా శాఖలో ఉన్నటువంటి బాధ కూడా మాకు విశాఖపట్టణం నుంచి కొత్తవలస, వెంకటగిరి, శృంగవరపు కోట మీదుగా అరకుకు ఒక పెద్ద మెయిన్ లైన్ ఉంది. ఈ లైను యెంతో కాలం నుంచి మరమ్మత్తు లేకుండా ఒక గజం లోతు గుంటలు యేర్పడి నందున పర్యిసారి వారానికి ఒకసారి ప్రీమాబాలు జరుగుతున్నాయి. ఎన్నో ప్రాణాలు పోతున్నాయి. బస్సు, లారీలు కూడా బడుతున్న విషయం పర్యిష్వ దృష్టికి తీసుకువస్తూ ముఖ్యంగా ఈ రోడ్డును పెడల్పు చేసే విధానాన్ని గురించి మంత్రిగారు సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా వెనగాడ నుంచి కేశన్‌పాడు వరకు ఒక రోడ్డు ఉంది.

(మిస్టర్ స్పీకర్ యిన్ ది చైర్)

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు రామారావుగారికి దేశసంచారంచేసిన సమయంలో అ 14 మైళ్ల రోడ్డుకు శంకుస్థాపన చేసి పట్టింది. అది అటువంటి దుర్భాగ్యస్థితిలో ఉంది. అది వరకు ఏవిధంగా యీ బస్సు రూట్సు ఉన్నాయో అదే పరిస్థితి యీనాడు కూడా ఉంది. కాబట్టి యీ కార్యక్రమాలు వెంటనే చేపట్టాలి అదేరకంగా కొత్తవలస నుంచి దేవీపురం మీదుగా విజయనగరం రూటులోనూ, శృంగవరపు కోటనుంచి విజయనగరంకు కూడా అదే విధంగా ఉంది. ముఖ్యంగా ఆర్.టి.సి విషయంలో లసలు యీ స్టాఫ్ పనిచేయించడంలో సమన్వయం తీసుకురావాలి. ఏదైనా పనిమీద యీ ఆర్.టి.సి. స్టాఫ్ వద్దకు వెళ్ళినపుడు స్టాఫ్ ఒకరిమీద ఒకరు చెప్పుకుంటున్నారు. డివిజనల్ మేనేజరు వద్దకు వెళ్ళి అడిగినపుడు స్టాఫ్ సరిగా పనిచేయడంలేదని, స్టాఫ్ దగ్గరకు వెళ్ళి అడిగితే డివిజనల్ మేనేజరు సరిగా వారికి బస్సులు యివ్వరు అని చెప్పుకోవడం జరుగుతోంది. తరువాత ప్రతి రూటులోనూ ఒక్క బస్సు మాత్రమే నడుస్తూ వర్తి రోజు రూటుకొక కండక్టరును మార్చడం జరుగుతోంది తరువాత ఆ బస్సులకు క్లీనర్సు కూడా ఉండరు. ఈ ఆర్.టి.సి బస్సు రిమాసాలు మాత్రమే కండిషన్స్‌లో నడిస్తే పర్యేటు బస్సులు 10 సంవత్సరాలు కండిషన్‌లో ఉండి నడుస్తున్నాయి. ఈ కండక్టరును డ్రయివర్లను తరచు ట్రాన్స్‌ఫర్ చేస్తూ ఉన్నందువల్ల వారు బాధ్యతగా యీ బస్సులను చూసుకోవడంలేదు కాబట్టి వారికి బాధ్యతను అప్పచెప్పాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

1-40 p.m.

శ్రీ మహమ్మద్ రజబాలి :—ఇప్పుడు రెండు డిమాండ్లు రోడ్లు డెవలప్‌మెంటు మరియు ట్రాన్స్‌పోర్టుకు సంబంధించినవి సభముందు ఉన్నాయి. ఈ డిమాండ్ల విషయంలో చాలామంది గౌరవసభ్యులు యీ రెండు శాఖలకు డబ్బు సమకూర్చుకోవడానికి సెంట్రల్ అసిస్టెన్సు కోరాలని దానితో అనేక బడ్డతులలో మెరుగులు దిద్దాలని వ్యక్తము చేసారు. మొట్టమొదటలో యీ ఆర్.టి.సి.కి సంబంధించినది ఒకటి ఉన్నది. నిజాము గవర్నమెంటులో యీ ఆర్.టి.సి. ఇంటర్‌లింకుగా ఉండి గవర్నమెంటులో కలసి ఉండేది. తరువాత కాలంలో

యిది గవర్నమెంటు అండర్ టేకింగ్‌గా నడుస్తూ 25 సంవత్సరాల కాలం అయి సిల్వర్ జుబ్లీ కూడా జరుపుకుంది. ఆ సంధర్భంలో యీ ఆర్.టి.సి ప్రగతిని, అందులోవచ్చిన నష్టాలను పరిగణనలోనికి తీసుకొని యీ సంస్థను పరిరక్షించటానికిగాను ఒక సమీక్ష చేయాలి. ఎందుకంటే యీ ఆర్.టి.సి. సంస్థ ప్రజలకు సంబంధించినది. వారికి రాకపోకల సౌకర్యాలు కలిగించేదృక్పధంతో ఏర్పడింది. ఇపుడు యీ రాష్ట్రంలో ఉన్న 23 జిల్లాలలో కొన్ని జిల్లాలలో జాతీయం చేసి ఆర్.టి.సి. బస్సులు వేయడల మిగిలిన జిల్లాలలో జాతీయం చేయక పోవడం విచారకరం. అది ఎందుకు చేయటంలేదు. ప్రీవియస్ గవర్నమెంటు చేయకపోయినా యిప్పిటి గవర్నమెంటుకు సహితియంటు మైము వచ్చింది. అనేక ఆర్డినెన్సులద్వారా పన్నులు వేస్తున్నప్పుడు, యిటువంటి ప్రజోపయోగకరమైన విషయాలలో ప్రభుత్వ ఆర్డినెన్సు ఉపయోగించడంలేదు. కాబట్టి యీ మిగిలిన జిల్లాలలో ఉన్న రూట్సును జాతీయం చేసి ఎందుకు ఆర్.టి.సి బస్సులు నడపడం లేదో మంత్రిగారి సమాధానంలో చెప్పాలి. ఇపుడు నిర్ణయాలు తీసుకున్నాము అని చెప్పడం సరికాదు. దానికి రూపకల్పన చేయడంకోసం ఎక్స్‌పర్ట్స్‌ను తెచ్చుకోవాలి. ఆర్.టి.సి. అసమర్ధతో నడపడంవలన నష్టాలు వస్తున్నాయంటున్నారు. అయినా ఈ నష్టాలు రావడానికి యింకా కారణాలు ఏమిటి? ఈ ఆర్.టి.సి. దివాళా తీయడానికి ఎలాంటి పరిస్థితులలో కూడా ఎపుడుకూడా అవకాశంలేదు. కాని యీ ఆర్.టి.సి. సంస్థలో కరప్షన్ జరుగుతోందన్న విషయం జగమెరిగిన సత్యం. కాని యీ ప్రభుత్వం వచ్చినతరువాత కరప్షన్ పోతుంది అనుకున్నాము. అదేమీ జరగలేదు. పైగా ఆర్.టి.సి.కి నష్టాలు వస్తున్నాయని అంటూ ఉన్న అధికారుల పోస్టులు ఎక్కువ చేసుకోవడం జరుగుతోందన్నపుడు ఆ మాట అంటే ఎవరికి కోపం రావలసిన పనిలేదు. భీషణ పాత్రధారులు ఎవరు అయినా ఉంటే ఉన్నత పదవులు క్రియేట్ చేసుకోవడంకోసము వాటిని ఆచరణలో సాధించడం కోసము భగీరధ ప్రయత్నంలో ఉన్నారు. కాబట్టి యిది దవాణామంత్రి సత్యనారాయణగారితో పరిష్కారం అయ్యే సమస్యగాదు. వారు ఆ పోర్టు పోలియోలో ఉంటూ డ్యూటీ డిస్‌చార్జి చేస్తున్నారు. వారు యీ ఎగ్జిక్యూటివ్ మేటర్సు క్రింద ఉన్నవాటిని అధిగమించలేరు. ఏ నిర్ణయాలు తీసుకోలేరు. నేను సమరసింహారెడ్డిగారు చెప్పినట్లు చెప్పలేను కాని యిటువంటి పనులు చేస్తున్నందువలన యీ పనులకోసం ప్రాకులాడే జాడ్యం యిపుడుకూడా ఉందని ప్రజలు అనుకుంటున్నారు. దానివలన యీ ప్రభుత్వం అపవాస్యం పాలు అవుతుందని

1-50 p.m. ఆశేష ప్రజానీకం అనుకుంటున్నపుడు దానిని పరిష్కరించాలంటే రవాణామంత్రి గారు చాలరు. ఆ పోర్టుపోలియోకూడా వారు ముఖ్యమంత్రిగారికే అప్పగించితే మంచిది. దీనిని నేను ఒక అవుట్ లుక్‌గా మంత్రిగారికి యివ్వగల సలహా, సహాయం కూడా. అయితే యీ ప్రయాణీకుల వ్యవహారాలు సభ్యులు వ్యక్తం చేశారు. డీలక్స్ బస్సులలో కూడా లీకింగ్ జరుగుతోంది. వర్షం వస్తే అందులో గొడుగు అయినా వేసుకోవాలి. దీనికి కావలసినటువంటి మరమ్మత్తులు ఖోళికి పోదేని

స్థితిలో మన ఆర్. టి. సి. ఉందంటే దీనికి డబ్బులు మాత్రం చాలా పెట్టుకున్నారు. లాభాలు మాత్రం కొంతయినా చూపించరు. ఖర్చు మాత్రం యెక్కువ చూపించినారు. గ్రామాలు పరిస్థితి చూస్తే యింటర్ లింక్డ్ గా లేదు. పల్లె పల్లెకు ఒక బస్సు అన్నారు. అవి యెక్కడికి పోయినా యో అంతు లేదు. పల్లెలలో ప్రజలు ఏండా కాలం చూస్తున్నారు. వర్షాకాలం రాగానే మనకు దిక్కు లేదు ఆ ప్రభుత్వం అయినా ఒకటే యీ ప్రభుత్వం అయినా ఒకటే మన రాకపోకల సౌకర్యాలు మెరుగుపరచగలిగిన ప్రభుత్వం యేదో వచ్చిందను కుంటే లాభం లేదు అనుకునే నైరాశ్యంలో పడి కొట్టుమిట్టాడుతున్నారు. అందువల్ల యిటువంటి దశ నుంచి అధిగమించడానికి తీసుకోవలసిన చర్యలకు కనీసం యీడిమాండును ప్రభుత్వం వారు మంజూరు చేయించుకుంటారు, గాంటు తీసుకుంటారు. ఎందుచేతనంటే నిన్న మొన్న జరిగిన ఓటింగు సరళి చూసినా, విద్యా శాఖ పద్దు పైన జరిగిన ఓటింగు పద్ధతి చూసినా వారి పార్టీ సంఖ్య యెక్కువ ఉంది కాబట్టి వారు మంజూరు చేయించుకోలేరని కాదు. కాని ప్రజలకు వారిచ్చిన వాగ్దానాలకు అనుగుణంగా యీ ఆర్. టి. సి. ని సంస్కరించి ప్రజలకు ఇతోధికంగా రాకపోకల సౌకర్యం కోసం సహాయం చేయవలసిన గురుతర బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. లేకపోతే యీ చార్జ్ కాంగ్రెస్ వారి మీద పెట్టినట్లుగా వారి మీద కూడా పెట్టడం వారు బోన్ లో నిలబడడం ప్రజలు అడగడం అనేది జరుగుతుంది. దీనికి సంబంధించి హైర్ల విషయంలో ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పినారు. అందువల్ల ఒక చిన్న విషయాన్ని ఆలోచిస్తే మోటారు వాహనాలపై పన్ను విధించడానికి ప్రయత్నం చేశారు, అది ఆర్డినెన్స్ ద్వారా కక్కుర్తి పడి తెచ్చినారు, ఉభయ సభలు జరుగుతున్న విషయం మీకు తెలియనిది కాదు. అటువంటి నిర్ణయాత్మక శక్తి మీకు ఉంది. అది ఫలానా రోజున జరగబోతోందని నిర్ణయించినారు. దానికన్నా ముందు రూ. 8 కోట్లు వాహనాల పన్నుల కోసం అని ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయడం అన్నది చూస్తే అసలు ప్రజల సమస్య కన్నా ఆర్డినెన్స్‌ల ద్వారా ప్రజల పైన పన్నులు వేసి వసూలు చేయడానికి గల తాపత్రయం ప్రభుత్వానికి యేదైతే ఉందో యీ విషయంలో కానరావడం లేదని అర్థం అవుతున్నది. అందువల్ల ఉభయ సభలు జరుగుతున్న సమయంలో వారు త్వరపడి కక్కుర్తి ఆర్డినెన్స్‌ల ద్వారా ప్రజల పైన మోటారు వాహనాల పన్నుల పేరుతో రూ. 8 కోట్ల వరకు పన్నులు విధించడం ఆంధ్ర దేశం లో ఉన్న 8 కోట్ల మంది ప్రజలు హర్షిస్తారని అనుకుంటే పొరబాటు., అవుతుంది. అదే విధంగా ఓట్ అన్ ఎక్కౌంటు తో బస్సుల చార్జీలు పెంచము అని అన్నారు. అట్లాగే ఇతర పన్నులు కూడ ప్రజల మీద మోపము అని అన్నారు. కాని సర్‌చార్జి ముద్దుపేరు పెట్టి ప్రజలను మభ్యపెట్టి బస్సు చార్జీలు పెంచలేదని అంటే యీ భారాన్ని కూడా ఈ మూడు నెలల క్రితం ఉన్న రేటుకు యీ రేటు యెందుకు పెరిగింది అనేది ప్రజలు గ్రహించక పోలేదు. ఈ ఆర్. టి. సి. రంగంలో కీర్తిని చెవ్వు కోవడానికి

పాతపాట పాండేదే పాడడం జరుగుతోంది; కాని అంతకన్నా మెరుగులు దిద్దేది కనిపించడం లేదు. గ్రామాలలోనికి వెళ్లేటటువంటి బస్సులురోడ్డు ఉన్న చోటికి పోవాలని అడిగితే మొట్టమొదట ఆర్.టి.సి. ఉద్యోగస్తులు అక్కడకు పోయి చూడడం. చూసిన తర్వాత డబ్బులుఎగ్గొట్టకపోతే డిన్నర్ల పేరుతో డబ్బులు కాజేయడం యిది ఆరోజులలో చూసినాము; మరి యీ రోజులలో కూడా యథా ప్రకారంగా యథా కార్య సిద్ధిరస్తు అన్నట్లు డిన్నర్ల పేర్లతో బస్సులు పోయినప్పుడు సారాయి త్రాగడం, గొర్రెలు కోసుకోవడం, విరీతంగా లంచాలు ముడుపులు చేసుకోవడం ప్రాక్టిస్ జరుగుతోంది. దీనిని అరికట్టకపోతే యేదో రోడ్డు వచ్చింది, బస్సులు వస్తాయి కదా పోతే, ఆ రోడ్లు వచ్చిన తర్వాత గ్రామాలలో యీ బస్సుల కోసం దేవుడు వరం యిచ్చిన పూజారి చెందనీయడు అనే సామెత యిక్కడ పునరావృతం జరుగుతోంది. కాబట్టి యీ విషయాన్ని గమనంలో ఉంచుకోవాలి. ఈ రోడ్డు డెవలప్ మెంటు గురించి ఒక చిన్న విషయం చెప్పాలి. అదేమిటంటే దీనికోసం చాలా డబ్బు పెట్టుకున్నారు. ఆర్. టి. సి గురించి చూడా ఒక చిన్న విషయం చెప్పాలి. ఇటీవలి కాలంలో కొన్ని బస్సు పర్మిట్లు కొత్తగా శాంక్షన్ చేసే విషయంలో కూడా ఆయన ఒక మాట చెప్పారు. మాకు ఒక రిజైటల్ యిచ్చే పద్ధతి ఉంది. ఈ శాంక్షనింగ్ పాలిసీకంగా జరగడమే కాకుండా యితర పక్షపాతంగా జరిగినటువంటి దాని గురించి నేను తెలంగాణా వాడిని కాను, తెలంగాణా ప్రాంతములో ఒక 10, 11, 12 not of 110 దీనిలో నుంచి మిగిలిన ప్రాంతం ఆ విజయవాడ వారికి, యితర వారికి యిచ్చినారంటే నేను దోషం పట్టడం లేదు. కాని ఒకే ఒక గాడిలో పడి పర్యాటం చేసే బండి చక్రం కూలిపోతుంది. కనుక ఇటువంటి విమర్శకు తావు యివ్వకుండా సమానమయినటువంటి సమీక్షా దృష్టి లేకపోతే యీ డిస్క్రిమినేషన్ వల్ల వచ్చే దుష్పలితాలు యేమిటి అన్నటువంటిది లేకపోతే ఒంకెద్దు నడక, గుడ్డెద్దు చేలో మేసినట్లుగా అటువంటి మేసే కార్యక్రమాలు చేస్తే యీ నాడు కాకపోయినా యింకొక రోజున అయినా అర్థం చేసుకుంటారు. దీనివల్ల మనకు తగినటువంటి శాస్తి జరుగుతోందని మనవి చేయడం జరుగుతోంది. కనుక యీ విషయాన్ని పరిశీలించి దీని పరిష్కారంకోసం మనము చూడవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. రోడ్ల విషయంలో, నైజాం కాలంలో ఒక దశ ఉంది. హైదరాబాదు నుంచి ఖమ్మం వెళ్లాలంటే అసలు రోడ్డు లేదు. అళ్వారావుపేట పేరుతో ఆ రోడ్డు నైజాం నవాబు వేయించారు. దానిని యీ నాడు ఏలూరు, యితర జిల్లాలను కలిపే రోడ్లు ఉన్నాయి; లేదా జాతీయ రహదార్లు అయిన నేషనల్ హైవే పేరుతో ఉన్నటువంటి వాటికి డబ్బులు యెక్కువగా పెట్టినారు. జిల్లాలలో ఇంటర్ లింక్డ్ రోడ్లకు తక్కువగా నిధులు కేటాయింపులు జరుగుతున్నాయని అంటే గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి ఈ బస్సు ప్రయాణీకులు వెళ్లడానికి రోడ్ల సౌకర్యం ఉంటే ఆ ఊర్లలో ఉండే ఫ్యూడల్ వ్యవస్థను దెబ్బకొడుతుందా? లేకపోతే ఆ ప్రజల బేక్ వర్డ్ నెస్ను

పోగొట్టడానికి అవరోధంగా తయారు చేసిన లక్షణమా యిది? ఎందుచేతనంటే యిటువంటి లక్షణంతో ఒక బస్సు ఊర్లోకి పోతుందంటే దీనితో ఒక కొత్త రూపం యేర్పడుతుంది. పట్టణాలకు వచ్చే వేడ ప్రజలు లేక కుగ్రామంలో ఉన్న ఫ్యాక్టరీస్ మొదలయిన వెనుకబడిన జాతుల యిళ్ళకు రావడం అక్కడికి వెళ్ళడం, పరిస్థితులు తెలుసుకోవడం, అక్కడ ఉన్నటువంటి సౌకర్యాలు హోస్పిటల్ యితర వాటి లాగా సౌకర్యాలు పొందిన తర్వాత మరల ఇంటికి పోవడం వీటిని చూడడం వారు చేయడం యీ రాకపోకల సౌకర్యాల వల్ల నాగరికత పెరుగుతుందా ?

స్వాతంత్ర్యం వచ్చి 35 సంవత్సరాలు దాటినా ఇంకా ఈ ఇంటర్ లింక్డ్ రోడ్లను అలక్ష్యం చేయడం జరుగుతోంది. కాంగ్రెసు మిత్రుడు చెప్పినట్లుగా, భద్రాచలం, గోదావరి నది ప్రాంతంలోని రోడ్లు మునిగిపోయాయి. వీటిని పర్మనెంటుగా బాగు చేయవలసిన బాధ్యత మన మీద ఉంది. ఖమ్మం నుంచి, ఏటూరునాగారం నదీ తీరంలో గల రోడ్డు ముంపు వచ్చినప్పుడల్లా మునిగిపోతుంది. ముంపు వచ్చినప్పుడల్లా గోదావరి ఆవతల ప్రాంతం మునిగిపోతుంది. భద్రాచలం నుండి వెంకటాపురం వరకు పోవడానికి 8 రోజులు పట్టింది. నీరు నిలిచి పోయి, కలెక్టరు, ఎస్.పి. లాంటి వారు అక్కడ ఉన్నప్పటికీ, ఆ ప్రాంతంలో 8 రోజుల వరకూ రవాణా సౌకర్యం లేదు, ఇది వరకే సర్వే చేసి రోడ్డు వేయాలని అనుకున్నారు. కానీ ఆ రోడ్లు మన పథకాలలో లేవు. ఇది ఎంతో దురదృష్టకరం. ఆంధ్రప్రదేశ్ లోనే పెద్దదైన కొత్తగూడెం కోల్ మైన్స్ సెంటర్ ఉంది పాల వంచలో పరిశ్రమలున్నాయి. అక్కడ పెద్ద ఇండస్ట్రియల్ కాంప్లెక్స్ ఉంది. దాదాపు 2 లక్షల ప్రజానీకం ఉంది. తెలంగాణాకే కాకుండా, జాతికే గర్వ కారణమైన మైన్స్ ఉన్న చోట ఖమ్మం నుంచి భద్రాచలం పోవడానికి, కొత్త గూడెం సమీపంలోని ముర్రేడు వాగు మీద బైపాస్ వేయాలని ఆందోళన చేస్తున్నారు. తెలుగుదేశం సభ్యుడే అక్కడ నుంచి ఎన్నిక అయినాడు. ముంపు వచ్చినప్పుడు ఆద్దరు, ముగ్గురు కొట్టుకుని పోయారు. అధిక జనాభా, రద్దీ గల ఆ ప్రాంతంలో బైపాస్ రోడ్డు వేస్తే, జపాన్ నుంచి వచ్చే మెషినరీకి ట్రాన్స్ పోర్టు సౌకర్యం ఉంటుంది. ప్రమాదకరమైన ఆ వంతెన మీద నుండి కానీ రోడ్ల పై నుండి గానీ ప్రయాణం చేయడం వల్ల లక్షల విలువ చేసే మెషినరీ గంగ పాలు కాకుండా ఉండడానికి అవకాశం ఉంటుంది. దానినే నిర్లక్ష్యం చేయడం దురదృష్టం. ఆ రోడ్డు విశాఖపట్టణం వరకూ పోతుంది. అంతరాయాలను తొలగించి, ఆ రోడ్డుమ మరమ్మత్తు చేయడంలో విఫలత చెందాము. గ్రామీణ ప్రాంతాలలో అన్ని రవాణా సౌకర్యాలను మెరుగుపరచడానికి, చిన్న చిన్న వంతెనలను నిర్మించడం జరిగితే, ఆయా గ్రామాలతో సత్సంబంధాలు పెరుగుతాయి. తద్వారా ప్రజలకు మేలు జరుగుతుంది, నేను ఒక లిస్టు కూడా వేసి ఇస్తాను. రోడ్లు, వంతెనలు సరిగ్గా లేనందువల్ల ఆ గ్రామాలకు పోలేని దుస్థితి ఉంది దీనిని తొలగించవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఈ కార్యక్రమాన్ని శ్రీనివాసులు రెడ్డి గారు చేపడతారని ఆశిస్తున్నాను. వీటి పరిష్కారం చేయగలిగే

2-00 p.m.

కి వారికి ఉంది. ఈ రోడ్ల విషయం లోనూ, గ్రామీణ ప్రజలకు మేలు జరిగే పనుల విషయం లోనూ మేము కూడా అవసరమయితే సలహాలను ఇవ్వ గలము. ఈ రాకపోకల సౌకర్యంలో ప్రజలకు మేలు కలిగేట్లుగా చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నల్లపరెడ్డి. శ్రీనివాసులు రెడ్డి :—అధ్యక్షా, మన రాష్ట్రంలో నేషనల్ హైవేస్ 2,357 కి.మీ. ఉంది. స్టేట్ హైవే 8,815 కి.మి. ఉంది. ఆర్ అండ్ బి కి సంబంధించిన రోడ్లు 25,419 కి.మి. వసంత నాగేశ్వరరావు గారు పంచాయితీరాజ్‌ని అనుకున్నారు. డిస్ట్రిక్ట్ అండ్ అదర్ రోడ్స్ 25,419 కి.మి. ఆర్ అండ్ బి కి చెందినవి అని మనవి చేస్తున్నాము. వెంగళరావు గారి కాలంలో దాదాపు 10 వేల కి.మి. రాష్ట్ర ప్రభుత్వం అంచే ఆర్. అండ్ బి. పంచాయతీరాజ్ నుంచి తీసుకున్న తరువాత ఆర్థికంగా ప్రభుత్వానికి భారం కలిగింది. వాటిని డెవలప్ చేయాలనే ఉద్దేశంతో క్రొత్త రోడ్లను పంచాయతీ రాజ్ నుంచి తీసుకోరాదని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు ఈ ప్రణాళికాంతం లోగా కొత్త రోడ్లను పంచాయతీరాజ్ నుంచి ప్రభుత్వం తీసుకోదని తెలియచేస్తున్నాను. ఈ ఉన్న రోడ్లను స్టాండర్డ్‌కు తీసుకురావడమే కష్టంగా ఉంది. రెండు సంవత్సరాలలో ఏ రకంగానైనా ఈ రోడ్లను స్టాండర్డ్‌కు తీసుకు రావాలనే కోరిక ప్రభుత్వానికి ఉంది. కనకదుర్గ వారధి విషయం చెప్పారు. దీనిని ఫోర్ లైన్ బ్రిడ్జ్‌గా కట్టాలనే ఆశ ప్రభుత్వానికి ఉంది. కానీ అందుకు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోలేదు. భవిష్యత్తులో ఫోర్ లైన్‌గా కట్టుకుని, ప్రస్తుతానికి టూ లైన్‌గా చేసుకోవచ్చునని అనుకున్నా దీనికి కూడా కేంద్రం ఒప్పుకోలేదు. అందువల్లనే టూ లైన్ బ్రిడ్జి కట్టాలని నిర్ణయించి, టెండర్లు పిలిచాము. ఇప్పుడు రూ. 85 లక్షలు కేటాయించమని అంటున్నారు. కానీ రూ. 810 లక్షలు హైవేస్‌కు ఉంది. దీనిలోనే సర్దుకోవాలి. రూ. 85 లక్షలు ఖర్చు పెట్టుకోగలిగితే, రూ. 800 లక్షలలో ఇంకా సర్దుకునే అవకాశం ఉంటుంది. ఏ పరిస్థితులలోనూ ఈ కనకదుర్గ వారధిని 3 సంవత్సరాలలో పూర్తి చేయాలని ఆశిస్తున్నాము. 82-83 లో ఫిగర్ ఎరిగిందని అన్నారు. సమరసింహా రెడ్డి గారు అన్న ఈ మాటను నేను కూడా ఒప్పుకుంటున్నాను. దాదాపు రెండు కోట్ల చిల్లర ఖర్చు కాలేదు. రాష్ట్ర వరిధిలో రూ. 10.77 కోట్లు ఖర్చు కానటువంటి విషయం యదార్థమే. గత సంవత్సరం రూ. 10.77 కోట్లు ఇస్తే, ఈ సంవత్సరం రూ. 14.95 కోట్లు కేటాయించడం జరిగింది. రాష్ట్ర పరిధిలో ఉన్న రోడ్లకు, స్టేట్ హైవేస్‌కు, జిల్లా పరిషత్ రోడ్లకు, ఒరిజినల్ వర్క్స్ కేక్ చేయడానికి గాను, ఈ పెంపు జరిగిందని మనవి చేస్తున్నాను. జిల్లా పరిషత్ రోడ్లను ఆర్ అండ్ బి తీసుకోవాలని సభ్యుల వద్ద నుండి ఎక్కువ వత్తిడి వస్తోంది. పంచాయతీ శాఖ నిర్వహించే రోడ్లకు గాను, కొంత వరకూ ఫండ్స్ కాగానే వస్తున్నాయి. ఎందుకంటే ఎన్.ఆర్.ఇ.పి.కానీ, మినిమం నీడ్స్ ప్రోగ్రామ్ అయితేనేమి, రూరల్ రోడ్స్ అయితే నేమి, జిల్లా పరిషత్‌కు వచ్చే 20 ఎక్స్.పి. అయితే. నేమి,

సమితులకు వచ్చే 40 ఎన్.పి. అయితే నేమి, ఎన్నో రకాల గ్రాంట్స్ వారికి వస్తున్నాయి. ఇంకా పెంచాలంటే కష్టము. అందు వలనే రెండు సంవత్సరాల వరకూ ఆర్. అండ్ బి. ని తీసుకోమని వత్తిడి చేయరాదని కోరుతున్నాను.

స్కూల్ భవనాలు:—విద్యాశాఖమంత్రి గారు మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఈ పాఠశాల భవనాలకు గాను రూ.1010.00 లక్షలను కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం ఈ స్కూల్ భవనాల నిర్మాణం ఎక్కువగా జరగాలని ఎంతో మంది ఆతృత పడుతున్నారు. ఈ సంవత్సరం భవన నిర్మాణం అధికంగానే జరగగలదని మనవి చేస్తున్నాను. సిమెంటు కొరత వలనే ఆలస్యం జరుగుతోంది. కేంద్రం ఇచ్చే కోటా సరిపోనందువలన ప్రభుత్వ పరంగా జరిగే పనులకు కొంత అంతరాయం కలుగుతోంది, అది అంగీకరించవలసినదే. నేను అంగీకరిస్తున్నాను. సిమెంటు కొరత లేకపోతే మాత్యం లేకుండా చేయడానికి ఇంకా అవకాశం ఉంటుంది. ప్రతి సభ్యులు తమ నియోజక వర్గాలలోని రోడ్ల గురించి ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే ఆలోచనలో ఉంది, ఆర్ అండ్ బి రోడ్లను అభివృద్ధి చేయాలనే ఆలోచనలో ఉంది. ఆర్థిక పరంగా ఉండే పరిస్థితిని బట్టి ఇంప్రూవ్ చేయడానికి కాని బ్లాక్ టాప్ చేయడానికి కాని ప్రయత్నం చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. తడ నుంచి ఇచ్చాపురం రోడ్డు విషయం చాలా మంది మాట్లాడారు. నేను శాసన సభ్యునిగా ఉన్నప్పుడు ఈ విషయమై ప్రశ్న వేసిన వాణ్ణే నేను మంత్రి అయిన తరువాత కేంద్ర ప్రభుత్వంలోని కన్సర్నడ్ మినిస్టర్ గారికి డి. వో లెటరు వ్రాసాను. ఇంత పెద్ద కార్యక్రమాన్ని మేము చేపట్టలేమని వారు వ్రాసిన తర్వాత కూడా రీకన్సిడర్ చేయాలని వ్రాయడం జరిగింది, ప్రతిపక్ష సభ్యులు కాని ప్రభుత్వ పక్ష సభ్యులు కాని ఈ రోడ్లను కేంద్ర ప్రభుత్వం నుండి సాధించ గలిగితే సముద్ర తీర ప్రాంతంలో నివసించే జాలర్లు వంటి వేల ప్రజానీకానికి వెసులుబాటు కలిగిన వారికి ఎంతో ఉపయోగపడే రోడ్లు అని మనవి చేస్తున్నాను. తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పటలు భవనాల విషయమై ప్రస్తావించారు. ఇది మెడికల్ హెల్త్ బడ్జెటుకు సంబంధించినది. కన్స్ట్రక్షన్ వైపు ఆర్ అండ్ బి చూస్తుంది కాని బడ్జెటు కేటాయింపులు వారి నుంచి రావాలి. మెడికల్-హెల్త్ బడ్జెటులో ఎంత ఇచ్చినప్పటికి తప్పకుండా దానిని సద్వినియోగం చేయడానికి సిద్ధంగా ఉంటామని మనవి చేస్తున్నాను. జాతీయ రహదారులకు చూపించిన 12.76 లక్షలు చాలదని ప్రస్తావించారు. అవి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు. వారిని మరల పెంచాలని కోరడం జరుగుతుంది. జాతీయ రహదారులనేవి కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉండేవి కనుక వారు ఇచ్చిన నిధులను మాత్రమే ఖర్చుచేయవలసి ఉంటుంది. కొంతమంది కొత్త రోడ్ల ఫర్మిషను చేపట్టడం లేదని చెప్పారు. సాధారణంగా సెంట్రల్ రోడ్డు ఫండు, ఇంటర్ స్టేట్ రోడ్డు కౌన్సిలు వారు మంజూరు చేసినవి తప్ప పంచాయతీ రాజ్ శాఖ వారే వివిధ రీతులలో చేపట్టవలసిన కార్యక్రమం. పంచాయతీ రాజ్ డిమాండు వచ్చినప్పుడు

ఈ విషయం ప్రస్తావిస్తే మంచిదని మనవి చేస్తున్నాను. కొంతమంది సభ్యులు కేట్లు గిట్టుబాటు కావడం లేదని అందువల్ల ఎవరూ ముందుకు రావడం లేదని చెప్పారు. కేట్లు ఇటీవలనే రివైజ్ చేసారు. ఇప్పుడు రీజనబుల్ రేట్లు ఉన్నట్లే అనిపిస్తుంది. ఒక శాసన సభ్యుడు బైపాస్ రోడ్డు గురించి చెప్పారు. అది ఎట్లా పోవాలో మంత్రులు చెబుతున్నారని అన్నారు. నేను మాత్రం ఏ బైపాస్ రోడ్డు గురించి ఎవరి భూముల మీంచి పోవాలని ఆదేశించ లేదు. వారు చెప్పిన రోడ్డు విషయమై ఎలైన్‌మెంట్ ఏ విధంగా చేయాలనే దానిపై ఎగ్జామిన్ చేయడం జరుగుతోంది. కొంత మంది శాసన సభ్యులు ఛీన్నా భిన్నా భిన్నా యాలు వెలిబుచ్చారు కనుక చీఫ్ ఇంజనీరు నుంచి రిపోర్టు అడగడం జరిగింది రిపోర్టు వచ్చిన తరువాత ప్రభుత్వం పరిశీలించి న్యాయంగా ఎలైన్‌మెంట్ చేయడం జరుగుతుందని హామీ ఇస్తున్నాను. కాకినాడ పోర్టులో లైసెన్సు లేని డ్రైవర్లు బోట్లు తోలుతున్నారని చెప్పారు. అటువంటివి జరగడం లేదు. పోర్టు అధికారులు చెక్ చేయడం జరుగుతోంది. ఎవరైనా అటువంటి వారుంటే వారికి రూ. 50 ల నుంచి రూ. 500 ల వరకు జరిమానాలు వేస్తున్నారు. లైసెన్సులున్న వారే బోట్లు తోలుతున్నారు. మచిలీపట్నం రేవు అభివృద్ధికి 20 లక్షలు కేటాయించాము. రెండు మూడు సంవత్సరాలుగా అక్కడ ఓడలు పోవడం లేదు. 28వ తేదీ ప్రొసీడింగ్స్‌లో ఈ నెలలో తొలి ఓడ బైలు దేరుతోంది, మచిలీపట్నం రేవును పునరుద్ధరిస్తాం అని చెబుతున్నాను. కాకినాడ పోర్టు విషయం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటాము. అందుకు 45.30 లక్షలు కేటాయించడం జరిగింది. ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమాలన్నీ చేపట్టడం జరుగుతుంది. ఈ నాడు ప్రతిపాదించిన డిమాండును యథాతథంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. సత్యనారాయణ :— అధ్యక్షా, ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు గురించి రోడ్డు రవాణా సంస్థ గురించి గౌరవ సభ్యులు అనేక విషయాలు చెప్పారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటులో అవినీతిగా ఉందని చాలా నిర్ణయాలకు భిన్నంగా తీసుకోడం జరిగింది; ఆఫీసులలో సర్‌ప్రైజ్ చెక్స్ చేయడం జరిగింది చాలా మంది ఆదుపులోనికి వచ్చింది. ఇంకా రావలసి ఉంది. బాగా అవినీతికి అలవాటు పడ్డ వాతావరణంలో అవినీతిని త్వరగా తుడిచేసెట్టలేం అనేది యదార్థమైన విషయం. ఇక్కడ కాదు కాని మరొక మీటింగ్‌లో వచ్చింది. కమిషనరును ఇల్లా అధికారిని తీసుకువెళ్ళి ఎంపిఐ అవినీతి పనులు చేస్తున్నాడని లైసెన్సులు ఇవ్వడంలో దుర్మార్గంగా చేస్తున్నాడని ఫిర్యాదు వస్తే ఆఫీసు చెక్ చేసినప్పుడు అక్కడ లేకుండాపోతే, ప్రక్క గదిలో కుటుంబం ఉంటే కీ తీసుకుని చూస్తే అవినీతి బైట పడింది. ఇటువంటి వాతావరణంలో ప్రయత్నం చేస్తున్నప్పుడు గౌరవ సభ్యులు కూడా ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. అందుకాని ఇటువంటి ప్రయత్నాలను కించపరచడం మంచిది కాదు. సమరసింహారెడ్డిగారు బిల్ ఫరేటిని తగ్గించి, ఇప్పుడు జరుగుతున్న ఎగవేతను అరికడితే, చాలా ఆదాకలుగుతుందని సలహా చెప్పారు. ఈ విషయంలో చెక్

పోస్టులకు అదనంగా పెట్టి, ఎఫెక్టివ్‌గా ఎగవేతను అరికట్టడానికి ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను కూడా వేయడం జరిగింది. అందుకు అదనంగా పోస్టులను కూడా శాంక్షన్ చేసాం. తీసుకోవలసిన చర్య ప్రభుత్వం తీసుకుంటున్నదని చెబుతున్నాను. నేషనలైజేషను గురించి, 1977 నుంచి నేషనలైజేషన్ ఆగిపోయి ఉంది. మొట్ట మొదట తెలంగాణాలోని నేషనలైజ్డు ఏరియాల నుంచి ఇతర ఏరియాలకు జాతీయం చేసి తరువాత కడప రూట్లను విజయవాడ సిటీ రూట్లను తీసుకుని విచారించి అబ్జెక్షన్స్ విని ప్రభుత్వం ఆపుృవ్ చేసి ఆర్టీసికి పంపించింది. ఆర్టీసి వారి వద్ద వనరులు లేక తగిన బస్సులు లేక ఆలస్యమైనది. జూలై 6 నుంచి అమలు చేయాలని 107 బస్సులను కడపకు తీసుకుపోవడం జరిగింది. ఇంతలో కోర్టు స్టే తెచ్చారు మాకు నష్టం వస్తున్నదని. ఆర్టీసికి నష్టం వస్తున్నదని చెప్పిన మీద వారి నుంచి రోజుకు రూ. 4,000ల చొప్పున కోర్టు వారు కట్టించుకుంటున్నారు. ఇప్పటికే అంతా సిద్ధంగా ఉందని చెబుతున్నాను. విజయవాడకు సంబంధించి ఇన్‌ఫ్రా స్ట్రక్చరల్ ఫెసిలిటీస్ కోసం డిపోలు కడుతున్నారు. నవంబరు, డిసెంబరుల నుండి బస్సులు జాతీయం చేయబడతాయి. ఇంకా చేసుకోవలసిన అవసరం ఉంది. మాపని ఎవరో మీసాలున్నవాడు చేస్తే గడ్డం ఉన్న వాణ్ణి పట్టుకున్నారు అన్నట్లు ఉంది. 1978 నుంచి జాప్యం జరుగుతున్నప్పటికి ఈ ప్రభుత్వం వచ్చిన కొద్ది కాలంలోనే 250 బస్సులను రూట్ల మీద పెట్టడానికి అపుృవ్ చేసింది. 1.20-p.m.

నెల్లూరు, ప్రకాశం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో మిగతా రూట్స్‌ని జాతీయం చేయవలసిన అవసరం వుంది. ఆర్థికపరిస్థితిని బట్టి వరసగా చేసుకొంటూ పోతాము. బస్‌లు మంచిగా లేవు, సమయానికి రావు, మధ్యలో ఆగిపోతాయి అని సభ్యులు ఎన్నో విమర్శలు చేశారు. బస్‌లు పాతవి కావడం కారణం. 1200 బస్‌లలో పోయినసారి 600 బస్‌లను మార్చివేయడం జరిగింది. ఇప్పుడు మరొక 750 బస్‌లు క్రొత్తవి వేస్తున్నాం. పాత బస్‌లు మార్చివేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. కొత్త రూట్స్ తీసుకొనవలసిన అవసరం వుంది. ఈసారి 1200 బస్‌లకు ఆర్డరు యిచ్చాము. తయారవుతున్నాయి. వాటిని మార్చిలోపల ప్రవేశపెట్టడం జరుగుతుంది. 750 బస్‌లు పెట్టాము. మిగతా బస్‌లు వస్తాయి. కొత్త రూట్స్‌కి సంబంధించి వున్న అబ్జెక్షన్స్‌ని విని వీటిని చేస్తాము. ఆర్థికపరిస్థితిని బట్టి తీసుకొనడం జరుగుతుంది బస్‌లు సమయానికి రావు అనేది వాస్తవమే. స్వర్ణోత్సవములు చేసుకొంటున్నాము. 76,000 సిబ్బంది గల సంస్థ యిది. ఆసేక యూనియన్స్ వున్నాయి. ఏమాత్రము మందలించినా హక్కులు అంటారు. అదుపు తప్పిన వాతావరణం అక్కడ వేరుకుపోయి వుంది. జాగ్రత్తగా సవరణ చేస్తున్నాం. 6 గంటల పైన 1 గంట ఎక్కువ వని చేస్తే సమయానికి రావడం జరుగుతుంది, అలా చేయాలంటె చేయము అని వరంగల్లులో స్ట్రయిక్ నోటీస్ యిచ్చిన పరిస్థితి వుంది. ఆర్. టి. సి. అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. వివరణలోని 15 అంశాలలోని 2 అంశాలలో లోపాలు వున్నట్లు సమరసింహారెడ్డిగారు చెప్పారు. మిగతా వాటి విషయం

చెప్పలేదు. 67 కోట్లు నష్టము వుండేది ఈ సంవత్సరం పూర్తిగా నష్టము లేకుండా పోయే పరిస్థితి వస్తుందనే నమ్మకము వుంది. దీనిని ప్రశంసించవలసిన అవసరం ఎంతైనా వుంటుంది. ఉన్న అధికారులు నియామకము జరుగుతున్నది. 1975 నుంచి పోస్ట్స్ శాంక్షన్ అయి వున్నాయి. కొన్ని ఫిల్‌అప్ అయినాయి. కొన్ని ఫిల్ అప్ కాకుండా వున్నాయి తప్ప కొత్త పోస్ట్స్ ఏమీ శాంక్షన్ చేయలేదు. సైజ్ పెరిగింది విభజన చేసి జనరల్ మేనేజర్స్‌ని పోస్ట్ చేయవలసిన అవసరం వుందని వన్ మ్యాన్ కమీషన్ రికమెండ్ చేసింది. కొన్ని పోస్టులు క్రియేట్ చేసుకోవాలి. ప్రభుత్వం పారపాటు చేసినది ఏమీ లేదు. నిర్లక్ష్యము చేసినది ఏమీ లేదు. పెద్ద సంస్థ కనుక ఇది సమంజసముగా వుందని భావిస్తున్నాం. చాల విధాల పొదుపు పాటిస్తున్నాం. ఏవరేజి ఫైర్ లైఫ్ 69 వేల నుంచి 88 వేల కి. మీ. కు వచ్చింది. ప్యూయల్ కన్‌సమ్షన్‌లో చాల అభివృద్ధి కన్పిస్తోంది. బస్ స్టాఫ్స్‌లో 1 పాయింటు తగ్గింది. ఆ నివల్ల 6.7 కోట్లు మిగులుతుంది. బస్‌లలో పరిశుభ్రత లేదన్నారు. దానికి వివిధ కారణాలున్నాయి బస్‌ల రాకపోకల సమయం ప్రకారం వుండాలని, సిబ్బంది మర్యాదగా వుండవలసిన విషయం పైన శ్రద్ధ తీసుకోవాలని స్వర్ణోత్సవాల సందర్భములో నిర్ణయం తీసుకొనడం జరిగింది. సిటీ బస్‌లలో కండక్టర్స్ పరిస్థితి మరీ దైన్యముగా వుంది. రోజూ 2000 ప్రయాణీకులకు సమాధానం చెప్పవలసివుంటుంది. వారి ఓపికకు మెచ్చుకోవాలి. వారికి కూడ అవసరమైన ట్రెయినింగ్ యివ్వడానికి ఆలోచిస్తున్నాం. ఎట్లా ప్యూయల్ తక్కువ కన్‌స్యూమ్ చేయాలి, ఏవిధంగా నడిపితే బస్‌లు చెడిపోకుండా వుంటాయనే విషయాల మీద డ్రైవర్స్‌కి క్లాసెస్ పెడుతున్నారు. వారికి ట్రెయినింగ్ వద్దనే డిమాండ్ వుంది. ఫేర్స్ పెంచారన్నారు. ఫేర్స్‌ని పెంచాలని ప్లానింగ్ కమీషన్ చెప్పినా, ఎక్స్‌పర్ట్ కమీషన్ చెప్పినా, ప్రభుత్వ కార్యదర్శి చెప్పినా పెంచకూడదని ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిర్ణయం తీసుకొని కొద్ది మార్పులు చేయడం జరిగింది. దానివల్ల 6 కోట్ల ఆదాయం మాత్రమే వస్తుంది. ఇదివరకు 10 కి. మీటర్లు ప్రయాణం చేసేవారు ఒక రూపాయి చెల్లిస్తూ వుంటే ఇప్పుడు 80 పైసలు చెల్లిస్తే చాలు. ఇదివరకు వాణిజ్యపు సరుకులు తీసుకుపోవడానికి యిబ్బందిగా వుండేది. ఇదివరకు 20 కిలోల బియ్యము తినడానికి తీసుకొనివెళ్ళే అవకాశం వుండేది. ఇప్పుడు 80 కిలోలు చేశాము. లగేజికి సంబంధించి పెంచిన మార్పువల్ల చాల సదుపాయముగా వుంది ప్రజలు చాల సంతోషపడుతున్నారు. బస్టీలకు దగ్గర వుండే పల్లె ప్రజలు ఎంతో సంతోషపడుతున్నారు. ఇది ఒక విధంగా సౌకర్యమే అని చెప్పవచ్చు. వేజెస్ 55.78 శాతం పెరిగితే ప్యూయల్ ధర 82 శాతం పెరిగింది. టైర్స్ ధర 1974-75 లో 1091 వుంటే

2-30 p.m ఇప్పుడు 2882 కి పెరిగింది అంటే 164.16 శాతం పెరిగింది. వేజెస్ 206 పర్సంటు పెరిగితే రేట్స్ మాత్రం 57 పర్సంటు పెరిగాయి కనుక రేట్లు పెంచారనేందుకు వేయకూడదని మనవిచేస్తున్నాను. వేజెస్ పెరిగినా ఇతరత్రా పొదుపు చేసి ప్రయాణీకులకు సౌకర్యాలు కలుగ చేయడానికి

ఆర్.టి.సి. కృషి చేస్తున్నది. గ్రామగ్రామానికి బస్సు అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత బస్సులు పెంచింది కాని తగ్గించలేదు. వర్షా కాలంలో కొన్ని రూట్స్‌లో బస్సులు పోలేని చోట్ల మాత్రం విత్‌డ్రా చేయడం జరుగుతున్నది. ఈ సంవత్సరం గ్రామాలకు లింక్ సర్వీసులుగా 100 బస్సులను వేయాలని నిర్ణయించడం జరిగింది. రామమోహనరావుగారి మీద విమర్శలు వచ్చాయి. వారిని నేను వచ్చినప్పటినుండి చూస్తున్నాను. వారు వచ్చినప్పటినుండి ఆర్.టి.సి. కి మేలు జరిగింది. వారి ప్రయత్నాల వల్ల ఈనాడు నష్టం లేకుండా నడుస్తున్నది. గౌరవసభ్యులు చేసిన సూచనను దృష్టిలో పెట్టుకొని వారు చెప్పిన విషయాలపై చర్యలు తీసుకుంటామని, వ్రాత పూర్వకంగా మాకు పంపినా చర్యలు తీసుకుంటామని మనవిచేస్తూ ఈ డిమాండును ఆమోదింపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :—మొదెడ్స్‌కు టాక్స్ ఎగ్జెమ్షన్ గురించి అడిగాను. లారీ టాక్స్‌పోర్టును బ్యాన్ చేసే విషయం అడిగాను.

శ్రీ ఎన్. సత్యనారాయణ :—తప్పకుండా చూస్తాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :—సెంట్రల్ రోడ్ ఫండ్ తెలంగాణా, రాయలసీమ, ఆంధ్రాకు రూ॥ 1 రేషియోలో పంచితే బాగుంటుంది. దానిలో విచక్షణ పున్నట్లు తెలుస్తున్నది. దానిపై క్లారిఫికేషన్ కావాలి.

నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—ఆ రేషియో లేదు. తెలంగాణాలో పూర్తిగా తీసుకోవడం జరుగుతుంది. ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ప్రయత్నం జరుగుతుంది.

Mr. Speaker :— The question is :—

To reduce the allotment of Rs. 12,04,30,000/— for Transport Department by Rs. 100/—

Transport ఆఫీసుల్లో జరుగుచున్న అవినీతిని అరికట్టడానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 12,04,30,000/— for Transport Department by Rs. 100/—

పల్లె, పల్లెకు ఆర్.టి.సి. బస్సు అనే పేర, ఇదివరలో నడిపిన చాలా బస్సులను ఆపుచేయుచున్నదానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 12,04,30,000/— for Transport Department by Rs. 100/—

సవరింపు పేరిట, ఆర్.టి.సి. బస్సు చార్జీలను పెంచి, ఆర్.టి.సి. రూట్‌లో ప్రైవేటు బస్సులను అరికట్టకుండా ఉన్నందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 12,04,30,000/— for Transpo Department by Rs. 100/-

నిర్ణయించిన రేటు ప్రకారం నాంపల్లి, సికింద్రాబాద్ రైల్వే స్టేష వద్ద, బస్సు డిపో వద్ద ఆటోలు ప్రయాణికులకు రాకున్నా, తగుచర్య తీసుకో దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 12,,04,30,000/— for Transpo Department by Rs. 100/-

For failure of Government and (RTC) Corporation to ear profits and taking proper steps to improve the earnings and also fc not bringing financial stability to the R.T.C.

To reduce the allotment of Rs. 12,04,30,000/— for Transpo Department by Rs. 100/-

వల్లగొండ, నార్కట్‌పల్లి, సూర్యాపేట ఆర్.టి.సి. డిపోలనుండి నడి బస్సులు గంటలకొలది లేటు నడుపుతూ, పలుమార్లు ట్రిప్పులు రద్దుచేస్తు ప్రయాణికులను ఇబ్బంది చేస్తున్నా, తగు చర్యలు తీసుకోని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 12,04,30,000/— for Transpo Department by Rs. 100/-

నల్లగొండ జిల్లాలోని మామిడాల, మంగలపల్లి, చందుపట్ల, చెరు అన్నారం, పనిపాకల, ఉత్తటూరు, చందంపల్లి మొదలగు గ్రామాలకు నడుప చున్న ఆర్.టి.సి. బస్సులను ఆపుచేసినదానికి నిరసనగా,

To reduce the allotment of Rs. 12,04,30,000/— for Transpor Department by Rs. 100/-

శాసన సభ జరుగబోవుముందు ఆర్డినెన్సు ద్వారా వాహనాలపై పన్ను పెంచినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 12,04,30,000/— for Transpor Department by Rs. 100/-

జాతీయ రహదారులపై రోడ్ రవాణా సంస్థకు నష్టం కలిగిస్తూ పోటీగ నడుపుచున్న టూరిస్టు బస్సులను అరికట్టటలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 12,04,300,00 for Transpor Department by Rs. 100/-

జంటనగరాల సిటీ బస్సులలో స్త్రీలకు 40% సీట్లు రిజర్వు చేస్తున్నామ పోకటించి 8 మాసాలు దాటినా యింతవరకు అమలు పర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 12,04,30,000 for Transpor Department by Rs. 100/-

విజయవాడ దరఖాస్తుదారుల విషయంలో జాతీయ పర్మిట్లు యిచ్చే సందర్భంలో పక్షపాతంగా వ్యవహరించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 12,04,30,000 for Transport Department by Rs. 100/-

కొన్ని జిల్లాలలో బస్సుల జాతీయకరణ వర్గీకటించి నెలలు దాటినా వాటి విషయంలో ఆలస్యం చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 12,04,30,000 for Transport Department by Rs. 100/-

పంటనగరాలలో ముఖ్యంగా రాంనగర్ ఏరియానుండి అసెంబ్లీకు వచ్చే ఉద్యోగుల కొరకు అదనంగా బస్సులు వేయుటలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 12,04,30,000 for Transport Department by Rs. 100/-

శ్రీకాకుళం జిల్లాలో ప్రజావసరాలకు తగినంతగా బస్సు సౌకర్యాలు కల్పించుటలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 12,04,30,000 for Transport Department by Rs. 100/-

కృష్ణాజిల్లా మండవల్లి తాలూకాలోని హరిజన గ్రామమైన మూడు తాళ్ళ పాడు గ్రామమునకు రోడ్డు రవాణా సంస్థ అధికారులు ఎన్నిసార్లు చూచినా గుడివాడనుండి బస్సు సౌకర్యం కలిగించనందుకుగాను—

To redue the allotment of Rs. 12,04,30,000 for Transport Department by Rs. 100/-

కృష్ణాజిల్లా గుడివాడ బస్సు డిపోనుండి మండవల్లి, మూడుతాళ్ళపాడు, నుచ్చుమిల్లి, చితపాడు మీదుగా ఏలూరుకు బస్సు సౌకర్యం ప్రవేశపెట్టనందుకు గాను.

To reduce the allotment of Rs. 12,04,30,000 for Transport Department by Rs. 100/-

పంటనగరాలలో ప్రజావసరాలకు తగినట్లుగా బస్సులను నడుపుటలో విఫలమైనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 12,04,30,000 for Transport Department by Rs. 100/-

కృష్ణాజిల్లా మండవల్లి తాలూకా కేంద్రమైన మండవల్లిలో బస్సు ప్రయాణీకుల షెల్టర్ నిర్మాణమునకు స్థలం 2 సం॥ల క్రితమే యిచ్చినప్పటికి యింత వరకు నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 12,04,30,000/- for Transport Department by Rs. 100/-

దివి తాలూకా కేంద్రమైన అవనిగడ్డలో బస్సు డిపోను, షెల్టరును వెంటనే నిర్మాణము పూర్తి చేయనందులకు.

To reduce the allotment of Rs. 12,04,30,000/- for Transport Department by Rs. 100/-

హైదరాబాదులో నడిచే బస్సులకు 200 పైగా సరిగా అద్దాలు కిటికీలు లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 27,04,84,000/- for Public Works by Rs. 100/-

To protest against inferior quality of works on Roads and Buildings and Projects resulting bad roads and leakage in buildings and washing away of Projects.

To reduce the allotment of Rs. 27,04,84,000/- for Public Works by Rs. 100/-

రాష్ట్రంలో ఎన్నో పెద్ద పెద్ద ప్రాజెక్టుల నిర్మాణం పనులను అత్యంత సమర్థవంతంగా పూర్తి చేసిన రాష్ట్ర నిర్మాణ సంస్థ రద్దుకు ఉత్తర్వులు జారీ చేసినందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 27,04,84,000/- for Public Works by Rs. 100/-

అవనిగడ్డలో ఎప్పుడో నిర్మాణం ప్రారంభించిన ఆర్ అండ్ బి గెస్టు హౌస్ ఇంతవరకు పూర్తి చేయనందులకు—

To reduce the allotmet of Rs. 27,04,84,000/- for Public Works by Rs. 100/-

కృష్ణా జిల్లా దివి తాలూకాలో సముద్రతీర ప్రాంతంలోను, కృష్ణానది తీరప్రాంత గ్రామాలకు రక్షణ కొరకు కరకట్ట బలిష్టంగాను, ఏర్పాటు చేయ నందునను, కరకట్ట లేని ప్రాంతంలో కరకట్ట నిర్మాణం చేపట్టనందుకుగాను—

To reduce the allotment of Rs. 27,04,84,000/- for Public Works by Rs. 100/-

కృష్ణాజిల్లా కైకలూరు టౌన్‌లో రహదారులు, భవనాల శాఖ వారు వసతి గృహాన్ని ఏర్పాటు చేయనందుకు.

To reduce the allotment of Rs. 27,04,84,000/- for Public Works by Rs. 100/-

వాయత్ నగర్‌లోని అంబర్ పేట గెస్ట్‌హౌస్‌లో నీటి వ్యవస్థ సరిగా లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 27,04,84,000/- for Public Works by Rs. 100/-

వాయత్‌నగర్ తాలూకా కాటసింగారం గ్రామంలో వైద్యశాలకు బిల్డింగు కట్టి మూడు సంవత్సరాలు అయినా వారికి ఇంతవరకు బిల్డింగు అప్ప గించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 27,04,84,000/- for Public Works by Rs. 100/-

వాయత్‌నగర్ తహసిల్ కార్యాలయము కట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 27,04,84,000/- for Public Works by Rs. 100/-

వాయత్ నగర్ జూనియర్ కాలేజి నిర్మాణము చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 2,25,14,000/– for Minor Port Development by Rs. 100/–

రాష్ట్రంలోని చిన్న రేవుల అభివృద్ధికి నిధులు అధికంగా కేటాయించ నందుకుగాను.

To reduce the allotment of Rs. 2,25,14,000/– for Minor Port Development by Rs. 100/–

మచిలీపట్టణం రేవును అభివృద్ధి పరచుటలో నిర్మాణ కార్యక్రమములు చురుకుగా సాగనందులకు.

To reduce the allotment of Rs. 112,71,73,700/– for Road Development by Rs. 100/–

జిల్లా అంతరంగిక రోడ్లు అధ్వాన్న పరిస్థితిలో ఉన్నా సక్రమ నిర్వాహణకు తగిన నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 112,71,73,700/- for Road Development by Rs. 100/–

కృష్ణా జిల్లా బంటుమిల్లి తాలూకాలో లక్ష్మీపురం వద్ద వంతెన నిర్మాణం చేసి సముద్రతీర ప్రాంతమందున్న మత్స్య పారిశ్రామికులకు రవాణా సౌకర్యం కలిగించుటకు ప్రత్యేక శ్రద్ధ వహించనందుకుగాను.

To reduce the allotment of Rs. 112,71,73,700 for Road Development by Rs. 100/–

వరంగల్లు జిల్లా వర్ధన్న పేట నియోజకవర్గంలో రంగాయిపేట నెక్కొండ, ఉకట్ల మునిసిల్ల రోడ్డు ఆర్. అండ్ బి వారు మెటల్ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 112,71,73,700/– for Road Development by Rs. 100/–

కృష్ణాజిల్లాలో (1) బందరు నుండి కమ్మవారి చెర్వు, (2) బంటుమిల్లి నుండి లక్ష్మీపురం. (3) గుడ్రాయిపాలెం నుండి పెదలంక, (14) వడ్లమన్నాడ నుండి పెదలంక రోడ్ల నిర్మాణం పూర్తిచేసి సముద్రతీర ప్రాంత వాసులకు రవాణా సౌకర్యం కలిగించుటకు శ్రద్ధ వహించ నందులకుగాను.

To reduce the allotment of Rs. 112,71,73,700/- for Road Development by Rs. 100/-

తడ నుండి ఇచ్చాపురం వరకు సముద్ర తీరప్రాంత పొడవునా జాతీయ రహదారి నిర్మించి తీర ప్రాంతవాసులకు రక్షణ, రహదారి సౌకర్యం కలిగించుటకు పథకం చేపట్టనందుకుగాను.

To reduce the allotment of Rs. 112,71,73,700/- for Road Development by Rs. 100/-

నిజామాబాద్ పట్టణంలో రైల్వే క్రాసింగ్ ఓవర్ బిడ్జి నిర్మాణం చేపట్టనందుకుగాను.

To reduce the allotment of Rs. 112,71,73,700/- for Road Development by Rs. 100/-

నిజామాబాద్ జిల్లా భీంగల్ తాలూకాలో నడికుడి వద్ద పెద్ద వాగుపై వంతెన నిర్మాణం చేపట్టనందుకుగాను.

To reduce the allotment of Rs. 112,71,73,700/- for Road Development by Rs. 100/-

నిజామాబాద్ జిల్లా భీంగల్ తాలూకాలో కప్పలవాగుపై వంతెన నిర్మాణం చేపట్టనందుకుగాను.

To reduce the allotment of Rs. 112,71,73,700/— for Road Devolopment by Rs. 100/—

శ్రీకాకుళం జిల్లా సోంపేట నియోజక వర్గంలో కిల్లోయి కాలనీ నుంచి కుసుమాళకొండ గాం, హిమగిరి మీదుగా పలాసా, చీపి నుండి పద్మాపురం, తులసిగాం, బుడార్సింగీకాళింది నగర్ మీదుగా గీడుగురంటి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టనందుకు

To reduce the allotment of Rs. 112,71,73,700/— for Road Development by Rs. 100/—

శ్రీకాకుళం జిల్లా సోమంపేట తాలూకాలో (1) చీపి రోడ్డు, (2) యం యం రోడ్డు (3) యం. ఎఫ్ రోడ్డు (4) కారువ నుండి కంచిలి రోడ్డు (5) కారువానుండి యస్. పెచ్ 6 రోడ్డుకు ఎస్టిమేట్లు శాంక్షన్ అయినా కంట్రాక్టర్లు రావటంలేదనే నెపంతో పనులు చేపట్టనందుకుగాను.

To reduce the allotment of Rs. 112,71,73,700/— for Road Development by Rs. 109/—

శ్రీకాకుళం జిల్లా సోంపేట నియోజక వర్గంలో బుడంబా కాలనీ నుండి భువనాపురం, రాజపురం, వొందికారో గ్రామాల మీదుగా చీపి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టనందుకు.

To reduce the allotment of Rs. 112,71,73,700/— for Road Development by Rs. 100/—

(శ్రీకాకుళం జిల్లా సోంపేట నియోజక వర్గంలో వంశధార నుండి భద్రిపురం, మహాదేవిపూరం, దేవుపురం, పవరసుర్ల మీదుగా కాశీబుగ్గ వరకు సాలకోట నుండి, నూనాగాం– డబరింగి బోగా బండమీదుగా ఎం. ఎం. రోడ్డు 20 వరకు రోడ్డు నిర్మాణం చేపట్టనందుకు—

To reduce the allotment of Rs. 112, 71, 73, 700/— for Road development by Rs. 100/—

దిల్‌సుక్‌నగర్ కొత్తపేట మధ్యలో ఉన్న విజయవాడ రోడ్డుపైన ఉన్న బ్రిడ్జిని వెడల్పు చెయనందుకు నిరసనగా–

(Pause)

The cut Motions were negatived

Mr. Speaker:—The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 27,04,84,000 under Demand No: XVI, Public Works"

"That the Government be granted a sum not exceeding Rs. 2,25 14,000 under Demand No: XLVII-Minor Port Development"

"That the Government be granted a sum not exceeding Rs. 112,71,73,700 under Demand No: XLVIII-Road Development"

"That the Governmenl be granted a sum not exceeding Rs. 12,04,30,000 under Demand No: XI–Transport Department."

(Pause)

The Motion was adopted and the Demands were granted.

Mr. Speaker:—Now the House stands adjourned till 8-30 a.m., to-morrow 2-40 p.m.

(The House then adjourned to meet against at 8-30 a.m., the next day i.e., on Friday the 26th August 983.)